Pubilshed from Ananthapuramu
PRGI NO : APTEL/2023/90641

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com




అనంతపురము ANATHAPURAMU | సంపుటి : 04 Vol.No : 04 | సంచిక : 3 Issue No : 3 | శుక్రవారం Friday | జూలై 3, 2026 3 JULY 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor : Ankireddypalle Ramamohan Reddy | పేజీలు : 12 Pages 12 | వెల : 3 రూ Rs 3/-
Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana



## నకిలీ వీసాలతో మస్కట్‌కు వెళ్లే ప్రయత్నం

**శంషాబాద్ ఎయిర్‌పోర్టులో 20మంది మహిళల అరెస్ట్**

ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్, శంషాబాద్ అంతర్జాతీయ విమానా శ్రయంలో 20 మంది మహిళా ప్రయాణి కులను ఇమ్మిగ్రేషన్ అధికారులు అరెస్ట్ చేశారు. మస్కట్‌కు వెళ్లేందుకు వచ్చిన వీరి వద్ద నకిలీ వీసాలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. గురువారం 20 మంది మహిళలు ఎయిర్‌పోర్టుకు వచ్చారు.

- మిగతా 2లో..



## ఉప ఎన్నికలకు షెడ్యూల్ విడుదల చేసిన ఎన్నికల సంఘం

ప్రజాభూమి ప్రతినిధి, భోపాల్ : బీహార్, గుజరాత్, మధ్యప్రదేశ్‌ల లో మూడు అసెంబ్లీ స్థానాల ఉప ఎన్నికకు ఎన్నికల సంఘం గురువారం షెడ్యూల్ విడుదల చేసింది. పోలింగ్ జూలై 30న, ఎన్నికల ఫలితాలు ఆగస్టు 3న వెల్లడించనున్నట్లు ఇసి ప్రకటన పేర్కొంది.

- మిగతా 2లో..

## ఏపీ నుంచి అమలులోకి

# వీబీజీ రామ్‌జీ పథకం

**రైల్వే కోడూరు నుంచి పథకం ప్రారంభించిన కేంద్ర మంత్రి, సీఎం, డిప్యూటీ సీఎం**

- వీబీజీ రామ్ జీ తో రాష్ట్రాలకు రూ.7.5 లక్షల కోట్ల కేంద్ర నిధులు
- ప్రతీ గ్రామ పంచాయితీకి ఏడాదికి రూ.2 కోట్లతో అభివృద్ధి పనులు
- వీబీ జీ రామ్ జీ పోర్టల్ ఆవిష్కరించిన సీఎం చంద్రబాబు, కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- వీబీ జీ రామ్ జీ పథకం భారం కాదు బాధ్యతన్న ముఖ్యమంత్రి చంద్రబాబు
- మార్కెట్ ఇంటర్వెన్షన్ కింద తోతాపురి మామిడి కొనుగోళ్లకు కేంద్ర మంత్రి హామీ
- పీఎం ఆవాస్ యోజన, పీఎం గ్రామీణ్ సడక్ యోజన కింద రూ.422 కోట్ల నిధుల పత్రం అందజేత

ప్రజాభూమి ప్రతినిధి,తిరుపతి: కేంద్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక పథకం వీబీ జీ రామ్ జీ ఏపీ నుంచి ప్రారంభమై దేశవ్యాప్తంగా అమల్లోకి వచ్చింది. ఈ చారిత్రక ఘట్టానికి తిరుపతి జిల్లా రైల్వేకోడూరు వేదికైంది. కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ 'వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్ గార్ అజీవికా మిషన్' పథకాన్ని ఏపీ నుంచి ప్రారంభించారు. దీంతో దేశవ్యాప్తంగా ఈ పథకం అమల్లోకి వచ్చింది. ముక్కవారిపల్లి గ్రామంలో రూ.4.55 లక్షల వ్యయంతో ప్రతిపాదించిన మూడు పనుల్ని ముగ్గురు నేతలూ లాంఛనంగా ప్రారంభించారు.



సామాజిక వర్షపు నీటి సంరక్షణ కుంట, మ్యాజిక్ డ్రెయిన్, మొక్కల పెంపకం కార్యక్రమాలను వీబీ జీ రామ్ జీ మిషన్ కింద తొలుత చేపట్టారు. ఈ పథకం కింద స్థానిక లబ్ధిదారులకు కేంద్ర మంత్రి, సీఎం, డిప్యూటీ సీఎంలు కలిసి వీబీజీ రామ్ జీ జాబ్ కార్డులను అందజేశారు. కేంద్ర మంత్రులు పెమ్మసాని చంద్రశేఖర్, కమలేష్ పాశ్వాన్ లు వీబీ జీ రామ్ జీ ప్రోత్సాహక గీతాన్ని ఆవిష్కరించారు. ఈ పథకం కింద సమాచార బుక్ లెట్, కంపెండియం ఆఫ్ ఆర్టికల్స్ ను డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ విడుదల చేశారు. వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్ గార్ ఆజివికా మిషన్ పోర్టల్ ను నేతలు ప్రారంభించారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ.." వీబీ జి రామ్ జీ పథకం ఏపీలోని రైల్వే కోడూరు నియోజకవర్గం నుంచి ప్రారంభమై దేశవ్యాప్తంగా అమల్లోకి రావటం చారిత్రాత్మకం. గతంలో నరేగా రాయలసీమ ప్రాంతం నుంచే ప్రారంభమైంది. ఇప్పుడు కూడా వీబీజీ రామ్ జీ పథకం ఇక్కడి నుంచే ఆవిష్కృతం అయ్యింది.

2 లో



## బెంగళూరులోని క్వారీలో కార్మికులపై బండరాయి పడి ఏడుగురు మృతి

ప్రజాభూమి ప్రతినిధి, బెంగళూరు : బెంగళూరు శివార్లలోని మడపట్టణ గ్రామంలో ఉన్న ఒక రాతి క్వారీలో, మంగళవారం ఉదయం నలిగిన రాళ్లను లోడ్ చేస్తున్న ట్రాక్టర్ పై పెద్ద బండరాయి పడటంతో ఏడుగురు కార్మికులు మృతి చెందారు. మరో ఐదుగురు గాయపడ్డారు. ఈ ఘటనలో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని పోలీసులు తెలిపారు.

2 పేజీలో..

## ఒక అమాయకుడి కుటుంబాన్ని

# చిన్నాభిన్నం చేశారు

**వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి**

ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ: ఒక అమాయకుడ్ని అకారణంగా పోలీసులు హింసించారని, అది తట్టుకోలేక బలవన్మరణానికి పాల్పడితే కనీసం పట్టించుకునే స్థితిలో చంద్రబాబు లేరని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. పైగా ఈ వ్యవహారంలో బాధ్యులైన పోలీసులనే రక్షించే ప్రయత్నాలు సాగుతున్నాయని మండిపడ్డారాయన.



గురువారం విజయవాడలోని పేరుపోగు క్రాంతి కుమార్ కుటుంబాన్ని పరామర్శించిన అనంతరం.. ఆయన మీడియాతో మాట్లాడారు.క్రాంతి కుమార్‌పై ఏ కేసులు లేవు. కార్ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. అయినా పోలీసులు అతన్ని ఎందుకు పోలీస్ స్టేషన్‌కు పిలిచారు? ఎందుకు హింసించారు?. సీఐ నాగరాజు తనను వేధిస్తున్నాడంటూ.. అది తట్టుకోలేక పోతున్నానంటూ వీడియో తీసుకుని మరీ క్రాంతి ఆత్మహత్య చేసుకున్నాడు. అతని కుటుంబాన్ని పోలీసులే చిన్నాభిన్నం చేశారు అని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు.మూడు నెలలుగా పోలీసులు వేధిస్తున్నారని క్రాంతి తన వీడియోలో చెప్పాడు. ఆ మరణ వాంగ్మూలం ఆధారంగా కేసు పెట్టాలని.. కానీ ఎందుకు అలా చేయలేదని పోలీసులను ప్రశ్నించారు.

- మిగతా 2లో..

## మణిపూర్ హింస, ద్వేషం కారణంగా

# 20 ఇళ్లు దగ్ధమయ్యాయి

**రాహుల్ కేంద్రంపై ఫైర్**

ప్రజాభూమి ప్రతినిధి, న్యూఢిల్లీ : మణిపూర్‌లో చెలరేగిన హింస వల్ల 20 ఇళ్లు దగ్ధమయ్యాయి. ఈ ఘటన గురించి వార్తపై లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ స్పందించారు. ఇలాంటి ఘటనకు బిజెపినే కారణమని ఆయన కేంద్రంపై విమర్శలు గుప్పించారు. కాగా, 'మణిపూర్ గత కొన్నేళ్లుగా మండిపోతోంది. నేడు మరోసారి ద్వేషం, హింస అనే మంటల్లో 20 ఇళ్లు బూడిదయ్యాయి. డబుల్ ఇంజన్ సర్కార్, రాష్ట్రపతి పాలన ఉన్నప్పటికీ, ఆ వివాదం మరింత తీవ్రమవుతూనే ఉంది. ఈ హింస వల్ల




వేలాది మంది ప్రాణాలు కోల్పోయారు. లెక్కలేనన్ని కుటుంబాలు ఛిన్నాభిన్నమయ్యాయి.

2 లో..

## నాకు చాలా టఫ్


# బాస్ ఉన్నారు

- శ్రీసిటీ వర్సిటీ ప్రారంభోత్సవంలో నారా లోకేశ్
- శ్రీసిటీలో అంతర్జాతీయ విశ్వవిద్యాలయాన్ని ప్రారంభించిన మంత్రి లోకేశ్
- 2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యమని ఉద్ఘాటన
- వర్సిటీ ద్వారా 75 వేల ఉద్యోగాలను సృష్టిస్తామని వెల్లడి
- పెట్టుబడిదారులకు 3ూ మోడల్‌తో పూర్తి భరోసా ఇస్తున్నామని వివరణ
- ఒక కుటుంబం - ఒక పారిశ్రామికవేత్త సీఎం టార్గెట్ అని స్పష్టం



ప్రజాభూమి ప్రతినిధి,తిరుపతి: తమ ముఖ్యమంత్రి చంద్రబాబు చాలా కఠినమైన బాస్ (టఫ్ బాస్) అని, ఆయన కన్న కలలను సాకారం చేసేందుకు తమను నిరంతరం పరుగులు పెట్టిస్తున్నారని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి పథంలో నడిపించాలన్న బలమైన ఆకాంక్షతో ఆయన పనిచేస్తున్నారని, అందుకు అనుగుణంగా తామంతా అదే వేగంతో పనిచేయాల్సి వస్తోందని అన్నారు.

2 పేజీలో..



## లిక్కర్ కంపెనీలకు సహాయం అందించడమే యుడిఎఫ్ ప్రభుత్వ ఉద్దేశ్యం

**పినరయి విజయన్**

ప్రజాభూమి ప్రతినిధి, తిరువనంతపురం : లిక్కర్ కంపెనీలకు సహాయం అందించడమే యుడిఎఫ్ ప్రభుత్వ రహస్య ఉద్దేశ్యమని కేరళం అసెంబ్లీ ప్రతిపక్ష? నేత విజయన్ మండిపడ్డారు. ప్రతిపక్ష?ం వ్యతిరేకిస్తున్న ప్పటికీ.. అసెంబ్లీ నిబంధనలు, సాంప్రదా యాలను విస్మరించి యుడిఎఫ్ ప్రభుత్వం బుధవారం ఆర్థిక బిల్లును ఆమోదించిందని అన్నారు. దీంతో అవినీతికి అండగా నిలవడమే యుడిఎఫ్ ప్రభుత్వ నిజ స్వరూపమని రుజువైందని అన్నారు. గురువారం తిరువనంతపురంలో ఆయన మీడియాతో మాట్లాడారు.

- మిగతా 2లో..

## రెండు, మూడు నెలల్లో పెట్రోల్, డీజిల్

# ధరలు తగ్గే అవకాశం

- కేంద్రమంత్రి హర్దీప్ సింగ్
- అంతర్జాతీయంగా ముడిచమురు ధరలు స్థిరంగా కొనసాగడమే ఇందుకు కీలకం
- పాత నిల్వలు అధిక ధరకు కొన్నందున కంపెనీలకు భారీ నష్టాలు
- ఇప్పటికే పెట్రోల్‌పై రూ.5, డీజిల్‌పై రూ.3 తగ్గించిన నయారా ఎనర్జీ
- ఇప్పటికే తగ్గిన కమర్షియల్ ఎల్పీజీ సిలిండర్ ధరలు

ప్రజాభూమి ప్రతినిధి, న్యూఢిల్లీ : వాహనదారులకు ఊరటనిచ్చేలా కేంద్ర పెట్రోలియం, సహజ వాయువుల శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురి కీలక సంకేతాలిచ్చారు. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడిచమురు ధరలు ప్రస్తుత స్థాయిలోనే స్థిరంగా కొనసాగితే, రాబోయే రెండు, మూడు నెలల్లో దేశీయంగా పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గే అవకాశం ఉందని ఆయన గురువారం వెల్లడించారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో ముడిచమురు ధరలు గరిష్ఠంగా ఉన్న సమయంలో కొనుగోలు చేసిన నిల్వలను ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు ప్రస్తుతం వినియోగిస్తున్నాయని మంత్రి వివరించారు.



దీనివల్ల జూన్ 30 నాటికి ప్రభుత్వ రంగ చమురు సంస్థలు పెట్రోల్, డీజిల్, ఎల్పీజీ విక్రయాలపై సుమారు రూ. 74,781 కోట్ల మేర నష్టాలను చవిచూశాయని పేర్కొన్నారు. ధరల తగ్గింపుపై ఇప్పుడే వ్యాఖ్యానించడం తొందరపాటే అవుతుందని, అదంతా ముడిచమురు ధరల స్థిరత్వంపైనే ఆధారపడి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.

2 లో



# విద్యుత్ అంతరాయాలకు చెక్ పెట్టండి

- లో ఓల్టేజీ సమస్యలు తక్షణం పరిష్కరించండి
- అధికారులను ఆదేశించిన మంత్రి గొట్టిపాటి

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : రాష్ట్రంలో విద్యుత్ అంతరాయాలు, లో వోల్టేజ్ సమస్యల నివారణకు చర్యలు వేగవంతం చేయాలని అధికారులకు మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశాలు జారీ చేశారు. విద్యుత్ సరఫరా, ప్రాజెక్టుల పురోగతి, థర్మల్ ఉత్పత్తిపై మంత్రి సమీక్ష నిర్వహించారు. ట్రాన్స్‌కో ప్రాజెక్టులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రాజెక్టుల జాప్యంపై కాంట్రాక్టర్లతో సమీక్షించి పనులు వేగవంతం చేయాలని సూచించారు.

2 లో..




## తెలంగాణ రక్షణ సేన పార్టీ అధ్యక్షురాలు

# కె.కవిత అరెస్ట్

ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్ : తెలంగాణ రక్షణ సేన పార్టీ అధ్యక్షురాలు కె.కవితను గురువారం పోలీసులు అరెస్ట్ చేశారు. అరెస్ట్ అనంతరం ఆమెను బొల్లారం పిఎస్‌కు తరలించినట్లు అధికారులు తెలిపారు. వివరాల ప్రకారం..

2 పేజీలో..

ప్రజాభూమి
శుక్రవారం, జూలై 3, 2026


# ఏపీ నుంచి అమలులోకి వీబీ జీ రామ్ జీ పథకం

కేంద్రం నుంచి రూ.7,700 కోట్లు, రాష్ట్రం మరో రూ.4 వేల కోట్ల వ్యయంతో వీబీజీ రామ్ జీ కింద పనులు చేపడతాం. రూ.11 వేల కోట్ల పైచిలుకు మొత్తంతో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సారథ్యంలో ఈ పథకం కింద గ్రామాల రూపు రేఖలు మారతాయి. 125 రోజుల పని దినాలతో గ్రామీణ అభివృద్ధికి కావాల్సిన ఏ పనైనా చేపట్టేందుకు వీబీజీ రామ్ జీ కింద అవకాశం కల్పిస్తోంది. రహదారులు, డ్రైనేజీలు, కాలువలు ఇలా వేర్వేరు ఆస్తుల కల్పనకు ఆస్కారం ఉండేలా ఈ పథకం వినియోగిస్తాం. జియో ట్యాగింగ్, బయోమెట్రిక్ లాంటి సాంకేతికతతో పూర్తి పారదర్శకంగా ఈ పథకం నిర్వహిస్తాం. గాలేరు నగరి నుంచి కోడూరుకు నీళ్లు తీసుకువస్తాం, జలధార ద్వారా భూగర్భ జలాలను కూడా పెంచుతాం. రాష్ట్రాలు వ్యయం చేసేలా ఈ పథకం చేపట్టటం భారం కాదు బాధ్యత. 13,226 గ్రామాల్లో ఒకే మారు గ్రామసభలు పెట్టి గిన్నిస్ రికార్డు సృష్టించిన ఘనత డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కే దక్కింది. 7,000 కి.మీ. మేర సీసీ రోడ్లు, 40 వేల గోకులాలు, 15,500 నీటి తొట్టెలు, 1.07 లక్షల ఫార్మ్ పాండ్లు, 1,373 కి.మీ మేర గిరిజన ప్రాంతాల్లో రోడ్లు, 1.66 లక్షల ఎకరాల్లో పండ్ల తోటల సాగు జరిగింది. ఉపాధి హామీ పనుల నిమిత్తం 55.44 కోట్ల పని దినాలు కల్పించి, రూ.16,695 కోట్లు ఖర్చు చేశాశీ. ఈ ఏడాది 10 వేల కి.మీ. గ్రావెల్ రోడ్లు, 1,500 కి.మీ. సిమెంట్, బీటీ రోడ్లు, 500 కి.మీ. మేజిక్ డ్రైన్లు, లక్ష ఎకరాల్లో పండ్ల తోటలు అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ముఖ్యంగా పొలాలకు వెళ్లే డొంక రోడ్లు కూడా జీ రామ్ జీ పథకం కింద నిర్మించవచ్చు". అని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.

**రెండేళ్లలో రాష్ట్రాన్ని నిలబెట్టాం :** జల్ జీవన్ మిషన్ సహా 93 కేంద్ర ప్రాయోజిత పథకాలను గత పాలకులు నిర్వీర్యం చేస్తే వాటిని తిరిగి పునరుద్ధరించామని సీఎం అన్నారు. రూ.28 వేల కోట్లతో వివిధ పథకాలు చేపడుతున్నామని.. విధ్వంసమైన రాష్ట్రాన్ని నిలబెడతామని చెప్పి రెండేళ్లలో మాట నిలుపుకున్నామని వివరించారు. సీఎం మాట్లాడుతూ "కేంద్రం అమరావతికి సహకారం అందించింది. వేగంగా నిర్మాణాలు జరుగుతున్నాయి. గొడ్డలి పార్టీ రోజుకో మాట మాట్లాడుతోంది. ఎన్నికల ముందు ఓ మాట ఎన్నికలు అయ్యాక మరో మాట మాట్లాడారు. ఇప్పుడు మావిగన్ అంటూ కొత్త పాట పాడుతున్నారు. ఇది ఎవరికైనా అర్థం అయ్యిందా. అమరావతిని ఆపటం ఎవరి తరమూ కాదు. పోలవరం ప్రాజెక్టును గోదావరి పుష్కరాల కంటే ముందే పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం. విశాఖ స్టీల్ ప్లాంట్ ను నిలబెట్టటంతో పాటు రైల్వే జోన్ సాధించాం. గూగుల్ డేటా సెంటర్ తో పాటు పుట్టపర్తిలో ఆమ్కా ఫైటర్ జెట్ తయారీ యూనిట్ వస్తోంది. రాయలసీమను అన్ని రంగాల్లోనూ అగ్రస్థానంలో నిలుపుతాం. దేశంలోనే ఉద్యాన పంటలకు కేంద్రం రాయలసీమ. త్వరలోనే రూ.40 వేల కోట్లతో ప్రభుత్వం, రూ.60 వేల కోట్ల ప్రైవేటు ప్రైవేటు పెట్టుబడులు తెస్తాం. మదనపల్లిలో హార్టీకల్చర్ హబ్ కు త్వరలోనే శంకుస్థాపన చేస్తాం. సత్యవేడులో హీరో మోటార్స్ సైకిళ్ల తయారీ యూనిట్ ఉంది. తిరుపతిలో బుల్లెట్ మోటార్ సైకిల్ తయారీ ప్లాంట్ వస్తోంది. ప్రజల మనిషి కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అడిగిన వెంటనే సమస్యల్ని పరిష్కరించారు. తోతాపురి మామిడి రైతులను ఆదుకునేందుకు, రహదారులు, పీఎంఏవై కోసం నిధులు ఇచ్చారు. దీనికి ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. ఈ వీబీ జీ రామ్ జీ పథకం ద్వారా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నేతృత్వంలో గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయి. స్వర్ణాంధ్ర ప్రదేశ్ గా ఏపీని తయారు చేయాలని కూటమి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. బంగారం గనులు ఉన్న జొన్నగిరి పేరును చారిత్రక పేరు స్వర్ణ గిరిగా మార్చాం. నిస్వార్థంగా పనిచేసే కూటమి నేతలకు ప్రజలు సహకరించాలని కోరుతున్నాను. భారత మాతకు వికసిత్ భారత్ – తెలుగు తల్లికి స్వర్ణాంధ్ర సంకల్పం చేశాం. స్వర్ణాంధ్ర ప్రదేశ్ అన్ స్టాపబుల్. అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

**ఏపీకి నేను మేనమామ – కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ :** సీఎం చంద్రబాబుతో కలిసి వీబీ జీ రామ్ జీ పథకం ప్రారంభించిన అనంతరం కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. దేశంలోని గ్రామాలను అభివృద్ధి చేసేందుకే వీబీజీ రామ్ జీ కింద రూ.7.5 లక్షల కోట్లు వ్యయం చేయాలని నిర్ణయించామని అన్నారు. ఈ 9 నెలల కాలానికి ఈ పథకం కింద ఏపీకి కేంద్రం నుంచి రూ.7,700 కోట్లు విడుదల చేస్తామని అన్నారు. స్వయంగా గ్రామ సభలే పంచాయితీలో పనుల్ని నిర్దేశించుకుంటాయని తెలిపారు. తనను మధ్యప్రదేశ్ లో అంతా మామాజీ అని పిలుస్తారని.. ఇప్పుడు ఏపీకి కూడా తాను మేనమామనే అయ్యానని మంత్రి వ్యాఖ్యానించారు. ఏ మేనమామ ఖాళీ చేతులతో రాడని.. ఏపీకి ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద 74,212 పక్కా ఇళ్లు, గ్రామీణ ప్రాంతాలను అనుసంధానించే రోడ్ల నిర్మాణానికి రూ.422 కోట్ల నిధులు ఇవ్వనున్నట్టు తెలిపారు. దీనికి సంబంధించిన పత్రాలను సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎంలకు ఆయన అందజేశారు. అలాగే 2,16,250 మెట్రిక్ టన్నుల తోతాపురి మామిడిని మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ కింద కేంద్రం కొనుగోలు చేస్తుందని ఆయన ప్రకటించారు. దీనికి సంబంధించిన పత్రాలను కూడా సీఎం చంద్రబాబుకు ఆయన అందజేశారు. ఏపీకి కేంద్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని ఎక్కడా చేయి విడిచి పెట్టేది లేదని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతీ ఒక్కరూ తమ పుట్టిన రోజున కనీసం ఒక మొక్క నాటేలా సంకల్పం తీసుకోవాలని మంత్రి పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రులు పెమ్మసాని చంద్రశేఖర్, కమలేష్ పాశ్వాన్, మంత్రులు సత్యకుమార్ యాదవ్, అనగాని సత్యప్రసాద్, ఎమ్మెల్యే అరవశ్రీధర్ సహా ఇతర ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## సంపాదకీయం

### తెలంగాణలో సవాళ్ల రాజకీయాలు !

తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో సవాళ్లు ప్రతిసవాళ్లతో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. అధికార పార్టీని ఎండగట్టడమే పనిగా బిఆర్ఎస్ పనిచేస్తోంది. విపక్ష బిఆర్ఎస్ లక్ష్యంగా ఈ మధ్య సిఎం రేవంత్ కూడా ఘాటుగానే దాడి చేస్తున్నారు. ఎపిలో కూడా దాదాపు ఇదే తరహా రాజకీయాలు నడుస్తున్నాయి. జగన్ పార్టీని గొడ్డలి పార్టీ అంటూ అధికార టిడిపి దుమ్మెత్తి పోస్తోంది. జగన్ కూడా ఎపిలో చట్టాలకు విలువ లేకుండా పోయిందని అంటున్నారు. మొత్తంగా అభివృద్ధి, ప్రజల అవసరాలు పక్కకు పోయాయి. సవాళ్లు, ప్రతిసవాళ్లు నడుస్తున్నాయి. తమ రాజకీయం కోసం రాష్ట్ర అభివృద్ధిని, పాలనను పక్కన పెట్టారు. ఇకపోతే తెలంగాణలో అంతకుమించి అన్నట్లుగా సవాళ్లు, ప్రతిసవాళ్లతో రాజకీయాలు వేడెక్కాయి. ఇప్పడే ఎన్నికలు లేవు. మరో రెండేళ్ల సమయం ఉంది. అయినా అప్పడే ఎన్నికల వేడి పుట్టించేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీది రెండున్నరేండ్ల చెత్త పాలన అంటూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,హరీష్ రావులు విమర్శలు గుప్పిస్తున్నారు. బిఆర్ఎస్ అప్పలు చేసి, రాష్ట్రాన్ని ఆగం చేసిందని సిఎం రేవంత్ సహా మంత్రులు అడపాదడపా విమర్శలు గుప్పిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అవినీతి, అక్రమాల పై లెక్కలతో పక్కాగా వివరిస్తామని ప్రతిగా బిఆర్ఎస్ నేతలు సవాళ్లు విసురుతున్నారు. అసెంబ్లీ లేకపోతే వేదిక ఏదైనా బీఆర్ఎస్ తరపున తాను చర్చకు వస్తా.. రాహుల్‌గాంధీ వస్తారో? ఇంకెవరొస్తారో తేల్చుకోండి. మీ పాలనావైఫల్యాలను లెక్కలతో బయటపెట్టకపోతే రాజకీయాల నుంచి శాశ్వతంగా తప్పకొంటానని కెటిఆర్ చాలెంజ్ చేశారు.కాగా,కేటీఆర్ సవాల్‌కు మంత్రి జూపల్లి కృష్ణారావు స్పందించారు. తాను తెలంగాణ భవన్‌కు వస్తానని మంత్రి ప్రతి సవాల్ విసిరారు. మంత్రి చాలెంజ్‌ను స్వీకరించిన బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ భవన్‌లో మీ కోసం ప్రత్యేకంగా కుర్చీ రెడీగా ఉంది. మీదే ఆలస్యం దమ్ముంటే చర్చకు రావాలన్నారు. దీంతో ఒక్కసారిగా రాష్ట్ర రాజకీయాలు వేడెక్కాయి. అటు తెలంగాణ భవన్, ఇటు గాంధీ భవన్ వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. జూపల్లి వ్యాఖ్యల నేపథ్యంలో కేటీఆర్, హరీశ్ రావు బీఆర్ఎస్ భవన్‌కు వెళ్లేందుకు సిద్ధమయ్యారు. జూపల్లి వస్తే కేంద్ర ప్రభుత్వ నివేదికలు, ఆర్‌బీఐ లెక్కలు, సాక్ష్యాలతో సహా వివరిస్తామని వారు తెలిపారు. కాగా,
జూపల్లితో చర్చకు కేటీఆర్ అవసరం లేదని తాను సరిపోతానని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. కావాలంటే కేటీఆర్ కూడా వస్తారన్నారు. ఇలా రోజుకో సవాల్, ప్రతి సవాల్‌లో రాజకీయాలు నడుస్తున్నాయి. ఏ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారు. ఎన్ని నెరవేర్చారో చర్చకు బరాబర్ సిద్ధమేనన్నారు. కాంగ్రెస్ అప్పల బాగోతాన్ని లెక్కలతో తిప్పికొడుతామన్నారు. సవాళ్లు, ప్రతి సవాళ్ల నేపథ్యంలో తెలంగాణలో రాజకీయాలు హాట్‌హాట్‌గా సాగుతున్నాయి. సీఎం రేవంత్ రెడ్డి కూడా ప్రత్యర్థులకు చెక్ పెట్టేందుకు అడపాదడపా బిజెపి, బిఆర్ఎస్‌లను లక్ష్యంగా నేరుగా విమర్శలు చేస్తున్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ఇంకా రెండున్నరేళ్ళ సమయం ఉన్నా, అప్పడే ఎలక్షన్ మూడ్ వచ్చేస్తున్నట్టు కనిపిస్తోంది. అన్ని రాజకీయ పార్టీలు అదే తరహా ప్లానింగ్‌లో ఉన్నాయి. అందునా అధికారంలో ఉన్నాం కాబట్టి ఎక్కడా తగ్గకూడదన్న ఉద్దేశ్యం కాంగ్రెస్ పార్టీలో, ప్రత్యేకించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిలో కనిపిస్తోంది. రాష్ట్రంలో రెండోసారి అధికారం చేపట్టేందుకు అవసరమైన ఎత్తుగడలకు ఆయన పదును పెడుతున్నట్టు కనిపిస్తోంది. ఎందుకంటే మళ్లీ కాంగ్రెస్ సర్కార్ వస్తుందని, తానే సిఎంనని పదేపదే ప్రకటిస్తున్నారు. ఇదంతాఒక ఎత్తయితే విపక్ష బిఆర్ఎస్, బిజెపిలను దెబ్బకొట్టడంతో పాటు, బలంగా లేని చోట కాంగ్రెస్‌ను బలోపతేం చేసే పనిలో పడ్డారని తెలుస్తోంది. ముఖ్యంగా పార్టీ ఎక్కడైతే బలంగా లేదో అక్కడి నుంచే కార్యాచరణ మొదలు పెట్టాలని రేవంత్ రెడ్డి పని చేస్తున్నారు. ఆ రెండు పార్టీలకు చెక్ పెట్టడానికి అక్కడి నుంచే యుద్ధం ప్రారంభించాలని సిద్ధమవుతున్నారు. ప్రస్తుతం తెలంగాణ పొలిటికల్ సర్కిల్స్‌లో దీనికి సంబంధించిన చర్చలు గట్టిగానే నడుస్తున్నాయి. వచ్చే డిసెంబర్ నుంచి తన పొలిటికల్ స్కెచ్‌ని అమలు చేసే పనిలో ముఖ్యమంత్రి ఉన్నట్టు తెలుస్తోంది. అందుకు ఇప్పటినుంచి గ్రౌండ్ వర్క్ మొదలు పెట్టినట్టు సమాచారం. రాష్ట్రంలో కాంగ్రెస్‌ని రెండోసారి అధికారంలోకి తీసుకొస్తానని ఇప్పటికే చేసిన ప్రకటనకు అనుగుణంగా పొలిటికల్ గ్రౌండ్ ప్రిపేర్ చేసుకునే పనిలో ఉన్నారన్నది పొలిటికల్ టాక్. డిసెంబర్ తర్వాత పూర్తిగా గ్రౌండ్‌లోనే ఉండాలని రేవంత్ డిసైడ్ అయినట్టు కనపడు తోంది. అందుకోసం ప్రధానంగా ఉత్తర తెలంగాణ మీద ఫోకస్ పెట్టబోతున్నారట. దక్షిణ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి గట్టి పట్టుంది. గత ఎన్నికల్లో ఆ విషయం నిరూపితమైంది కూడా. కానీ, ఉత్తర తెలంగాణలో బీజేపీ బలపడుతున్నందున ఇక అక్కడ ఫోకస్ చేయాలన్నది సీఎం ప్లాన్‌గా తెలుస్తోంది. ఉత్తర తెలంగాణ నుండి తన రాజకీయ వ్యూహాన్ని అమలు చేసే పనిలో భాగంగా బస్సు యాత్ర లేదంటే పాదయాత్ర చేయాలని భావిస్తున్నట్టు సమాచారం. ప్రభుత్వ పథకాల అమలు, రాజకీయ ఎత్తుగడల్ని అక్కడి నుంచే అమలు చేయాలని భావిస్తున్నారని సమాచారం. వచ్చే ఎన్నికల నాటికి బీఆర్ఎస్, బీజేపీల కట్టడిని అక్కడి నుంచే మొదలుపెట్టాలనుకుంటున్నట్లు అర్థం అవుతోంది. . ఓట్ బ్యాంకును పెంచుకోవడంతో పాటు,తన రెండున్నరేళ్ళ పాలన, గత బీఆర్ఎస్ పాలనపై చర్చకు పెట్టడంతో పాటు కేంద్రంలోని బీజేపీ తీరు, రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయం గురించి కూడా ప్రజలు మాట్లాడుకునేలా చేయాలనుకుంటున్నట్టు తెలుస్తోంది. గత ఎన్నికలకు ముందు పాదయాత్ర నిర్వహించారు రేవంత్‌రెడ్డి. అది ఎలా ఉన్నా విపక్ష పార్టీలకు చెక్ పెట్టే లక్ష్యంతో ఏకంగా రెండు పార్టీలపై దాడిని ముమ్మరం చేశారు. దీంతో తెలంగాణలో రాజకీయం వేడెక్కింది.

## నాకు చాలా టఫ్ బాస్ ఉన్నారు

మొదటి పేజీ తరువాయి

గురువారం తిరుపతి జిల్లా శ్రీసిటీలో శ్రీసిటీ ఇంటర్నేషనల్ యూనివర్సిటీని (ఎస్ఐయూ) ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో లోకేశ్ మాట్లాడుతూ, రాష్ట్ర భవిష్యత్తుకు సంబంధించిన ప్రభుత్వ దార్శనికతను, లక్ష్యాలను వివరించారు.

**2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ :** రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను ఉన్నత శిఖరాలకు చేర్చడమే తమ ప్రభుత్వ ధ్యేయమని మంత్రి లోకేశ్ స్పష్టం చేశారు. "దేశ ఆర్థికాభివృద్ధిలో మన రాష్ట్రం ముందుండాలి. ప్రస్తుతం మన ఆర్థిక వ్యవస్థ 220 బిలియన్ డాలర్లుగా ఉంది. దీనిని 2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల స్థాయికి తీసుకెళ్లాలని కృతనిశ్చయంతో ఉన్నాం" అని ఆయన ప్రకటించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో వస్తున్న నూతన విద్యా విధానం, స్టార్టప్ ఇండియా, వికసిత్ భారత్ వంటి కార్యక్రమాలు దేశ విద్యా వ్యవస్థలో గొప్ప మార్పులు తీసుకొస్తున్నాయని కొనియాడారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ కూడా రాష్ట్రాలను ప్రోత్సహిస్తున్నారని, ఒక రాష్ట్రం మంచి పని చేస్తే మిగతా రాష్ట్రాలు పోటీపడతాయని ఆయన నమ్ముతారని లోకేశ్ తెలిపారు.

**ఏపీ యువతకు వరం శ్రీసిటీ యూనివర్సిటీ :** శ్రీసిటీలో ప్రపంచ స్థాయి విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేసిన వ్యవస్థాప కులు శ్రీని రాజు, రవీంద్ర సన్నారెడ్డిలను లోకేష్ అభినందించారు. ఇది కేవలం ఒక యూనివర్సిటీ ప్రారంభోత్సవం కాదని, ఉన్నత విద్యపై సరికొత్త ఆలోచనా విధానానికి పునాది అని అభివర్ణించారు. "ఒక ఐడియాను వాస్తవరూపంలోకి తెచ్చిన శ్రీని రాజు గారికి నా అభినందనలు. ఇది ఆంధ్రప్రదేశ్ యువతకు ఒక పెద్ద గిఫ్ట్. ప్రస్తుతం 5,000 మంది విద్యార్థులతో ప్రారంభమవుతున్నా, భవిష్యత్తులో ఈ సంఖ్య కొన్ని రెట్లు పెరుగుతుందన్న నమ్మకం నాకుంది" అని ఆయన అన్నారు. కేవలం డిగ్రీలు ఇవ్వడమే కాకుండా, సమాజంలో ఎలాంటి మార్పు తీసుకొస్తున్నామనే దానిపైనే యూనివర్సిటీల విలువ ఆధారపడి ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు.

**విద్యారంగంలో వినూత్న సంస్కరణలు :** భారతదేశంలో ఉన్నత విద్యలో సంస్కరణలు రావాల్సిన అవసరం ఉందని లోకేశ్ నొక్కి చెప్పారు. శ్రీసిటీ యూనివర్సిటీలో ప్రవేశపెట్టిన 'వర్క్–స్టడీ' మోడల్‌ను ఆయన ప్రత్యేకంగా ప్రశంసించారు. దీనిని తాను 'లెగ్' మోడల్ అని పిలుస్తానని, అంటే నేర్చుకుంటూ, సంపాదిస్తూ, పట్టభద్రులు కావడమని వివరించారు. "డిగ్రీ రాగానే చదువు ఆగిపోకూడదు. జీవితాంతం నేర్చుకోవడం అక్కడే మొదలవుతుంది. ఈ లెగ్ మోడల్ మన విద్యా వ్యవస్థ రూపురేఖలనే మార్చేస్తుంది" అని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. విద్యార్థులను కేవలం పట్టభద్రులుగా కాకుండా, సమస్యలను పరిష్కరించేవారిగా, నిరంతర అభ్యాసకులుగా తీర్చిదిద్దాలని సూచించారు.

**75 వేల ఉద్యోగాలే లక్ష్యం :** శ్రీసిటీ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ ద్వారా 2029 నాటికి 75 వేల ఉద్యోగాలు సృష్టించడమే తన లక్ష్యమని మంత్రి లోకేశ్ ప్రకటించారు. ఇప్పటికే శ్రీసిటీలో 31 దేశాలకు చెందిన 200కు పైగా కంపెనీలు ఉన్నాయని, ఈ యూనివర్సిటీ రాకతో పారిశ్రామిక అనుసంధానం మరింత బలపడుతుందని అన్నారు. ఇక్కడి పారిశ్రామిక వాతావరణం భారతదేశ సత్తాను ప్రపంచానికి చాటిచెబుతోందని, దీని వెనుక శ్రీని రాజు, రవి సన్నారెడ్డిల కృషి అమోఘమని కొనియాడారు. కలలు కనడం, వాటిని సాకారం చేసుకోవడానికి నిరంతరం శ్రమించడం ఎంతో ముఖ్యమని ఆయన పేర్కొన్నారు.

**పెట్టుబడిదారులకు 3ఎ భరోసా :** ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టేందుకు వచ్చే వారికి తమ ప్రభుత్వం పూర్తి భరోసా ఇస్తుందని లోకేశ్ హామీ ఇచ్చారు. ఇందుకోసం '3ఎ' మోడల్‌ను (స్పీడ్, స్టెబిలిటీ, సర్వీస్) అనుసరిస్తున్నామని తెలిపారు. "ఒకసారి మేము ప్రాజెక్టుకు ఓకే చెప్పామంటే, అది ఇక మీది కాదు, మా సొంత ప్రాజెక్టుగా భావిస్తాం. దానికి ఈ యూనివర్సిటీ ఫైల్‌ను క్లియర్ చేసిన విధానమే ఉదాహరణ. నేను రష్యా పర్యటనలో ఉన్నప్పుడు ఒక్క నిమిషం కూడా వృథా చేయకుండా ఫైల్‌ను క్లియర్ చేశాను" అని గుర్తుచేసుకున్నారు. ఇప్పటికే ఉన్న ఇన్వెస్టర్ల సమస్యల పరిష్కారానికి, వారి వ్యాపార విస్తరణకు మద్దతుగా ప్రత్యేక డెస్క్ ఏర్పాటు చేశామని వెల్లడించారు.

**ఏఐ, స్టార్టప్‌లతో నవశకం :** ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వాడకం, స్టార్టప్‌ల ఆవశ్యకతను లోకేశ్ ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఏఐ అనేది ఉద్యోగాలను తీసివేసేది కాదని, మానవ సామర్థ్యాన్ని పెంచే ఒక సహాయక సాధనమని స్పష్టం చేశారు. తాము రాజకీయాల్లో కూడా ఏఐను వాడుతున్నామని, తమ పార్టీకి 2 టెరాబైట్ల డేటాతో డిజిటల్ లైబ్రరీ ఉందని వెల్లడించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు 'ఒక ఫ్యామిలీ, ఒక ఎంట్రప్రెన్యూర్' అనే లక్ష్యాన్ని నిర్దేశించారని, ప్రతి కుటుంబంలో ఒక పారిశ్రామికవేత్తను తయారు చేయాలన్నదే ఆయన ఆశయమని తెలిపారు. ఈ లక్ష్య సాధనలో శ్రీసిటీ యూనివర్సిటీ కీలక పాత్ర పోషించాలని, సక్సెస్ స్టోరీలను సృష్టించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శ్రీసిటీ చైర్మన్ శ్రీనిరాజు, ఎండీ రవీంద్ర సన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఒక అమాయకుడి కుటుంబాన్ని చిన్నాభిన్నం చేశారు

కనీసం క్రాంతి కుటుంబం ఫిర్యాదు చేస్తే కేసు పెట్టలేదు. క్రాంతి కుటుంబానికి న్యాయపరంగా సహాయం చేస్తాం. ఆ కుటుంబానికి అన్నివిధాలా అండగా ఉంటాం అని వైఎస్ జగన్ ప్రకటించారు.

**నెల వ్యవధిలోనే..**విజయవాడ నడిబొడ్డులోనే రెండు దారుణ ఘటనలు జరిగాయి. నెల వ్యవధిలో ఓ లాకప్‌డెత్(గాదె సాయికృష్ణ కేసు), పోలీసుల వేధింపులు తట్టుకోలేక మరొకరు మరణించారు(క్రాంతి కేసును ఉద్దేశించి..). సాయికృష్ణ కేసులో అతని తల్లి అర్జీని కూడా పోలీసులు పట్టించుకోని పరిస్థితి. ఏకంగా సీసీటీవీ ఫుటేజీనే మాయం చేశారు. సీసీ టీవీ ఫుటేజీ మాయమైపోతే బ్యాకప్ ఉండదా?. పద్ధతి ప్రకారమే స్టేషన్‌లో అరాచకాలు చేస్తున్నారు. సీఐని సీపీ, సీపీని డీజీపీ, డీజీపీని సీఎం రక్షిస్తున్నారని అని కూటమి ప్రభుత్వంపై వైఎస్ జగన్ ధ్వజమెత్తారు.

## ఉప ఎన్నికలకు షెడ్యూల్ విడుదల చేసిన ఎన్నికల సంఘం

కాగా, మధ్యప్రదేశ్‌లోని దతియా అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ ఎమ్మెల్యే రాజేంద్ర భారతి అనర్హత కారణంగా ఖాళీ అయింది. మోసం కేసులో దోషిగా తేలడంతో ఆయన రాష్ట్ర శాసనసభ సభ్యత్వం నుండి అనర్హుడిగా ప్రకటించబడ్డారు. గుజరాత్‌లోని మంజల్‌పూర్ అసెంబ్లీ నియోజకవర్గం, బీహార్‌లోని బంకీపూర్ అసెంబ్లీ నియోజకవర్గానికి కూడా జూలై 30న ఉప ఎన్నికలు జరుగుతాయి. బీహార్‌లో బంకీపూర్ స్థానానికి నితీన్ నబీన్ రాజీనామా చేయడం.. మంజల్‌పూర్ బిజెపి ఎమ్మెల్యే యోగేష్‌భాయ్ నారందాస్ పటేల్ మరణం కారణంగా ఈ స్థానాలకు ఉప ఎన్నిక జరగనుంది.

## రెండు, మూడు నెలల్లో పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గే అవకాశం

ఇదిలావుండగా, ప్రైవేట్ రంగ ఇంధన రిటైలర్ 'నయారా ఎనర్జీ' జూలై 1 నుంచి తన అవుట్‌లెట్లలో లీటరు పెట్రోల్‌పై రూ. 5, డీజిల్‌పై రూ. 3 చొప్పున తగ్గించింది. గత రెండేళ్ల కాలంలో చమురు ధరలు తగ్గడం ఇదే తొలిసారి. అలాగే, వాణిజ్య ఎల్పీజీ సిలిండర్ల ధరలను సైతం రూ. 183.50 మేర తగ్గించగా, గృహ వినియోగ సిలిండర్ల ధరల్లో మాత్రం ఎటువంటి మార్పు లేదు. గత నాలుగేళ్లలో భారత్‌లో పెట్రోల్ ధరలు కేవలం 5.58 శాతం, డీజిల్ ధరలు 6.23 శాతం మేర మాత్రమే పెరిగాయని, అదే సమయంలో అభివృద్ధి చెందిన దేశాల్లో 20 శాతం, పొరుగు దేశాల్లో 35 శాతం వరకు పెరిగాయని మంత్రి గుర్తు చేశారు. అంతర్జాతీయంగా తీవ్ర ఒత్తిళ్లు ఉన్నప్పటికీ, కేంద్ర ప్రభుత్వం ఎక్సైజ్ సుంకం తగ్గించి ప్రజలపై భారం పడకుండా చర్యలు తీసుకుందని తెలిపారు. ప్రస్తుతం ఢిల్లీలో లీటర్ పెట్రోల్ ధర రూ. 102.12, డీజిల్ ధర రూ. 95.20 వద్ద స్థిరంగా కొనసాగుతోంది.

## విద్యుత్ అంతరాయాలకు చెక్ పెట్టండి

జిల్లా కలెక్టర్లతో సమన్వయం చేసి క్షేత్రస్థాయిలో సమస్యలు వెంటనే పరిష్కరించాలన్నారు. జనవరి – జూన్ మధ్య థర్మల్ ఎ÷–లాంట్ల పీఎల్ఎఫ్ 80 శాతానికి పైగా నమోదు అయ్యిందని.. గత ప్రభుత్వ హయాంలో పీఎల్ఎఫ్ 45 – 50 శాతం మధ్యే ఉండేదని మంత్రి వ్యాఖ్యానించారు. థర్మల్ కేంద్రాల్లో కనీసం 15 రోజుల బొగ్గు నిల్వలు ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు మంత్రి సూచించారు. ఏపీ జెన్‌కోను బలోపేతం చేసి స్వీయ విద్యుత్ ఉత్పత్తిని పెంచాలన్నారు. విద్యుత్ కొనుగోళ్లు తగ్గించే దిశగా కార్యాచరణ చేపట్టాలని ఆదేశించారు. భవిష్యత్తు విద్యుత్ అవసరాలకు బీఈఎస్ఎస్ కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని తెలిపారు. విద్యుత్ రంగ సేవలపై ప్రజల్లో మరింత సంతృప్తి పెరిగేలా అధికారులు పనిచేయాలని మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశాలు జారీ చేశారు.

## మణిపూర్ హింస, ద్వేషం కారణంగా 20 ఇళ్లు దగ్ధమయ్యాయి

మణిపూర్ పడుతున్న భరించలేని వేదన ఊహించడం కూడా కష్టమే' అని రాహుల్ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. మతం, కులం, భాష, ప్రాంతం, గుర్తింపు పేరిట ప్రజలను విభజించే మోడీ ప్రభుత్వపు విభజనవాద భావజాలం యొక్క ఫలితం ఇది. నేడు మణిపూర్ మాత్రమే కాదు.. యావత్ దేశం కూడా ప్రధాన మంత్రి నుండి కనీసం రెండు సానుభూతి మాటలనైనా వినగలమన్న ఆశను వదిలేసింది. ఇక ఏదైనా చర్య తీసుకుంటారన్న మాటే లేదు. మణిపూర్ మెరుగైన స్థితికి అర్హత కలది. దానికోసం, భారతదేశాన్ని ఏకం చేయడమే ఏకైక మార్గం అని రాహుల్ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు.

## జపాన్‌తో భారత్ నమ్మకమైన భాగస్వామ్యం



ప్రజాభూమి ప్రతినిధి, **న్యూఢిల్లీ :** భారత్ మూడు రోజుల పర్యటనలో భాగంగా జపాన్ ప్రధానమంత్రి సనే తకైచి ఢిల్లీకి చేరుకున్నారు. ఆమె గురువారం ఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో ప్రధాని నరేంద్ర మోడీతో సమావేశమయ్యారు. ఇరువురు నేతలు ఈ సందర్భంగా ద్వైపాక్షిక సంబంధాలపై చర్చించుకోనున్నారు. ఈ చర్చలు విశ్వాసంపై ఆధారపడిన ప్రత్యేక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడంలో మరో ముందడుగుగా నిలవనున్నాయి జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ తన ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. ఈ సమావేశానికి విదేశాంగ శాఖా మంత్రి ఎస్. జైశంకర్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్‌తోపాటు పలువురు అధికారులు హాజరయ్యారు.

## నకిలీ వీసాలతో మస్కట్‌కు వెళ్లే ప్రయత్నం

వీరంతా ఒమాన్ ఎయిర్‌లైన్స్ విమానంలో మస్కట్ వెళ్లేందుకు సిద్ధమయ్యారు. ఈ 20 మంది మహిళలను ఎయిర్‌పోర్టులో ఇమ్మిగ్రేషన్ అధికారులు చెకింగ్ చేశారు. దీంతో అసలు విషయం బయటపడింది. మహిళల దగ్గర నకిలీ వీసాలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. వెంటనే 20 మందిని ఇమ్మిగ్రేషన్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వారిని ఎయిర్‌పోర్ట్ ఔట్‌పోస్ట్ పోలీసులకు అప్పగించారు. దీంతో 20 మంది మహిళా ప్రయాణికులను ఔట్‌పోస్ట్ పోలీసులు విచారిస్తున్నారు. నకిలీ వీసాలు ఎక్కడి నుంచి తీసుకువచ్చారు, ఎవరు ఇచ్చారు అనేదానిపై ఆరా తీస్తున్నారు. ఈ వ్యవహారానికి సంబంధించి పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

## బెంగళూరులోని క్వారీలో కార్మికులపై బండరాయి పడి ఏడుగురు మృతి

బెంగళూరు దక్షిణ తాలూకాలోని ఒక స్టోన్ క్రషర్ యూనిట్‌లో ఈరోజు ఉదయం సుమారు 7:30 గంటలకు ఈ ప్రమాదం జరిగింది. కార్మికులు వారి పనుల్లో నిమగ్నమై ఉన్న సమయంలో ఈ ఘటన జరిగినట్లు పోలీసులు వెల్లడించారు.కాగా, పోలీసు తెలిపిన వివరాల ప్రకారం.. ఈ క్వారీలో సుమారు 20 మంది కార్మికులు పని చేస్తున్నారు. వీరిలో బీహార్, కర్ణాటకలోని యాద్గిర్ జిల్లాకు చెందిన వలస కార్మికులే పని చేస్తున్నారు. వారు పనిచేస్తున్న సమయంలో 40 అడుగుల ఎత్తుకంటే పైనుండి ఓ పెద్ద బండరాయి వారిపై పడింది. ఈ సమయంలో తమిళనాడుకి చెందిన గోపి అనే కార్మికుడు త్రుటిలో ప్రాణాలతో బయటపడ్డాడు. కొంతమంది కార్మికులు ఆ పెద్ద బండరాయిని అక్కడి నుంచి కదిలించి వేరు చేయడానికి ప్రయత్నించే సమయంలో ఒక్కసారిగా దొర్లుకుంటూ జారి కింద పడిపోయింది. పైనున్న కార్మికులు ఆ పెద్ద బండరాయిని కదిలిస్తున్నట్లు తమకు ముందే చెబితే.. ఇంత ప్రాణ నష్టం జరిగి ఉండేది కాదని గోపి విలేకరులకు చెప్పాడు.ఈ ఘటనలో ఏడుగురు కార్మికులు అక్కడికక్కడే మృతి చెందారు. ఐదుగురు తీవ్ర గాయాలపాలయ్యారు. వారిని చికిత్స కోసం రాజరాజేశ్వరి ఆసుప్రతికి తరలించారు. శిథిలాల కింద చిక్కుకున్న వారి కోసం.. ప్రాణాలు కోల్పోయిన వారి మృతదేహాలను వెలికి తీసేందుకు రెస్క్యూ బృందాలు సహాయక చర్యలు చేపట్టాయి. సమాచారం అందిన వెంటనే తావరెకెరె పోలీస్ స్టేషన్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఇంకా చాలామంది గల్లంతయ్యారని.. బహుశా మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని పోలీసులు తెలిపారు. ఈ క్వారీ ఆనందస్వామి అనే వ్యక్తికి చెందినది. ఈ ఘటనలో మృతి చెందినవారు అక్కడే ఏడాదికి పైగా కూలీలుగా పనిచేస్తున్నారు. వారు క్రషర్ యూనిట్ సమీపంలోని తాత్కాలిక నివాసంలో ఉంటున్నట్లు సమాచారం. ఈ ప్రమాదం జరిగిన వెంటనే క్వారీ యజమానిని విచారించడానికి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

## తెలంగాణ రక్షణ సేన పార్టీ అధ్యక్షురాలు కె.కవిత అరెస్ట్

ఉప్పల్ భగాయత్ పరిధిలో తెలంగాణ ఉద్యమకారులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేస్తూ కవిత నిరసన చేపట్టారు. బోడుప్పల్‌లో ఉద్యమకారులతో కలిసి ఆమె ఆందోళనకు దిగారు. అయితే నిరసన కార్యక్రమం ఉద్రిక్తతకు దారితీసింది. నిరసనకారుల మధ్య తోపులాట జరగడంతో ఆమెకు స్వల్పగాయాలయ్యాయి. అక్కడికి చేరుకున్న పోలీసులు ఈ కార్యక్రమానికి అనుమతి లేదంటూ టెంట్లను తొలగించారు. అనంతరం కవిత సహా అక్కడున్న వారందరినీ అరెస్ట్ చేసి, బొల్లారం పిఎస్‌కు తరలించారు. పిఎస్‌కు భారీగా చేరుకున్న ఆమె మద్దతుదారులు ఆందోళనకు దిగారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

## లిక్కర్ కంపెనీలకు సహాయం అందించడమే యుడిఎఫ్ ప్రభుత్వ ఉద్దేశ్యం

మొదటి పేజీ తరువాయి

అసెంబ్లీలో సవరించిన బడ్జెట్ షెడ్యూల్‌ను ప్రవేశపెట్టినపుడు, అందులో ఆర్థిక బిల్లు చేర్చబడలేదని అన్నారు. ఆ దశలో ఎటువంటి కొత్త పన్ను ప్రతిపాదనలు పరిశీలనలో లేవని, ప్రభుత్వం కూడా ఈవిషయాన్ని స్వయంగా స్పష్టం చేసిందని అన్నారు. సలహా సంఘం సమావేశంలో కూడా ప్రభుత్వం ఇదే వైఖరిని పునరుద్ఘాటించిందని అన్నారు.బడ్జెట్ ప్రవేశపెట్టిన అనంతరం నిర్వహించిన అసెంబ్లీ సమావేశాల రెండవ దశలో.. లిక్కర్ కంపెనీలకు పన్ను రాయితీని ఆమోదించేందుకు వీలుగా ఆర్థిక బిల్లును అజెండాలో రహస్యంగా చేర్చారని అన్నారు. అసెంబ్లీ సమావేశాలు సజావుగా నిర్వహించేందుకు ప్రతిపక్ష?ం సహకార వైఖరిని అవలంబించిందని, కానీ సభను తప్పుదోవ పట్టించడానికి, తప్పుడు సమాచారాన్ని అందించడానికి యుడిఎఫ్ ప్రభుత్వం యత్నిస్తోందని మండిపడ్డారు. పార్లమెంటరీ విధానాలను ఉల్లంఘించి, అక్రమ పద్ధతిలో ఆర్థిక బిల్లును ఆమోదించడానికి హడావిడిగా ప్రయత్నం జరిగిందని, కేవలం స్వప్రయోజనాల కోసం , ఎలాంటి ముందస్తు నోటీసు ఇవ్వకుండా బిల్లును అజెండాలో చేర్చారని అన్నారు. ఇది దొడ్డిదారిన చొప్పిడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొన్ని లిక్కర్ కంపెనీలకు లబ్ధి చేకూర్చేందుకే ఒక రహస్య అజెండా ఉందని, దీనిని ప్రతిపక్ష?ం వ్యతిరేకించిందని అన్నారు. బిల్లును ఆమోదింపచేసేందుకు ప్రభుత్వం తొందరపాటును, మొండితనాన్ని ప్రదర్శించిందని అన్నారు. స్వయంగా ముఖ్యమంత్రి ఈబిల్లును ముందుకు తీసుకువెళ్లాలని పట్టుబట్టారని, ఏవిధంగానైనా లిక్కర్ కంపెనీలకు పన్ను రాయితీలు కల్పించాలని నిర్ణయించుకున్నారని అన్నారు. తక్కువ ధరకు లిక్కర్ అందుబాటులోకి వస్తే, సమాజంలో లిక్కర్ వినియోగం భారీగా పెరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ప్రతిపాదనను బడ్జెట్‌లో చేర్చినప్పటికీ, తుది నిర్ణయం యుడిఎఫ్ తీసుకుంటుందని ముఖ్యమంత్రి ఇంతకు ముందు చెప్పారని అన్నారు. అయితే ఆ వాదనలన్నీ ఇప్పుడు ప్రహసనంగా మారాయని విజయన్ మండిపడ్డారు.

# ప్రజాభూమి

ఎన్టీఆర్, కృష్ణా
శుక్రవారం, జులై 03, 2026



# జగన్‌ది నిలకడ లేని మనస్తత్వం : మంత్రి కొల్లు రవీంద్ర

### 'మావిగన్' నినాదంపై మండిపడ్డ మంత్రి.. అడుగడుగునా నిలదీయాలని పిలుపు

మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి

వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వైఖరిపై రాష్ట్ర మైనింగ్, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. జగన్‌ది నిలకడ లేని మనస్తత్వమని, రాష్ట్రాన్ని సర్వనాశనం చేయడమే ధ్యేయంగా ఆయన వ్యవహరిస్తున్నారని విమర్శించారు. మచిలీపట్నంలో గురువారం జరిగిన 'భారత్ వికాస్ జీ రాం జీ' ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి, అనంతరం మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా జగన్ అడ్డగోలు విధానాలపై ఆయన నిప్పులు చెరిగారు. నాడు తుగ్లక్.. నేడు సైకో: "నాడు జగన్‌ను తుగ్లక్, సైకో అని ఊరికే అనలేదు. అధికారం పోయాక అయినా మార్పు వస్తుందనుకుంటే.. ఈ రెండేళ్లలో ఆయనలో సైకో ప్రవర్తన మరింత పెరిగింది."




యూ-టర్న్ రాజకీయం: 2019 ఎన్నికల ముందు అమరావతే రాజధాని అన్న జగన్, అధికారంలోకి రాగానే మూడు రాజధానుల పేరుతో రాష్ట్రాన్ని ఐదేళ్లు వెనక్కి నెట్టారు.పెట్టుబడులను అడ్డుకునే కుట్ర: నాడు మూడు రాజధానుల డ్రామాతో పెట్టుబడులు రాకుండా చేశారు, నేడు మళ్లీ మాట మార్చి 'మావిగన్' అంటూ రాష్ట్రానికి వస్తున్న పెట్టుబడులను అడ్డుకునేందుకు కుట్ర పన్నుతున్నారు.రైతులపై అరాచకాలు: రాజధాని కోసం భూములిచ్చిన అమరావతి రైతులను రక్తం కారేలా కొట్టించి ఇబ్బందులకు గురిచేశారు. మొన్నటికి మొన్న అమరావతి పరిరక్షణ సమితి పేరుతో రౌడీలను పంపించారని మంత్రి ఆరోపించారు. ప్రజలు అందుకే 11 సీట్లకు పరిమితం చేశారు!జగన్ తుగ్లక్ నిర్ణయాల వల్లే గత ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పి వైసీపీని కేవలం 11 సీట్లకే పరిమితం చేశారని కొల్లు రవీంద్ర గుర్తుచేశారు. ఐదేళ్లు రాష్ట్రాన్ని నష్టపరిచింది చాలదన్నట్టు, ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్రం బాగుపడుతుంటే ఓర్వలేకపోతున్నారని మండిపడ్డారు."నిన్నేమో అమరావతి కాదు 'మావిగన్' మా నినాదం అంటాడు.. ఇటువంటి వ్యక్తి మన రాష్ట్రానికి అవసరమా? రాష్ట్రం బాగుపడకూడదనే లక్ష్యంతోనే జగన్ మాట్లాడుతున్నారు. ఇటువంటి వ్యక్తులను ప్రజలు అడుగడుగునా నిలదీయాలి."కొల్లు రవీంద్ర అన్నారు.

---

### త్వరలో రాజకీయ సమరానికి సిద్ధం కాబోతున్న పార్టీలు

## ఏపీలో సర్పంచ్ ఎన్నికలకు సిద్ధం!

అమరావతి ప్రజాభూమి ప్రతినిధి




రాష్ట్రంలో సర్పంచ్ ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. సమగ్ర కుటుంబ సర్వే పూర్తిచేసి, బీసీల రిజర్వేషన్లపై కమిషన్ నివేదిక అందజేయగానే ఎన్నికల ప్రక్రియను వేగవంతం చేయాలని యోచిస్తోంది. మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు, నగర పంచాయతీల్లో వార్డుల పునర్విభజన ప్రక్రియ కూడా జరుగుతోంది. జులై నెలలో రిజర్వేషన్లు ఖరారు చేసి, సెప్టెంబరులో సర్పంచ్ ఎన్ని కలకు నోటిఫికేషన్ జారీ చేసేలా ప్రణాళిక జరుగుతున్నట్లు సమాచారం.

## రామన్నపేటలో ఘనంగా 'వికసిత్ భారత్'

ప్రజాభూమి పెడన

గూడూరు మండలంలోని రామన్నపేట గ్రామంలో 'వికసిత్ భారత్' కార్యక్రమం ఎంతో ఉత్సాహంగా జరిగింది. ప్యాక్స్ (PACS) చైర్మన్ ధనేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అభివృద్ధి చెందిన భారతదేశం లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన పథకా లు, మరియు రామన్నపేటలో గ్రామంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై ప్రత్యేక చర్చ జరిగింది.




కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ (FA) దుర్గారావు, గ్రామ పార్టీ సెక్రెటరీ వీరంకి సోమేశ్వరరావు, టిడిపి నాయకులు లుక్క ఎల్లేసు, మాచర్ల నవీన్ తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, గ్రామాభివృద్ధిలో అందరూ కలిసి కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు.

## నూతన రామాలయ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ దంపతులు



ప్రజాభూమి పెడన

కృత్తివెన్ను మండలం పడతడిక పంచాయితీ దండుదారి గ్రామంలో జరుగుతున్న నూతన శ్రీ శ్రీ శ్రీ కోదండ రామాలయ ప్రారంభ మరియు విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమలు నిర్వహించిన పెడన నియోజకవర్గ శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ వారి సతీమణి కాగిత శిరీష ఈ కార్యక్రమంలో ఆలయ పూజారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, భక్తులు, మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## లంకిశెట్టి సంతోష్ వివాహ వేడుక శుభాకాంక్షలు తెలిపిన కృష్ణా జిల్లా ఎస్పీ విద్యాసాగర్

మచిలీపట్నం/ ప్రజాభూమి ప్రతినిధి

ప్రముఖ న్యాయవాది లంకిశెట్టి బాలాజీ తనయుడు లంకిశెట్టి సంతోష్ వివాహ వేడుక ఘనంగా జరిగింది. ఈ వివాహ మహోత్సవానికి కృష్ణా జిల్లా ఎస్పీ విద్యాసాగర్ హాజరయ్యారు.నూతన వరుడిని ఆశీర్వదించిన ఎస్పీ, పెండ్లికుమారుడు లంకిశెట్టి సంతోష్‌కు పూలబొకే అందజేసి ప్రత్యేకంగా వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, న్యాయవాదులు పాల్గొని నూతన దంపతులకు తమ అభినందనలు అందజేశారు.



## మావిగన్ అంటే మాడు పగిలిపోద్ది.. జగన్ ఒక సైకో విలన్!

### వైసీపీ నేతలకు బండి రామకృష్ణ ఘాటు హెచ్చరిక

మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి




మూడు రాజధానుల పేరుతో డ్రామాలాడి ఎన్నికల్లో ఘోర పరాజయాన్ని మూటగట్టుకున్న వైసీపీ అధినేత జగన్‌మోహన్ రెడ్డికి ఇప్పటికీ బుద్ధి రాలేదని కూటమి నాయకుడు బండి రామకృష్ణ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గన్స్, గొడ్డళ్ళు అనే మోజు ఎక్కువై ఇప్పుడు రాజధానిగా 'మావిగన్' అంటు న్నాడని, ఈ పిచ్చి పరాకాష్టకు చేరిందని విమర్శించారు. మావిగన్‌తో ఎన్నికలకు వెళ్తే ఈసారి వైసీపీ 11 సీట్ల నుండి 1 సీటుకు పడిపోవడం ఖాయమన్నారు. 2029 వరకు కూడా అవసరం లేదని, రాబో యే స్థానిక సంస్థల ఎన్నికల్లోనే వైసీపీకి అడ్రస్ లేకుండా ప్రజలు ఓడించాలని పిలుపునిచ్చారు.పవన్ కళ్యాణ్‌ను టార్గెట్ చేస్తే ఊరుకోం!

అభివృద్ధి చూసి కడుపుమంట: ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో రాజధాని పనులు ప్రణాళికాబద్ధంగా, వేగంగా సాగుతుంటే చూసి ఓర్వలేక వైసీపీ నేతలు కుట్రలు చేస్తున్నారు.

చిచ్చు పెట్టడమే పని: కులాలు, మతాలు, ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టడమే లక్ష్యంగా వైసీపీ వ్యవహరిస్తోంది. ఈ కుట్రలను పవన్ కళ్యాణ్ గారు ప్రజలకు అర్థమయ్యేలా వివరిస్తుండటంతో, తట్టుకోలేక ఆయన్ని లక్ష్యంగా చేసుకుని వైసీపీ పెయిడ్ ఆర్టిస్టులతో ఇష్టానుసారం మాట్లాడిస్తున్నారు.జగన్ పాలనలో 'రూల్ ఆఫ్ లా' ఎక్కడుంది?కూటమి ప్రభుత్వం చట్ట ప్రకారం తప్పు చేసిన సీఐ నాగరాజును, కానిస్టేబుళ్లను అరెస్ట్ చేసి 'రూల్ ఆఫ్ లా' కాపాడుతుంటే జగన్ గగ్గోలు పెట్టడం విచిత్రంగా ఉందన్నారు. గత వైసీపీ ప్రభుత్వం లో జరిగిన దారుణాలను ఈ సందర్భంగా బండి రామకృష్ణ గుర్తు చేశారు:దళిత సామాజిక వర్గానికి చెందిన డాక్టర్ సుధాకర్‌ను మానసిక క్షోభకు గురిచేసి చనిపోయేలా చేశారు.రాజానగరంలో దళిత యువకుడు వరప్రసాద్‌కు శిరోముండనం చేయిస్తే, విసిగిపోయి అతను 'నక్సలైట్లలో చేరుతా' అని రాష్ట్రపతికి లేఖ రాశాడు.జగన్ ప్రియశిష్యుడు అనంతబాబు దళిత డ్రైవర్ వీధి సుబ్రహ్మణ్యాన్ని చంపి డోర్ డెలివరీ చేశాడు.మాజీ మంత్రి విశ్వరూప్ కుమారు డు శ్రీకాంత్ ఒక వాలంటీర్‌ను హత్య చేశాడు.వైసీపీ కార్యకర్త చేతిలో సజీవ దహనమైన అమరనాథ్ గౌడ్ కుటుంబం రోడ్డున పడింది."రూల్ ఆఫ్ లా గురించి మాట్లాడే జగన్.. వీరెవరి కుటుంబాలనైనా పరామర్శించాడా? దీనికి సమాధానం చెప్పాలి." కేవలం నేరస్థుల ఇళ్లకే జగన్ ప్రద క్షిణ లు! జగన్ కేవలం నేరస్థులకు అండగా ఉంటాడని బండి రామకృష్ణ మండిపడ్డారు. తెనాలిలో 23 తీవ్రమైన కేసులు ఉండి, గంజాయి స్మగ్లింగ్ చేస్తూ, 14 ఏళ్ల మైనర్ బాలికపై మానభంగానికి ఒడిగట్టిన సైకో సాయికృష్ణను 'పాపం పసివాడు' అంటూ పరామర్శించడానికి జగన్‌కు సిగ్గు లేదా అని ప్రశ్నించారు. మహిళలపై గౌరవం లేని వ్యక్తిత్వంనిండు శాసనసభలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సతీమణిపై వైసీపీ నేతలు అసభ్య వ్యాఖ్యలు చేస్తుంటే నవ్వి ప్రోత్సహించిన పైశాచికత్వం జగన్ ది. సొంత తల్లిని ఇల్లు వెళ్లగొట్టి, చెల్లెలికి ఆస్తి ఇవ్వకుండా మోసం చేయడమే కాకుండా, తన పార్టీ సోషల్ మీడియా కీచకులతో వారిపై అసభ్యంగా మాట్లాడించిన సంస్కృతి జగన్‌ది. హిందూ ధర్మంపై కుట్రలు - ప్రజలు బుద్ధి చెప్పాలి

స్పైడర్ సినిమా సైకో విలన్: జగన్ ఒక గాంధీ మహాత్ముడిలా 'హే రామ్' అంటూ డ్రామాలు చేస్తున్నాడు. ఎక్కడ శవం ఉంటే అక్కడ వాలిపోయే సైకో మనస్తత్వం అతనిది.కోనసీమలో కులాల కుంపటి: ప్రశాంతంగా ఉండే గోదావరి జిల్లాల్లో మతాల చిచ్చు పెట్టాలని చూస్తున్నాడు. కోనసీమలో అమలాపురం అల్లర్లు సృష్టించి కులాల కుంపటి రాజేయాలని చూస్తే ప్రజలు ఎన్నికల్లో బుద్ధి చెప్పారు.

దేవుళ్లపై అపవిత్ర ప్రసంగాలు: గత వైసీపీ పాలనలో శ్రీరాముడి విగ్రహం తల నరికినా, రథాలు తగలబెట్టినా జగన్ కళ్లు చల్లబడలేదు. ఇప్పుడు పెయిడ్ ఆర్టిస్టులతో హిందూ దేవుళ్లను, సనాతన ధర్మాన్ని కించపరిచేలా ప్రసంగాలు చేయిస్తున్నాడు.రాక్షస రావణాసురులను, కీచకులను జనం మీదకు వదులుతున్న జగన్ కుట్రలను కూటమి ప్రభుత్వం చట్టప్రకారం కచ్చితంగా కట్టడి చేస్తుందని బండి రామకృష్ణ స్పష్టం చేశారు ఈ ప్రెస్ మీట్ లో టౌన్ పార్టీ అధ్యక్షులు గడ్డం రాజు తదితరులు పాల్గొన్నారు

## విజయవాడలో ఉజ్వల భవిత ఫౌండేషన్ అభినందనీయ కార్యం వలస కూలీలు, దివ్యాంగులకు అన్నదానం

విజయవాడ/ ప్రజాభూమి ప్రతినిధి



సమాజంలో వెనుకబడిన, పేద వర్గాలకు అండ గా నిలవడమే పరమావధిగా భావించే ఉజ్వల భవిత ఫౌండేషన్ విజయవాడ నగరంలో ఒక గొప్ప సేవా కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. నగరంలోని వలస కూలీలకు, అంగవైకల్యం గల వారికి (దివ్యాంగులకు) ఉచిత అన్నదాన వితరణ కార్యక్రమాన్ని ఫౌండేషన్ ప్రతినిధులు అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు. ఆకలితో ఉన్న సుమారు వందలాది మందికి ఈ సందర్భంగా నాణ్యమైన, రుచికరమైన భోజనాన్ని వడ్డించారు.కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య నాయకులు, ప్రముఖులు:ఈ మానవతా కార్యక్రమంలో ఉజ్వల భవిత ఫౌండేషన్ ప్రతినిధులతో పాటు పలువురు సామాజిక కార్యకర్తలు, ప్రముఖులు పాల్గొని తమ చేతుల మీదుగా భోజన వితరణ చేశారు. పాల్గొన్న వారి వివరాలు:డేవిడ్ బ్రెన్‌హం,తుమ్మల సత్యం,మోహన్,గాంధీ ప్రసాద్,తిమోతి,చిన్నా,రత్న బాబు,ఇశ్రాయేలు,సుధీర్,వైజాగ్, కృపావరం,ప్రసాద్,వెంకట్రావు, అనంత శామ్యే ల్పొట్టకూటి కోసం సుదూర ప్రాంతాల నుండి వలస వచ్చిన కూలీలను, శారీరక వైకల్యంతో ఇబ్బంది పడుతున్న వారిని గుర్తించి, వారికి ఈ విధంగా అన్నదానం చేయడం పట్ల స్థానికులు ఉజ్వల భవిత ఫౌండేషన్ నిర్వాహకులకు, పాల్గొన్న ప్రముఖులకు ప్రత్యేక కృతజ్ఞతలు అభినందనలు తెలియజేశారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని జరగాలని ఆకాంక్షించారు.



## కానూరులో రెండో రోజు 'ఎన్టీఆర్ భరోసా' పెన్షన్ల పంపిణీ



మచిలీపట్నం రూరల్ ప్రజాభూమి

మచిలీపట్నం మండలం జి. కానూరు గ్రామంలో రెండో రోజు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణి కార్య క్ర మం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ పాల్గొని వికలాంగులు, వితంతువులు, వృద్ధులకు పెన్షన్లను పంపిణీ చేశారు. కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో హర్షంఈ సందర్భంగా గోపు సత్యనారాయణ మాట్లాడుతూ.. ప్రతి నెల ఒకటో తారీఖునే లబ్ధిదారుల చేతుల్లో పింఛను అందేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోవడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నింటికీ ప్రభుత్వం కట్టుబడి ఉంద న్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఆంధ్రప్రదేశ్‌లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకాన్ని ముఖ్య మంత్రి అత్యంత సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని కొనియాడారు. నూతన పెన్షన్ల వివరాలు:కూటమి ప్రభుత్వం మేనిఫెస్టో ప్రకారం పెంచిన పింఛన్ల వివరాలను ఆయన ఈ సందర్భంగా వివరించారు:వృద్ధాప్య పింఛను: ₹4,000/-వికలాంగుల పింఛను: ₹6,000/-డయాలసిస్ రోగులకు: ₹10,000/-మంచానికే పరిమితమైన / పక్షవాతం (పారాలసిస్) బాధితులకు: ₹15,000/-హాజరైన ప్రముఖులు:ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బోలిశెట్టి నాని, పీత రాము, బొమ్మిడి ఏడుకొండలు, గణపబత్తుల వీర వెంకట నరసింహారావు, మారుబోయిన వెంకటాచలం, గోకపై విజయ్, స్వర్ణ గ్రామ సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధువరులను ఆశీర్వదించిన పేర్ని కృష్ణమూర్తి



మచిలీపట్నం/ ప్రజాభూమి ప్రతినిధి

స్థానిక జి కన్వెన్షన్ హాల్‌లో జరిగిన చిన్నం వారి వివాహ వేడుకకు మచిలీపట్నం వైఎస్ఆర్సిపి ఇన్చార్జి కృష్ణమూర్తి (కిట్టు) హాజరయ్యారు. పెళ్లి వేడుకలో పాల్గొన్న ఆయన నూతన వధువరులను కలిసి, వారికి పుష్పగుచ్ఛం అందించి వివాహ మహోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన దంపతులు నూరేళ్లూ వర్ధిల్లాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు లంకె వెంకటేశ్వరరావు, రూరల్ పార్టీ అధ్యక్షులు మట్టా నాంచారయ్య,గడిదేశి బాలజేసు, గడిదేశి రాజు, జక్కుల ఆనంద్, పలువురు ప్రముఖులు, వైఎస్సార్సీపీ నాయకులు, వరుడి, వధువుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## వీబీజీ రాంజీ కేవలం ఉపాధి పథకం కాదు... గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఇంజన్

### ఎమ్మెల్యే వెనిగండ్ల రాము



ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

కేంద్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన 'వికసిత్ భారత్ గ్రామీణ్ రోజ్‌గార్ అజీవిక మిషన్' (వీబీజీ రాంజీ) కేవలం ఉపాధి కల్పించే పథకం మాత్రమే కాదని, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పరుగులు తీగించే నిజమైన ఇంజన్ అని గుడివాడ శాసనసభ్యులు వెనిగండ్ల రాము పేర్కొన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం స్థానంలో కేంద్రం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన ఈ నూతన కార్యక్రమాన్ని గురువారం గుడివాడ నియోజకవర్గంలో ఆయన ఘనంగా ప్రారంభించారు.గుడివాడ రూరల్ మండలం సిద్ధాంతం గ్రామంలో, అలాగే గుడ్లవల్లేరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే రాము పాల్గొని, 125 రోజుల పనులకు ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీకారం చుట్టారు.శ్రామికులతో కలిసి కాలువల్లోకి దిగిన ఎమ్మెల్యే..సాధారణంగా ప్రజాప్రతినిధులు ప్రారంభోత్సవాలకే పరిమితమవుతారు. కానీ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము శ్రామికుల్లో ఒకరిగా మారిపోయారు. రైతులు, శ్రామికులతో కలిసి పంట బోదెల్లోకి, కాలువల్లోకి దిగి.. స్వయంగా పలుగు, పార చేతబట్టి పూడికతీత పనుల్లో పాల్గొన్నారు. ఎమ్మెల్యే తమతో కలిసి పని చేయడంతో కూలీల్లో సరికొత్త ఉత్సాహం నెలకొంది. అనంతరం కాలువ గట్టుపై వృద్ధ శ్రామికుల పక్కన కూర్చుని, వారి కుటుంబ వివరాలను, సాధకబాధకాలను ఆప్యాయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా 'వీబీజీ రాంజీ' ప్రచార కరపత్రాలను ఆయన విడుదల చేశారు. అనంతరం ఇరు గ్రామాల్లో కూటమి నాయకులతో కలిసి మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ ప్రాధాన్యతను వివరించారు.రూ. 307 వేతనం.. ఇన్సూరెన్స్ భరోసా!ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ.. శ్రామిక కుటుంబాలకు మరింత మేలు చేకూర్చాలనే ఉద్దేశంతోనే ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ స్థానంలో 'వీబీజీ రాంజీ'ని తీసుకొచ్చిందన్నారు. ఇది గ్రామీణ భారతాన్ని ప్రగతి పథంలో నడిపిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ నూతన మిషన్ ద్వారా ప్రతి శ్రామికుడికి రోజుకు రూ. 307 వేతనంతో పాటు ఇన్సూరెన్స్ సౌకర్యం కూడా కల్పిస్తున్నట్లు వెల్లడించారు. గతంలో కేవలం 100 రోజుల పనులు మాత్రమే ఉండేవని, ఇప్పుడు దానికి అదనంగా 125 రోజుల పని భరోసా కల్పిస్తున్నామని.. ఇదే డబుల్ ఇంజన్ సర్కార్ పవర్ అని స్పష్టం చేశారు.ఏపీ మెరుగైన పనితీరు.. అందుకే కేంద్రం భారీ నిధులు:గడిచిన రెండేళ్లుగా పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి రంగాల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వినూత్న కార్యక్రమాలను అమలు చేస్తోందని ఎమ్మెల్యే రాము కొనియాడారు. ఉపాధి పనుల నిర్వహణలో మన రాష్ట్రం జాతీయ స్థాయిలో అత్యుత్తమ ప్రదర్శన కనబరచడం వల్లే, కేంద్ర ప్రభుత్వం ఇతర రాష్ట్రాల కంటే ఏపీకి అత్యధిక నిధులు కేటాయించిందని హర్షం వ్యక్తం చేశారు. ఇది అధికారుల, ప్రజాప్రతినిధుల సమిష్టి కృషికి నిదర్శనమన్నారు.నియోజకవర్గంలో 19,037 మందికి ఉపాధి:గుడివాడ నియోజకవర్గంలో ఈ మిషన్ ద్వారా మొత్తం 19,037 మంది యాక్టివ్‌గా ఉపాధి పొందుతున్నట్లు ఎమ్మెల్యే గణాంకాలను విడుదల చేశారు.గుడివాడ రూరల్ మండలం: 6,678 మందిగుడ్లవల్లేరు మండలం: 8,806 మందినందివాడ మండలం: 3,553 మందికూలీలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, నిబంధనల మేరకు పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. "మీ ఇంటి బిడ్డగా మీకు ఎల్లప్పుడూ అండగా ఉంటా" అని శ్రామికులకు ఎమ్మెల్యే రాము భరోసా ఇచ్చారు.కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు:ఈ కార్యక్రమంలో ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వర్రావు, గుడివాడ రూరల్ మండలం టీడీపీ అధ్యక్షుడు వాసే మురళి, గుడ్లవల్లేరు టీడీపీ అధ్యక్షుడు పోలవరపు వెంకటరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ పొట్లూరి రవి, సీనియర్ నాయకులు కొసరాజు బాపయ్య చౌదరి, వల్లభనేని వెంకట్రావు, పెన్నేరు రమేష్, కొడాలి... రామరాజు, చేకూరు జగన్ మోహన్ రావు, పల్లభనేని రంగబాబు, బ్యాంక్ చైర్మన్ వెనిగళ్ళ నాగేశ్వరరావు, చాపరాల బాలాజీ, చాపరాల రాజా, కోగంటి పెద్దిబోయిన రాజు, వల్లూరుపల్లి... వెంకటేశ్వరరావు, కాగిత నరేంద్ర, సుబ్బారావు, గోవాడ శివ, సాయి, శివ, వల్లపునేని సీతారాంలతో పాటు గుడివాడ, గుడ్లవల్లేరు ఎంపీడీఓ లు విష్ణు ప్రసాద్, ఎండి ఇమ్రాన్, మండల పరిషత్ అధికారులు, ఆయా గ్రామాల పెద్దలు, కూటమి కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజాభూమి

ఏలూరు, పశ్చిమగోదావరి 4

శుక్రవారం 3 జూలై 2026

ప్రతి గురువారం ఉచిత వైద్య శిబిరం..

## పేదలకు నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యం

-ఎమ్మెల్యే బడేటి చంటి



ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు

పేదల ఆరోగ్య సంరక్షణకు పెద్దపీట వేస్తూ ప్రతి గురువారం ఏలూరు పవర్‌పేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తున్నట్లు జిల్లా టీడీపీ అధ్యక్షుడు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి తెలిపారు. గురువారం నిర్వహించిన శిబిరంలో నియోజకవర్గంలోని పలు ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలకు వైద్యులు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శిబిరాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే బడేటి చంటి, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు సూచించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు స్ఫూర్తితో ప్రజలకు అందుబాటులో ఉండేలా ఈ ఉచిత వైద్య శిబిరాలను నిరంతరం నిర్వహిస్తున్నామని, భవిష్యత్తులో మెగా వైద్య శిబిరాలు నిర్వహించి నిపుణుల వైద్య సేవలను కూడా పేదలకు చేరువ చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలంతా ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## వికసిత్ భారత్ - జీ రామ్ జీ కా కార్యక్రమం ప్రారంభం

ప్రజా భూమి ప్రతినిధి-జీలుగుమిల్లి



జీలుగుమిల్లి మండలం స్వర్ణ వారి గూడెం పంచాయతీలో నిర్వహించిన వికసిత్ భారత్ - జీ రామ్ జీ కార్యక్రమాన్ని టిడిపి రైతు జిల్లా ఉపాధ్యక్షులు ఉండవల్లి స్వామి సుందరం, జనసేన 9 ఏళ్ల వెంకటరత్నం, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి ఎన్ లక్ష్మణ్, కార్యక్రమాన్ని నిర్వహింప చేశారు. గ్రామీణాభివృద్ధే దేశాభివృద్ధికి పునాది అని అన్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన, సహజ వనరుల పరిరక్షణ, పేద కుటుంబాలకు ఉపాధి కల్పించడం వంటి లక్ష్యాలతో ప్రభుత్వం అనేక అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని తెలిపారు. ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామీణ కార్మికులకు ఉపాధి కల్పించడమే కాకుండా, గ్రామాలకు శాశ్వత ప్రయోజనం చేకూర్చే అభివృద్ధి పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వం అంది స్తున్న ప్రతి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాన్ని అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా ప్రజాప్రతిని ధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజల భాగస్వామ్యంతో గ్రామా ల అభివృద్ధి మరింత వేగవంతమవుతుందని, ప్రతి ఒక్కరూ తమ గ్రామ అభివృద్ధికి బాధ్యతతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఉపాధి హామీ కార్మికుల శ్రమ ఎంతో విలువైనదని, వారి సంక్షేమానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్స్, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## జూలై 7 ధర్నాను విజయవంతం చేయాలి: ఏఐటీయూసీ




ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు

మున్సిపల్ సంఘాలు, నగరపాలక సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులు, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం జూలై 7న విజయవాడలో జరిగే రాష్ట్రస్థాయి ధర్నాలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఏఐటీయూసీ ఏలూరు జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డి శ్రీనివాస్ డాంగే పిలుపునిచ్చారు. స్థానిక ఆర్‌ఆర్ పేటలో నిర్వహించిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడుతూ, కారుణ్య నియామకాలు కల్పించాలని, 11వ పీఆర్సీ బకాయిలు చెల్లించి, 12వ పీఆర్సీ కమిటీని ఏర్పాటు చేయాలని, 30 శాతం ఐఆర్ ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యూనియన్ ప్రధాన కార్యదర్శి ఏ. అప్పలరాజు మాట్లాడుతూ, రెగ్యులర్ ఉద్యోగులకు బకాయిలు వెంటనే చెల్లించాలని, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేసి సమాన పనికి సమాన వేతనం, నెలకు రూ.26 వేల కనీస వేతనం అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దెందులూరులో పండుగ వాతావరణంలో వికసిత భారత్-గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవిక మిషన్ పథకం ప్రారంభం

-శ్రామికులతో కలిసి మట్టి మోసి శ్రమదానం చేసిన ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్



ప్రజాభూమి ప్రతినిధి-దెందులూరు

గ్రామీణ ప్రాంతాల శ్రామికుల సంక్షేమం, నిరంతర ఉపాధి కల్పన లక్ష్యంగా కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త ఆధ్వర్యంలో చేపట్టిన వికసిత భారత్-గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవిక మిషన్ పథకాన్ని గురువారం దెందులూరు మండలం సానిగూడెంలో ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ప్రారంభించారు. భూమిపూజ అనంతరం ఎమ్మెల్యే స్వయంగా పార పట్టి మట్టి తవ్వి, మట్టి తట్టను తలపై మోస్తూ శ్రమదానం చేసి ఉపాధి శ్రామికులను ఉత్సాహపరిచారు. అనంతరం తిరుపతిలో కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పాల్గొన్న రాష్ట్రస్థాయి ప్రారంభోత్సవాన్ని గ్రామంలో ఏర్పాటు చేసిన భారీ ఎల్‌ఈడీ తెరపై శ్రామికులతో కలిసి వీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "వికసిత భారత్-2047" లక్ష్య సాధనలో భాగంగా గ్రామీణ ఉపాధి, నైపుణ్యాభివృద్ధికి ఈ పథకం కీలకమని అన్నారు. శ్రామికులకు మెరుగైన ఉపాధి అవకాశాలు, అధిక వేతనాలు, మహిళల ఆర్థిక సాధికారతకు ఈ పథకం దోహదపడుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, గ్రామస్తులు, పెద్ద సంఖ్యలో ఉపాధి శ్రామికులు పాల్గొన్నారు.

# 14 రకాల నిత్యావసర వస్తువులను రేషన్ దుకాణాల ద్వారా ప్రజలకు అందించాలి.

- ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలి.
- సిపిఐ సభ్యులు డిమాండ్.




ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

ప్రజా పంపిణీ వ్యవస్థ పటిష్టం చేయడంతో పాటు, రేషన్ దుకాణాల ద్వారా 14 రకాల నిత్యావసర వస్తువులను ప్రజలకు అందించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు దేగా ప్రభాకర్ డిమాండ్ చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఏలూరు ఏరియా, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య(ఎన్.ఎఫ్.ఐ. డబ్ల్యూ)ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు దేగా ప్రభాకర్ మాట్లాడుతూ నిత్యావసర వస్తువుల ధరలు నిరంతరం పెరుగుతున్న నేపథ్యంలో పేద, మధ్యతరగతి ప్రజలు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయకపోగా కూటమి ప్రభుత్వం ఉన్న రేషన్ కార్డులను తొలగిస్తుందని ఆరోపించారు. చాలీ చాలని వేతనాలతో జీవిస్తున్న పేద ప్రజలు నిత్యావసర వస్తువుల ధరలు పెరిగిపోవడం వల్ల పౌష్టికాహార లోపానికి గురవుతున్నారని విచారం వ్యక్తం చేశారు. కేరళ రాష్ట్రంలోని గత ఎల్డీఎఫ్ ప్రభుత్వం 18 రకాల నిత్యావసర వస్తువులను పేద ప్రజలకు అందించేదని గుర్తు చేశారు. తక్షణమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని, 14 రకాల నిత్యావసర వస్తువులను రేషన్ దుకాణాల ద్వారా ప్రజలకు అందించాలని డిమాండ్ చేశారు. సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య మాట్లాడుతూ 2024 ఎన్నికల సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తాము అధికారంలోకి వస్తే నిత్యావసర వస్తువుల ధరలు తగ్గిస్తామని చెప్పి, అధికారంలోకి వచ్చిన తర్వాత ధరలు తగ్గించలేదని ఎద్దేవా చేశారు. ధరల పెరుగుదలను నియంత్రించటంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా వైఫల్యం చెందాయని అన్నారు. నిత్యావసర సరుకుల ధరలు, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు, స్కూల్ ఫీజులు పెరుగుతుండటంతో సామాన్య ప్రజల జీవనం భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు నిరంతరం పెరుగుతున్న కారణం చేత నిత్యావసర సరుకుల ధరలు కూడా విపరీతంగా పెరగడం వల్ల పేద ప్రజలు, ముఖ్యంగా మహిళలు సరైన పోషకాహారాన్ని తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీని వల్ల 50శాతం మంది మహిళలు రక్తహీనతతో, అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారని, పౌష్టికాహారం అందక దేశవ్యాప్తంగా లక్షలాది మంది పసి పిల్లలు మృతి చెందుతున్నారని విచారం వ్యక్తం చేశారు. ప్రస్తుతం రేషన్ దుకాణాల ద్వారా ప్రతి వ్యక్తికి 5 కేజీల బియ్యం మాత్రమే సరఫరా చేస్తున్నారని ప్రజల ఆహార భద్రతను, జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు బియ్యంతో పాటు, కంది పప్పు, మంచినూనె, మొక్కజొన్నలు, చక్కెర, కారం, పసుపు, జీలకర్ర, పామాయిల్, కొబ్బరి నూనె, ఆవాలు, జొన్నలు, పల్లీలు, సబ్బులు కలిపి 14 రకాల నిత్యావసర సరుకులు రేషన్ షాపుల ద్వారా అందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించని పక్షంలో ఈ ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఏలూరు జిల్లా సహాయ కార్యదర్శి బండి వెంకటేశ్వర రావు, సిపిఐ ఏలూరు ఏరియా కార్యదర్శి ఉప్పులూరి హేమ శంకర్, సహాయ కార్యదర్శి కురెళ్ళ వరప్రసాద్, ఏఐటీయూసీ జిల్లా గౌరవాధ్యక్షులు కొంపల్లి కృష్ణమాచార్యులు, జిల్లా కార్యదర్శి రెడ్డి శ్రీనివాస డాంగే, జిల్లా కోశాధికారి పుప్పాల కన్నబాబు, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ యామిని, సిపిఐ ఏలూరు జిల్లా కౌన్సిల్ సభ్యులు భజంత్రీ శ్రీనివాసరావు, ఏలూరు ఏరియా సహాయ కార్యదర్శి కొల్లూరి సుధారాణి, సిపిఐ ఏలూరు ఏరియా కార్యవర్గ సభ్యులు మావూరి విజయ గొర్లి స్వాతి శాయన అభిలాష్ కుమార్ కౌన్సిల్ సభ్యులు ఎం.ఎ.హాకీమ్, లక్కోజు జగదీశ్వరి, ఉప్పులూరి లక్ష్మి, భవాని, జ్యోతి, నిస్సి, ఆలూరి రమేష్, రంగమ్మ, అబ్రహం, ఆదినారాయణ, సుందరమ్మ, జట్ల సంఘం నాయకులు యాదగిరి శ్రీను, కరణం నానాజీ తదితరులు పాల్గొన్నారు.

# వికసిత్ భారత్ - జీ రామ్ జీ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

### ఉపాధి హామీ కార్మికులతో కలిసి శ్రమదానం చేసిన ఎమ్మెల్యే




ప్రజా భూమి ప్రతినిధి-జీలుగుమిల్లి

జీలుగుమిల్లి మండలం చంద్రమ్మకాలనీ గ్రామంలో నిర్వహించిన వికసిత్ భారత్ - జీ రామ్ జీ కార్యక్రమాన్ని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ప్రారంభించారు. అనంతరం ఉపాధి హామీ పథకం కింద జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించిన ఆయన, కార్మికులతో కలిసి పలుగు, పార పట్టి తట్టలో మట్టి నింపుతూ శ్రమదానం చేసి వారికి ప్రోత్సాహం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ, గ్రామీణాభివృద్ధే దేశాభివృద్ధికి పునాది అని అన్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన, సహజ వనరుల పరిరక్షణ, పేద కుటుంబాలకు ఉపాధి కల్పించడం వంటి లక్ష్యాలతో ప్రభుత్వం అనేక అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని తెలిపారు. ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామీణ కార్మికులకు ఉపాధి కల్పించడమే కాకుండా, గ్రామాలకు శాశ్వత ప్రయోజనం చేకూర్చే అభివృద్ధి పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రతి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాన్ని అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

ప్రజల భాగస్వామ్యంతో గ్రామాల అభివృద్ధి మరింత వేగవంతమవుతుందని, ప్రతి ఒక్కరూ తమ గ్రామ అభివృద్ధికి బాధ్యతతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఉపాధి హామీ కార్మికుల శ్రమ ఎంతో విలువైనదని, వారి సంక్షేమానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. అనంతరం కార్మికులతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పనుల నిర్వహణ, వేతనాల చెల్లింపు, అవసరమైన సౌకర్యాల కల్పనపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కూరం వెంకటేశ్వరరావు, మొడియం వెంకటకృష్ణ, బండారు అనిల్, రూపా సత్యనారాయణ, శేఖముడి సాయి, చిర్రి వెంకటేశ్వరావు, కొండపల్లి ప్రసాద్, కక్కిరాల మురళి, మధు, సిరిబత్తుల స్వామి, సూరిశెట్టి మహేష్, గద్దె సుబ్రహ్మణ్యం, ఉండవల్లి కిరణ్, గారపాటి శ్రీను, నేలటూరి మోహన్, గణేష్, అధికారులు ఏపీవో జాన్ వెస్లీ, టీఏ దుర్గారావు, సిబ్బంది, పాల్గొన్నారు.

## ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది

### ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్



ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు

రాష్ట్ర పునర్నిర్మాణం, అభివృద్ధిలో ప్రభుత్వ ఉద్యోగులు కీలక భాగస్వాములని, వారి సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. గురువారం దుగ్గిరాల క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఏలూరు జిల్లా జేఏసీ చైర్మన్ చోడగిరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉద్యోగ సంఘాల నాయకులు ఎమ్మెల్యేను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉద్యోగ సంఘాల ప్రతినిధులు 2023 నుంచి పెండింగ్‌లో ఉన్న 12వ పీఆర్సీ అమలు, నాలుగు డీఏల విడుదల, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పోలీసుల సరెండర్ లీవ్స్ బకాయిల చెల్లింపు, హెల్త్ కార్డుల సమస్యల పరిష్కారం వంటి అంశాలపై ప్రభుత్వ జోక్యం కోరారు. వినతి పత్రాన్ని స్వీకరించిన ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో ఉద్యోగులు ఎదుర్కొన్న ఇబ్బందులను కూటమి ప్రభుత్వం గుర్తుంచుకుందని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సవాళ్లతో ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఉద్యోగులు, ప్రజలకు ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తున్నామని తెలిపారు. ఉద్యోగుల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. అనంతరం ప్రజా దర్బార్‌కు వచ్చిన వివిధ గ్రామాల ప్రజల నుంచి వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే, వాటి సత్వర పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ ఉద్యోగ సంఘాల నాయకులు, వివిధ శాఖల ప్రతినిధులు, మహిళా విభాగం సభ్యులు పాల్గొన్నారు.

## 7న జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం



ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా.

ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం ఈనెల 7వ తేదీ మంగళవారం మధ్యాహ్నం 2 గంటలకు ఏలూరులోని జిల్లా ప్రజా పరిషత్ సమావేశపు హాలులో నివహించడం జరుగుతుందని జిల్లా ప్రజా పరిషత్ సీఈఓ జగదాంబ ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ అధ్యక్షత వహిస్తారని, వివిధ శాఖల ప్రగతి పై సమీక్షించడం జరుగుతుందని జగదాంబ తెలియజేసారు.

## తాడిపర్రు - ఉండ్రాజవరం మధ్య లారీ ప్రమాదం

- ప్రమాదాన్ని చూసి కాన్వాయ్ ఆపిన మంత్రి కందుల దుర్గేష్
- పంటచేల్లోకి దూసుకెళ్లిన లారీ.. స్వయంగా ప్రమాద స్థలానికి వెళ్లిన మంత్రి దుర్గేష్
- మద్యం సేవించి, నిద్రమత్తులో వాహనాలు నడపొద్దు అని మంత్రి కందుల దుర్గేష్ హితవు



ప్రజా భూమి ప్రతినిధి-నిడదవోలు

గురువారం తెల్లవారుజామున నిడదవోలు నియోజకవర్గ పరిధిలోని తాడిపర్రు గ్రామంలో పర్యటించేందుకు మంత్రి కందుల దుర్గేష్ వెళ్తుండగా తాడిపర్రు - ఉండ్రాజవరం మధ్య ఒక లారీ అదుపుతప్పి సమీపంలోని పంటచేల్లోకి దూసుకెళ్లిన ప్రమాదాన్ని గమనించారు. వెంటనే మంత్రి కందుల దుర్గేష్ తన కాన్వాయ్‌ను నిలిపివేసి, స్వయంగా ప్రమాద స్థలానికి చేరుకున్నారు. అక్కడ సహాయక చర్యలను పర్యవేక్షించి, స్థానికులను అడిగి ప్రమాద వివరాలను తెలుసుకున్నారు. ఈ ప్రమాదంలో ఎవరికీ ఎటువంటి ప్రాణనష్టం జరగకపోవడంతో మరియు డ్రైవర్ సురక్షితంగా ఉండటంతో మంత్రి దుర్గేష్ ఊపిరి పీల్చుకున్నారు. ఈ సందర్భంగా వాహన చోదకులకు మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ..డ్రైవింగ్ చేసే సమయంలో డ్రైవర్లు అత్యంత అప్రమత్తంగా ఉండాలి. ఒక్క క్షణం నిద్రమత్తు లేదా అజాగ్రత్త పెద్ద ప్రమాదానికి దారితీస్తుంది. ఇంట్లో మన కోసం కుటుంబ సభ్యులు ఎదురుచూస్తుంటారనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలి. మద్యం సేవించి గానీ, నిద్రమత్తులో గానీ వాహనాలను నడపడం వల్ల ఎన్నో కుటుంబాల్లో తీరని శోకం మిగులుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తూ, "నిదానమే ప్రదానం" అనే సూత్రాన్ని అలవర్చుకుని సురక్షితంగా గమ్యస్థానాలకు చేరాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# ఏపిఏఐఎంఎస్ యాప్‌పై ప్రతీ రైతుకు అవగాహన కలిగించాలి

- జిల్లాలో రైతుల అవసరాల మేరకు ఎరువుల నిల్వలు ఉన్నాయి.
- ఎరువులు అక్రమ రవాణాని నిరోధించేందుకు జిల్లా, రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల వద్ద చెక్ పోస్ట్ లు ఏర్పాటుచేయాలి.
- ఎరువుల సరఫరాపై ఏ రైతు నుండైనా ఫిర్యాదు అందితే అధికారులపై కఠిన చర్యలు.
- జిల్లాలో ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో ఎరువుల సరఫరాపై అధికారులకు, సిబ్బందికి జిల్లా కలెక్టర్ టెలీకాన్ఫెరెన్స్ ద్వారా దిశా నిర్దేశం.



ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా.

ఏలూరు జిల్లాలో ఎరువులకు ఎటువంటి కొరతా లేదని, ఏపిఏఐఎంఎస్ యాప్ పై ప్రతీ రైతుకు అవగాహన కలిగించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి వ్యవసాయాధికారులు ఆదేశించారు. జిల్లాలో ప్రస్తుత ఖరీఫ్ సీజన్ లో ఎరువుల పంపిణీపై గురువారం స్థానిక కలెక్టరేట్ నుండి వ్యవసాయ, అనుబంధ రంగాల అధికారులు, గ్రామ స్థాయి వ్యవసాయ శాఖ సిబ్బందికి టెలి కాన్ఫరెన్స్ ద్వారా దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో రైతుల అవసరాల మేరకు ఎరువుల నిల్వలు ఉన్నాయన్నారు. రైతుల అవసరాల మేరకు ఎరువులు పొందేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన ఏపిఏఐఎంఎస్ యాప్ పై రైతులందరికీ అవగాహన కలిగించాలన్నారు. ఈ-క్రాప్ ననుసరించి రైతులకు అవసరమైన మేరకు రైతులకు ఎటువంటి సమస్యలు లేకుండా ఎరువుల పంపిణీ చేయాలనీ, వ్యవసాయాధికారులు, సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. రైతుసేవా కేంద్రాల పరిధిలోని రైతులకు ఏపిఏఐఎంఎస్ యాప్ ద్వారా ఎరువులు పొందే విధానంపై అవగాహన కలిగించాలన్నారు. ఎరువుల నిల్వలను డీలర్లు తప్పనిసరిగా నోటీస్ బోర్డులపై ప్రదర్శించాలన్నారు. ఎరువుల నిల్వలు అయిపోయే సమయానికి ముందుగానే ఇండెంట్ పెట్టేలా డీలర్లకు తెలియజేయాలన్నారు. జిల్లాలో ఎరువుల సరఫరాలో గతంలో ఎదుర్కున్న సమస్యలు పునరావృతం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఎరువుల అక్రమ రవాణా జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, జిల్లా, రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల వద్ద చెక్ పోస్ట్ లు ఏర్పాటుచేసి నిఘా పెట్టాలన్నారు. ఎరువులు అక్రమ నిల్వలు, రవాణా చేసేవారిపై కేసులు నమోదు చేయాలనీ కలెక్టర్ వ్యవసాయాధికారులను ఆదేశించారు. ఎరువుల సరఫరాలో ఎక్కడ ఏ రైతు నుండైనా ఫిర్యాదు అందితే సంబంధిత సిబ్బందిపై చర్యలు తీసుకుంటానని కలెక్టర్ హెచ్చరించారు. రుణ అర్హత కార్డులు కలిగిన ప్రతీ కౌలు రైతుకి బ్యాంకు ద్వారా పంట రుణాలు అందించేలా వ్యవసాయాధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. రైతులకు పచ్చిరొట్టి విత్తనాలు అందించాలన్నారు. జిల్లా వ్యవసాయాధికారి హబీబ్ భాషా, వ్యవసాయ, అనుబంధ శాఖలకు చెందిన మండల, గ్రామ స్థాయి అధికారులు, టెలి కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.

ప్రజాభూమి
కాకినాడ, తూర్పుగోదావరి 5
శుక్రవారం 3 జూలై 2026

# శ్వాసకోశ అంటువ్యాధుల నివారణలో ప్రజల అప్రమత్తతే ప్రధాన ఆయుధం

## వ్యక్తిగత పరిశుభ్రత, మాస్క్ వినియోగం, సకాలంలో చికిత్సతోనే వ్యాధుల వ్యాప్తికి అడ్డుకట్ట: డా. ప్రణయ్ సాయి

ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు




వర్షాకాలం, చలికాలంలో శ్వాసకోశ అంటు వ్యాధులు వేగంగా వ్యాపించే అవకాశం ఉన్నందున ప్రజలు ముందస్తు జాగ్రత్తలు పాటించడం ద్వారా తమను తాము, కుటుంబ సభ్యులను సురక్షితంగా కాపాడుకోవచ్చని యశోద హాస్పిటల్స్ పల్మనాలజిస్ట్ డా. ప్రణయ్ సాయి అన్నారు. పాలకొల్లులో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, శ్వాసకోశ సంబంధిత వైరల్, బ్యాక్టీరియల్ ఇన్‌ఫెక్షన్లను నిర్లక్ష్యం చేయకుండా ప్రారంభ దశలోనే వైద్యులను సంప్రదిస్తే తీవ్రమైన సమస్యలను నివారించవచ్చని సూచించారు. ప్రస్తుతం ఇన్‌ఫ్లుయెంజా, కోవిడ్-19, రెస్పిరేటరీ సిన్సియల్ వైరస్ (ఆర్ఎస్‌వీ), క్షయవ్యాధి (టీబీ)తో పాటు ఇతర వైరల్, బ్యాక్టీరియల్ శ్వాసకోశ వ్యాధులు దగ్గు, తుమ్ములు, మాట్లాడే సమయంలో విడుదలయ్యే సూక్ష్మ తుంపరల ద్వారా ఒకరి నుంచి మరొకరికి సులభంగా వ్యాపిస్తున్నాయని తెలిపారు. ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు, గర్భిణులు, మధుమేహం, గుండె, మూత్రపిండాలు, ఊపిరితిత్తుల దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారు, రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్నవారు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

శ్వాసకోశ అంటువ్యాధులను నివారించడంలో వ్యక్తిగత పరిశుభ్రత అత్యంత కీలకమని డా. ప్రణయ్ సాయి తెలిపారు. చేతులను తరచూ సబ్బుతో కనీసం 20 సెకన్ల పాటు శుభ్రంగా కడుక్కోవడం లేదా ఆల్కహాల్ ఆధారిత శానిటైజర్ ఉపయోగించడం అలవాటు చేసుకోవాలన్నారు. దగ్గు, జలుబు, జ్వరం వంటి లక్షణాలు ఉన్నప్పుడు మాస్క్ ధరించడం, దగ్గేటప్పుడు లేదా తుమ్మేటప్పుడు నోరు, ముక్కును రుమాలు లేదా మోచేతితో కప్పుకోవడం ద్వారా వ్యాధి ఇతరులకు వ్యాపించకుండా నివారించవచ్చని వివరించారు. ఇళ్లలో, కార్యాలయాల్లో, పాఠశాలల్లో తగినంత గాలి ప్రసరణ ఉండేలా కిటికీలు తెరిచి ఉంచడం, జనసమ్మర్దం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో అవసరమైతే మాస్క్ ధరించడం, అనారోగ్యంతో ఉన్నవారితో సన్నిహిత సంబంధాలను తగ్గించడం వంటి సాధారణ జాగ్రత్తలు కూడా వ్యాధుల వ్యాప్తిని గణనీయంగా తగ్గిస్తాయని చెప్పారు. జ్వరం, మూడు రోజులకుపైగా తగ్గని దగ్గు, కఫంలో రక్తం కనిపించడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, ఛాతీలో నొప్పి, నిరంతర అలసట వంటి లక్షణాలు కనిపిస్తే వాటిని నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పల్మనాలజిస్ట్‌ను సంప్రదించాలని సూచించారు. స్వయంగా యాంటీబయాటిక్స్ లేదా ఇతర మందులు వాడటం వల్ల సమస్య మరింత క్లిష్టమయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ప్రారంభ దశలోనే సరైన పరీక్షలు నిర్వహించి చికిత్స ప్రారంభిస్తే వ్యాధి తీవ్రత తగ్గడమే కాకుండా కుటుంబ సభ్యులకు, సమాజానికి వ్యాప్తి చెందకుండా అడ్డుకోవచ్చన్నారు. అధిక ప్రమాదంలో ఉన్న వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారు, ఆరోగ్య సిబ్బంది వైద్యుల సలహా మేరకు ఇన్‌ఫ్లుయెంజా వంటి వ్యాక్సిన్లు తీసుకోవడం ద్వారా తీవ్రమైన శ్వాసకోశ ఇన్‌ఫెక్షన్ల ప్రమాదాన్ని తగ్గించుకోవచ్చని తెలిపారు. అలాగే సమతుల్య ఆహారం తీసుకోవడం, తగినంత నీరు తాగడం, నాణ్యమైన నిద్ర, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, ధూమపానం మరియు పొగాకు ఉత్పత్తులకు పూర్తిగా దూరంగా ఉండడం ద్వారా రోగనిరోధక శక్తి పెరిగి అంటు వ్యాధులను సమర్థంగా ఎదుర్కొనే సామర్థ్యం పెరుగుతుందన్నారు.

కాలుష్యం అధికంగా ఉండే ప్రాంతాల్లో పనిచేసే వారు అవసరమైన రక్షణ చర్యలు తీసుకోవాలని, ఇప్పటికే ఆస్తమా, సీఓపీడీ వంటి ఊపిరితిత్తుల వ్యాధులతో బాధపడుతున్న వారు వైద్యులు సూచించిన మందులను క్రమం తప్పకుండా వాడుతూ నిర్దిష్ట వ్యవధిలో ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని డా. ప్రణయ్ సాయి సూచించారు. ఆరోగ్యకరమైన జీవనశైలి, వ్యక్తిగత పరిశుభ్రత, సకాలంలో వైద్య సలహాలు పాటించడం ద్వారా శ్వాసకోశ అంటువ్యాధులను సమర్థంగా నియంత్రించవచ్చని, ప్రజల్లో అవగాహన పెరగడం కూడా వ్యాధుల నివారణలో కీలక పాత్ర పోషిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో యశోద హాస్పిటల్స్ ఆంధ్ర ప్రదేశ్ మార్కెటింగ్ మేనేజర్ బాల వీరభద్ర నల్లం, అసిస్టెంట్ మార్కెటింగ్ మేనేజర్ లక్ష్మణ స్వామి మరియు ఇతర మార్కెటింగ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# సర్-2026' పోస్టర్, 125 రోజుల ఉపాధి హామీ బ్రోచర్ ఆవిష్కారం

- మంత్రి కందుల దుర్గేష్
- ఓటు లేకపోతే పౌరుడిగా జీవించి ఉన్నట్లు కాదు.. అది ప్రతి ఒక్కరి భవిష్యత్తును మార్చే శక్తివంతమైన ఆయుధం: మంత్రి దుర్గేష్
- జులై 14 లోగా ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ పూర్తి.. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలని, బీఎల్ఓలకు సహకరించాలని మంత్రి పిలుపు



ప్రజా భూమి ప్రతినిధి-నిడదవోలు

సమగ్ర ఓటర్ల జాబితా రూపకల్పనే 'సర్' లక్ష్యం అని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. నిడదవోలు నియోజకవర్గం ఉండ్రాజవరం మండలం తాడిపర్రు పర్యటనలో భాగంగా ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ అవగాహన పోస్టర్‌తో పాటు, ఉపాధి హామీ రోజులను 125 రోజులకు పెంచుతూ రూపొందించిన నూతన బ్రోచర్‌ను ఆయన స్థానిక నాయకులు, అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ, ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి లోపాలు లేకుండా, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే లక్ష్యంగా ఎన్నికల కమిషన్ ఈ 'సర్' కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. ఓటు అనేది పౌరుడికి రాజ్యాంగం ఇచ్చిన అత్యంత శక్తివంతమైన ఆయుధమని, ఓటు లేకపోతే పౌరుడిగా జీవించి ఉన్నట్లు కాదని ఆయన స్పష్టం చేశారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని, జాబితాలో తప్పుల సవరణకు ఈ కార్యక్రమం ఒక గొప్ప వేదిక అని పేర్కొన్నారు. ఓటర్ల జాబితాపై ఎలాంటి అపోహలు, అనవసర ఆందోళనలు పెట్టుకోవద్దని, మన ఓటు భద్రత కోసమే ఈ ప్రక్రియ జరుగుతోందని తెలిపారు. జులై 14వ తేదీతో ఈ సమగ్ర సవరణ ప్రక్రియ ముగుస్తుందని వెల్లడించిన మంత్రి.. పాత ఫోటోల స్థానంలో కొత్త ఫోటోలను సమర్పించాలని, బూత్ లెవెల్ అధికారులకు ప్రజలంతా పూర్తి సమాచారం అందించి సహకరించాలని పిలుపునిచ్చారు.

**'వీబీ జీరాంజీ' చట్టంతో గ్రామీణ జీవనోపాధి బలోపేతం:మంత్రి దుర్గేష్**

భారతదేశాన్ని 'వికసిత్ భారత్'గా మార్చే సంకల్పంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన "వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్, అజీవికా మిషన్ - గ్రామీణ చట్టం" (వీబీ జీరాంజీ) గ్రామీణ ప్రాంతాల్లో పేదరిక నిర్మూలనకు, ఆర్థిక పురోగతికి ఎంతగానో తోడ్పడుతుందని మంత్రి కందుల దుర్గేష్ కొనియాడారు. ఈ నూతన చట్టం ద్వారా ఉపాధి హామీ పనిదినాలను 100 రోజుల నుండి 125 రోజులకు పెంచడం జరిగిందన్నారు. ఈ నూతన విధానం వల్ల నిరుపేదలకు ఆర్థికంగా గరిష్ట లబ్ధి చేకూరడమే కాకుండా, గ్రామీణ జీవనోపాధి మరింత బలోపేతం అవుతుందన్నారు. ఈ బ్రోచర్‌లో నిరుద్యోగ భృతి కోసం మెరుగైన ఏర్పాట్లు, సమయానికి కూలీ చెల్లింపులు, ఒక వేళ చెల్లింపులు ఆలస్యమైతే పరిహారం అందించడం మరియు గ్రామసభల ద్వారా 'వికసిత్ గ్రామ పంచాయతీ ప్రణాళిక' రూపకల్పన వంటి అనేక ప్రజాపయోగకర అంశాలు ఉన్నాయని మంత్రి వివరించారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం సేవలను శ్లాఘిస్తూ.. "కూటమి ప్రభుత్వం జిందాబాద్", "కూటమి ప్రభుత్వం, ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ నాయకత్వం వర్ధిల్లాలి" అంటూ మంత్రి కందుల దుర్గేష్ స్వయంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి వ్యాసరచన పోటీలో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థిని పల్లవి



ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

ఆగిరిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న నక్క పల్లవి జిల్లా స్థాయిలో నిర్వహించిన వ్యాసరచన పోటీలో ప్రథమ స్థానం సాధించి పాఠశాలకు గర్వకారణంగా నిలిచింది. గత నెల ఈగల్ క్లబ్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల వినియోగం, వాటి దుష్పరిణామాలపై నిర్వహించిన ఎస్సే రైటింగ్ పోటీలో పల్లవి అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మొదటి బహుమతిని అందుకుంది. ఈ సందర్భంగా ఏలూరు జిల్లా కలెక్టర్ సెల్వి పల్లవికి మెమెంటో ప్రదానం చేసి అభినందించారు. గురువారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు పుష్పలత, ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పల్లవిని అభినందిస్తూ ఆమె మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## ధర్మవరంలో ఘనంగా ప్రారంభమైన 'వికసిత్ భారత్ జి-రామ్ జి' పథకం

### గ్రామీణాభివృద్ధి, ఉపాధి కల్పనే ప్రభుత్వ లక్ష్యం - ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా

ప్రజా భూమి ప్రతినిధి-ప్రత్తిపాడు



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధి, ఉపాధి అవకాశాల విస్తరణ లక్ష్యంగా అమలు చేస్తున్న 'వికసిత్ భారత్ జి-రామ్ జి ' పథకాన్ని కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామంలో గురువారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ప్రత్తిపాడు శాసనసభ్యులు వరుపుల సత్యప్రభ రాజా ముఖ్య అతిథిగా హాజరై పథకాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో శాశ్వత ఆస్తుల సృష్టితో పాటు పేద కుటుంబాలకు ఉపాధి భద్రత కల్పించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నాయని అన్నారు. వికసిత్ భారత్ జి-రామ్ జి పథకం ద్వారా గ్రామాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి, చెరువుల పునరుద్ధరణ, గ్రామీణ రహదారుల నిర్మాణం, పచ్చదనం పెంపు, నీటి సంరక్షణ వంటి అభివృద్ధి పనులను వేగవంతం చేయడంతో పాటు గ్రామీణ కార్మికులకు ఉపాధి అవకాశాలు మరింత విస్తరించనున్నాయని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధిజ కార్యక్రమాలు ప్రతి అర్హ కుటుంబానికి చేరేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు. పారదర్శకత, జవాబుదారీతనంతో పథకం అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని పేర్కొన్న ఎమ్మెల్యే, ప్రతి గ్రామాన్ని పరిశుభ్రంగా, పచ్చదనంతో, మౌలిక వసతులతో అభివృద్ధి చేసి వికసిత ఆంధ్రప్రదేశ్ - వికసిత భారత్ లక్ష్య సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ పథకం అమలు ద్వారా గ్రామీణ యువత, వ్యవసాయ కూలీలు, మహిళలకు మెరుగైన ఉపాధి అవకాశాలు లభించడంతో పాటు గ్రామాల ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని ఎమ్మెల్యే ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, గ్రామ పెద్దలు, ఉపాధి హామీ సిబ్బంది, శ్రామికులు, పార్టీ కార్యకర్తలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం ప్రజలకు పథకం విశేషాలను అధికారులు వివరించి, గ్రామాభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలపై అవగాహన కల్పించారు.

## 15 రోజుల్లో పొంగుటూరు రైతుల రహదారి సమస్య పరిష్కారం.

### -ఎంపీ పుట్టా మహేష్‌కు రైతుల కృతజ్ఞతలు



ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు

పోలవరం నియోజకవర్గంలోని కొయ్యలగూడెం మండలం పొంగుటూరు గ్రామ రైతులు ఎదుర్కొంటున్న రహదారి సమస్యకు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ చొరవతో పరిష్కారం లభించింది. జాతీయ రహదారి నిర్మాణం అనంతరం సుమారు 400 ఎకరాల సాగుభూములకు వెళ్లే దారి లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అలాగే సుమారు 200 ఎకరాల భూమి వర్షపు నీరు వెళ్లే మార్గం లేక ముంపునకు గురవుతున్న పరిస్థితి ఏర్పడింది. ఈ సమస్యను రైతులు కొడవటి రామకృష్ణ నేతృత్వంలో ఎంపీ దృష్టికి తీసుకెళ్లగా, వెంటనే స్పందించిన ఎంపీ సంబంధిత అధికారులతో మాట్లాడి రహదారి, తూరల ఏర్పాటుకు చర్యలు చేపట్టించారు. ఇచ్చిన హామీ మేరకు కేవలం 15 రోజుల్లోనే పనులు పూర్తి చేయించి రైతులు తమ పొలాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వెళ్లేలా మార్గం ఏర్పాటు చేశారు. తమ సమస్యను త్వరితగతిన పరిష్కరించి సాగుకు అనుకూల పరిస్థితులు కల్పించిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్‌కు పొంగుటూరు గ్రామ రైతులు, ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## వికసిత భారత్ - 2047 కలను సాకరం చేసేందుకు మహిళలు భాగస్వామ్యం అత్యంత కీలకం.

### -రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్ (గ్రామీణ) పథకం పల్లెసీమల ప్రగతికి గొప్పవరం.

ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా



ముసునూరు మండలం ముసునూరు గ్రామంలో గురువారం వికసిత భారత్-గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్ (గ్రామీణ)అమలు కార్యక్రమాన్ని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాలు శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, కమలాలక్ష్మీ దంపతులు, జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి కలిసి ఫీడర్ ఛానల్ పనులను గుణపంతో త్రవ్వి, భూమి పూజలు చేసి, లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం గ్రామసభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ వికసిత భారత్ -2047 కలను సాకరం చేసేందుకు మహిళలు భాగ స్వామ్యం అత్యంత కీలకం మని అన్నారు. రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్ (గ్రామీణ) పథకం పల్లెసీమలు ప్రగతికి గొప్పవరం అని, ప్రతి ఒక్కరూ అవగాహన చేసుకోవాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పథకాలు అవగాహన పెంచుకుని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకుని, ఆర్థికంగా బలోపేతం కావాలని పిలుపునిచ్చారు. వికసిత్ భారత్ - గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్ (గ్రామీణ) లేదా అనేది మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్థానంలో భారత ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త గ్రామీణ ఉపాధి, సంక్షేమ కార్యక్రమం అని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రతి అర్హత గల గ్రామీణ కుటుంబానికి సంవత్సరంలో 125 రోజులు వేతన ఉపాధికి చట్టబద్ధమైన హామీని ఇస్తుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో శారీర క శ్రమ చేయడానికి సిద్ధంగా ఉన్న ప్రతి కుటుంబానికి 125 రోజులు పాటు ఉపాధి కల్పిస్తారని, వ్యవసాయ పనులు సమయంలో ఇబ్బందులు కలగకుండా రాష్ట్ర ప్రభుత్వాలు ముందుస్తు ప్రకటన ద్వారా 60 రోజులు పాటు పనులను తాత్కాలికంగా నిలిపివేసే వెసులుబాటు ఉంటుం దని అన్నారు. మిగిలిన 305 రోజుల్లో 125 రోజులు ఉపాధి హామీ అందుబాటులో ఉంటుందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మధ్యనిధులు వాటా 60:40 నిష్పత్తిలో ఉంటుందని అన్నా రు. మహిళా నాయకత్వాన్ని ప్రోత్సహించడం దీనిలో ఒక ముఖ్యమైన భాగం అని, సాంకేతికత, పారదర్శకత కోసం సోషల్ ఆడిట్‌ను, సాంకేతికతను సమర్థవంతంగా వినియోగిస్తున్నారని తెలిపారు. ఈ కొత్త చట్టం ద్వారా గ్రామీణ జీవనోపాధిని బలోపేతం చేయడంతో పాటు, 2047 నాటికి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చాలనే (వికసిత్ భారత్ 2047) లక్ష్యానికి అనుగుణంగా గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులు, ప్రజలు, గ్రామాలు ఆస్తులు సృష్టి జరుగుతుందని అన్నారు .ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ గ్రామాభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు, ప్రజలకు అందుతున్న సేవలు, గ్రామీణాభివృద్ధి లక్ష్యాలుపై ప్రజలకు అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని అన్నారు. గ్రామాభివృద్ధిలో ప్రజలు భాగస్వామ్యం, ప్రభుత్వ పథకాలు సద్వినియోగం, సమగ్ర అభివృద్ధి దిశగా ప్రభుత్వం చేపడుతున్న చర్యలను విపులంగా వివరించారు. గ్రామీణ మహిళలు, యువత స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా స్వావలంబన సాధించాలని సూచించారు. అర్హత ఉండి అడిగిన వారందరికీ జాబు కార్డులు, పనిదినాలు కల్పిస్తామని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ ఉపాధి, జీవనోపాధి పథకాల ద్వారా లబ్ధిదారులు ఆదాయాన్ని పెంచుకోవాలని అన్నారు. స్వయం సహాయక సంఘాలు సభ్యులకు అందుబాటులో ఉన్న శిక్షణా కార్యక్రమాలు, రుణ సదుపాయాలు, నైపుణ్యాభివృద్ధి అవకాశాలను పూర్తిగా వినియోగించుకోవాలని సూచించారు. గ్రామీణ కుటుంబాలు అభివృద్ధికి రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్ కీలక వేదికగా నిలుస్తుందని తెలిపారు. గ్రామాల్లో పాఠశాలలు, అంగన్వాడి సెంటర్లు, సోలార్ ప్లాంట్లు కూడా ఏర్పాటు చేసుకునే వెసులుబాటు ఈ కార్యక్రమంలో ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టరు బొల్లిపల్లి వినూత్న, అసిస్టెంటు కలెక్టరు సి.హెచ్. శ్రావణ్ కుమార్ రెడ్డి, డ్వామా పిడి కె.వెంకట సుబ్బారావు, జిల్లా ఉద్యానవన శాఖ కె.షాజా నాయక్, అడిషనల్ పిడి యం.రాజ శేఖర్, డిఎల్డివో, అసిస్టెంటు పిడి పి.శ్రీనివాస రావు, వివిధ శాఖలు అధికారులు, ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, రైతులు మహిళా రైతులు, కౌలు రైతులు, ప్రజలు ఎక్కువ సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజల రుణం తీర్చుకునేలా విశ్రాంతి లేకుండా పనిచేస్తున్నా..

- తిల్లపూడిలో ఆటపాటలతో సందడి చేసిన ఉపాధి శ్రామికులు
- మంత్రి నిమ్మల రామానాయుడు

ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు



పేదల సేవే మా సేవ లో పాలకొల్లు మండలం తిల్ల పూడి గ్రామంలో ఉపాధి హామీ శ్రామికులు సందడి చేశారు. మంత్రి నిమ్మల రామానాయుడు ఆధ్వర్యంలో కూటమి నాయకులు ఏర్పాటుచేసిన ఉపాధి శ్రామికుల శ్రమకు గౌరవం... ఆత్మీయ విందు కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ముఖ్యంగా మహిళలు పలు ఆటలను ఆడి చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి రామానాయుడు శ్రామికులను ఆప్యాయంగా పలకరించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆటలు పోటీల్లోని విజేతలకు బహుమతులను అందజేశారు. లక్కీ డీప్ ద్వారా 34 మంది మహిళలకు చీరలు అందజేశారు. శ్రామికులందరికీ భోజనాలు ఏర్పాటు స్వయంగా మంత్రి రామానాయుడు వడ్డించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి రామానాయుడు మాట్లాడుతూ ఉపాధి హామీ శ్రామికుల శ్రమ, కష్టం తెలిసిన వ్యక్తిగా గౌరవించడం బాధ్యతగా తెలిపారు. వేసవిలో మండుటెండ వడగల్పులను సైతం అధిగమించి పని చేయడం ఎంత కష్టమో మీతో రెండు మూడుసార్లు కాలువల్లోనూ, బోదుల్లోనూ స్వయంగా పనిచేసినప్పుడు తెలిసిందన్నారు. గత ఏడాది ఉపాధి హామీ శ్రామికులకు చల్లటి మజ్జిగ అందజేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునివ్వగా గ్రామ గ్రామాన అమలు చేశారని , ఈ ఏడాది కూడా అరవై ఎనభై రోజులుగా కొనసాగిస్తున్నారు అన్నారు. అందులో భాగంగానే చివరి రోజున శ్రామికులందరూ పిక్నిక్ వలె ఐక్యంగా కలిసి గడిపేలా ఉండాలని ఉద్దేశంతోనే శ్రమకు గౌరవం ఇచ్చేలా మీతో గడుపుతున్నానని, ఈ క్షణాలు నాకు ఎంతో ఆనందాన్ని సంతోషాన్ని కలిగిస్తున్నాయన్నారు. మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించిన పాలకొల్లు నియోజకవర్గ నా కుటుంబ సభ్యుల రుణం తీర్చుకునేలా రాత్రింబవళ్లు అహర్నిశలు పనిచేస్తున్నానని, అభివృద్ధి పనులకు కోట్లాది రూపాయలు నిధులు తీసుకువస్తున్నానని తెలిపారు. ప్రజలకి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ మీలో ఒకనిగా మెలుగుతున్నానని మంత్రి రామానాయుడు తెలిపారు. 2014లో మొదటిసారి గెలిచినప్పుడు ఈ గ్రామ అభివృద్ధికి నిధులు ఇచ్చానని, మళ్లీ కూటమి ప్రభుత్వంలో ఆరు కోట్లతో శివదేవుని చిక్కాల నుంచి తిల్లపూడి పాలెం వరకు సిమెంట్ రోడ్ నిర్మాణంతోపాటు తాగునీటి పథకం పనులు, ఇతర అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. గత ప్రభుత్వం అభివృద్ధిని పట్టించుకోలేదన్నారు. పనిచేసే ప్రభుత్వాన్ని, నాయకులను ఆశీర్వదించాలని మంత్రి రామానాయుడు కోరారు. ముందుగా మంత్రి రామానాయుడుకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికి పూల వర్షం కురిపించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, కూటమి నాయకులు కామిశెట్టి స్వామి అయ్యప్ప నాయుడు, నడపన జగపతి, ఇంటి శ్రీరాములు, కామిశెట్టి రంగారావు, నడపన నరసింహస్వామి, బోడపాటి కాశీ విశ్వనాథం, నీలం నారాయణమూర్తి (తాతాజీ), బల్ల శ్రీనివాస్, బొప్పనపల్లి రంగారావు, దిడ్ల రామాంజనేయులు, గురుజు రాజబాబు, నడపన రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## అరవకూరులో వికసిత్ భారత్ – జి రామ్ జి పథకాన్ని లాంఛనంగా ప్రారంభించిన: మంత్రి కేశవ్..

### పార పట్టి ఉపాధి హామీ పనులు చేసి కూలీల్లో స్ఫూర్తి నింపిన మంత్రి.. - : ఉపాధి హామీ శ్రామికులతో ముచ్చటించిన మంత్రి..

ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం

గ్రామీణ పేదల సాధికారత, సమగ్ర సంక్షేమం, సుస్థిర అభివృద్ధి లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్ గార్, ఆజీవికా మిషన్ – గ్రామీణ్ (విబి జి రామ్ జి) పథకాన్ని గురువారం అనంతపురం జిల్లా ఉరవకొండ నియోజకవర్గం.. కూడేరు మండలంలోని అరవకూరు గ్రామ పంచాయతీలోని పని ప్రదేశంలో జిల్లా స్థాయిలో రాష్ట్ర ఆర్థిక, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ లాంఛనంగా ప్రారంభించారు. అరవకూరు గ్రామ పంచాయతీలోని చెరువు కట్ట వద్ద కాలువలో కూడికతీత పనులను మంత్రి ప్రారంభించగా, మంత్రి స్వయంగా గడ్డపార పట్టి వికసిత్ భారత్ – జి రామ్ జి కింద ఉపాధి హామీ పనులు చేసి ఉపాధి హామీ శ్రామికులలో



స్ఫూర్తి నింపారు. అనంతరం ఉపాధి హామీ శ్రామికులతో ముచ్చటించారు. మీకు రోజు ఎంత వేతనం



వస్తుంది, వారికి అందుతున్న వేతనాలు, పనిదినాలు, కూలీ చెల్లింపుల విధానం, తదితర అంశాలను మంత్రి స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ, 'వికసిత్ భారత్ –జి రామ్ జి' పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల శ్రామికులకు సంవత్సరానికి 125 రోజుల వరకు మెరుగైన వేతనంతో ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు, కూలి చెల్లింపులు సకాలంలో వారి ఖాతాల్లో జమయ్యేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు. ఈ పథకం గ్రామీణ కుటుంబాల ఆర్థిక స్థితిగతులను బలోపేతం చేయడంతో పాటు, వారి జీవన ప్రమాణాలను మరింత మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. గ్రామ సభ ద్వారా వికసిత్ గ్రామపంచాయతీ ప్రణాళిక రూపొందించడం జరుగుతుందన్నారు. 'వికసిత్ భారత్ – జి రామ్ జి' పథకంను ఉపాధి హామీ శ్రామికులు ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డ్వామా పిడి సలీమ్ భాష, ఏపీడి చెన్నకేశవులు, ఎంపీడీవో కుల్లాయి స్వామి, నాయకులు, ఉపాధి హామీ శ్రామికులు పాల్గొన్నారు.

## విగ్రహ ప్రతిష్ఠాపనకు మాజీ ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి రూ.1.30,116 విరాళం.

ప్రజాభూమి, పుట్లూరు.

బుక్కరాయసముద్రం మండల పరిధిలోని చెరువు కట్టపై ఏర్పాటు చేయనున్న 24 అడుగుల శ్రీ షిర్డీ సాయిబాబా నూతన విగ్రహ ప్రతిష్ఠాపన కోసం సింగణమల మాజీ ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, వైఎస్సార్‌సీపీ





రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎన్ఆర్ఐ కోఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి దంపతులు తమ వంతు సహకారంగా రూ.1,30,116 విరాళాన్ని ఆలయ నిర్వాహకులకు అందజేశారు. అనంతపురం నగరంలోని తమ నివాసంలో ఆలయ అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం, ఆలయ గౌరవ అధ్యక్షుడు విజయనాథ్ లకు సింగణమల మాజీ ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, యువ నాయకుడు ఆలూరు ఎర్రిస్వామి రెడ్డి విరాళాన్ని అందజేశారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం విజయవంతం కావాలని వారు ఆకాంక్షించారు. ఆలయ నిర్వాహకులు మాజీ ఎమ్మెల్యే దంపతులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, వారి ఉదార సహకారం 24 అడుగుల శ్రీ షిర్డీ సాయిబాబా నూతన విగ్రహ నిర్మాణం, ప్రతిష్ఠాపన కార్యక్రమం, ఆలయ అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు.

## పుట్లూరు ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయురాలు మృతి

ప్రజాభూమి, పుట్లూరు. పుట్లూరు మండలంలోని ఆదర్శ పాఠశాలలో గురువారం విషాద సంఘటన చోటుచేసుకుంది. ఆదర్శ పాఠశాలలో ఒకేషనల్ కోర్స్ టీచర్ గా పని చేస్తున్న ఐశ్వర్య రోజులాగే విధులకు హాజరయ్యారు. అయితే ఆమె పాఠశాల ఆవరణలో ఒక్కసారిగా కిందికి పడిపోవడంతో తోటి ఉపాధ్యాయులు హుటాహుటిన ఆమెను తాడిపత్రి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆమెను పరీక్షించిన వైద్యులు అప్పటికే ఐశ్వర్య మృతి చెందినట్లు నిర్ధారించడంతో పాఠశాలలో తీవ్ర విషాదఛాయలు అలుముకున్నాయి. ఉపాధ్యాయురాలు తమ కళ్ళముందే మరణించినట్లు తెలుసుకున్న విద్యార్థులు కన్నీటి పర్వతమయ్యారు.



## విద్యాసంస్థల వేళలకు అనుగుణంగా బస్సులు నడపాలి

### -విన్నవించిన ఏ.ఐ.ఎస్.బి విద్యార్థి సంఘం

ప్రజాభూమి, హిందూపురం టౌన్

విద్యాసంస్థల వేళలో అనుగుణంగా ఆర్టీసీ బస్సులను గ్రామీణ ప్రాంతాలకు నడపాలని ఏ.ఐ.ఎస్.బి. విద్యార్థి సంఘం నాయకులు విన్నవించారు. ఈ మేరకు గురువారం ఆర్టీసీ అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంబంధిత విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత విద్యార్థులకు విద్యాసంస్థల వేలకు అనుగుణంగా బడి బస్సులు ఏర్పాటు చేయాలన్నారు. నూతన విద్యా సంవత్సరం ప్రారంభమై నెల రోజులు అవుతున్నా ఇప్పటివరకు లేపాక్షి మండలంలోని విద్యార్థులకు అనుగుణంగా ఆర్టీసీ బస్సులు నడపకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ముఖ్యంగా మైదుగోళం, మండలంలోని కొర్లకుంట, ఓబులాపురం, గొల్లపల్లి గ్రామాల్లో ఉన్న విద్యార్థులు పాఠశాలలకు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాపోయారు. దీంతో మారుమూల గ్రామాల్లో ఉండే విద్యార్థులు విద్యకు దూరమయ్యే పరిస్థితి ఏర్పడుతుందని పేర్కొన్నారు. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు తగిన చర్యలు తీసుకొని విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని పాఠశాల సమయానికి అనుగుణంగా బస్సులు నడపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు భార్గవ్, నితిన్, హరి, గుణశేఖర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## డిగ్రీ ఫలితాల్లో ఎన్.ఎస్.పి.ఆర్ విద్యార్థుల ప్రతిభ

### -విద్యార్థులను అభినందించిన ప్రిన్సిపల్

ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణంలోని ఎన్ఎస్ పీ ఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులు మూడవ సెమిస్టర్ డిగ్రీ ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని కళాశాల ప్రిన్సిపల్ డా.ఎం.ప్రగతి పేర్కొన్నారు. గురువారం ఇందుకు సంబంధించిన వివరాలను ప్రిన్సిపల్ వివరించారు. ఎస్.కే. యూనివర్సిటీ ఉమ్మడి జిల్లాల డిగ్రీ కళాశాలలలోని విద్యార్థులకు నిర్వహించిన మూడవ సెమిస్టర్ డిగ్రీ ఫలితాలు ఇటీవల విడుదల చేయగా, అందులో 9 గ్రూపుల్లోని మేజర్ సబ్జెక్టు చదువుచున్న తమ కళాశాల విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించారన్నారు. ప్రతి ఏటా ఇదే విధంగా అత్యుత్తమ ఫలితాలు సాధిస్తున్న ఏకైక సంస్థగా నిలవడం అభినందనీయమన్నారు. ప్రతిరోజు స్టడీ అవర్స్ కు సహకరిస్తున్న విద్యార్థులను, నిబద్ధతతో పనిచేస్తున్న అధ్యాపకులను ప్రిన్సిపల్ అభినందించారు. విద్యార్థుల తల్లిదండ్రులు సైతం ఈ ఉత్తీర్ణతలో భాగస్వాములు కావడం పట్ల ప్రిన్సిపల్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్, వెంకటేశులు ఐక్యూఏ సి కోఆర్డినేటర్ డా. శ్రీలక్ష్మి, సీనియర్ అసిస్టెంట్ నరసింహులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## కార్యకర్తలే వైయస్సార్సీపీకి బలం -గుడ్డంపల్లి వేణురెడ్డి

ప్రజాభూమి, హిందూపురం టౌన్

వైకాపాకు కార్యకర్తలే బలమని ఆ పార్టీ నియోజకవర్గ నేత గుడ్డంపల్లి వేణురెడ్డి పేర్కొన్నారు. గురువారం హిందూపురం పట్టణ పరిధిలోని ఆటోనగర్ లో పార్టీ నాయకులు షేక్ ఇలియాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన "మన పార్టీ – మన కార్యకర్త" కార్యక్రమంలోగుడ్డంపల్లి వేణురెడ్డి పాల్గొని మాట్లాడారు. అదే విధంగా కార్యకర్తల ఇళ్లకు వెళ్లి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వార్డులోని సమస్యల గురించి ఆరా తీశారు. కార్యకర్తలకు ఏ సమస్య వచ్చినా ఎల్లవేళలా అందరికీ అందుబాటులో ఉంటామని వేణురెడ్డి తెలిపారు. ముఖ్యంగా ఓటర్ వెరిఫికేషన్ ప్రక్రియను అప్రమత్తంగా చేయాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి ఫరూక్, స్థానిక నాయకులు జిలాన్, ఆఫ్టబ్, వసీం, నాయకులు అయూబ్ బేగ్, బాబా, అసిఫ్, బాబా, మన్సూర్, మాబాషా, కోడినూరు తదితరులు పాల్గొన్నారు.



## ఎస్ఐఆర్ విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు.. జిల్లా కలెక్టర్

- రాప్తాడు మండలం ప్రసన్నాయనపల్లి గ్రామ సచివాలయంలో ఎస్ఐఆర్ ను ర్యాండమ్ గా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ :
- సమయం తక్కువగా ఉంది.. ఈనెల 14వ తేదీలోపు ఎస్ఐఆర్ కార్యక్రమంను తప్పకుండా పూర్తి చేయాలి..
- రాజకీయ పార్టీలకు చెందిన బిఎల్ఏలు సహకారం అందించాలి..
- కంట్రోల్ రూమ్ పెట్టి పర్యవేక్షణ: జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్..
- అనంతపురంలోని నారాయణపురం పంచాయతీ పరిధిలో మరియు రాప్తాడు మండలం ప్రసన్నాయనపల్లి గ్రామ సచివాలయంలో ఎస్ఐఆర్ ను ర్యాండమ్ గా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్..

ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం

ఎన్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదేశించారు. సమయం తక్కువగా ఉంది.. ఈనెల 14వ తేదీలోపు ఎన్ఐఆర్ కార్యక్రమంను తప్పకుండా పూర్తి చేయాలన్నారు. అనంతపురం అర్బన్ పరిధిలోని నారాయణపురం పంచాయతీలో ఉన్న పోలింగ్ స్టేషన్ నెంబర్.10 (తపోవనం, శివాలయం వెనుక) పరిధిలో గురువారం ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమంలో భాగంగా ఓటర్లకు ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ, తిరిగి తీసుకోవడాన్ని యాదృచ్ఛికం (ర్యాండమ్)గా జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఇందులో బిఎల్ఓ, బిఎల్ఏలు, ఓటర్లతో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. ఓటర్లకు ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ ఎలా చేస్తున్నారు, ఎలా పూర్తి చేస్తున్నారు, అందరికీ ఫారాలు అందాయా, తదితర వివరాలను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్ఐఆర్ పై అవగాహన కల్పించాలన్నారు. ఎన్యుమరేషన్ ఫారాలను ఓటర్లు ఎదురుగా కూర్చుని నింపాలన్నారు. డిఆర్డిఏ సిబ్బందితోపాటు వివిధ శాఖల ప్రభుత్వ సిబ్బంది కూడా అందుబాటులో ఉన్నారని, వారిని కూడా పిలిపించుకుని ఎస్ఐఆర్ చేపట్టాలన్నారు. బిఎల్ఓలతో పాటు ఇతర శాఖలకు చెందిన ఇద్దరు, ముగ్గురు సిబ్బందిని వినియోగించుకునేలా ఆదేశాలు



ఇచ్చామని తెలిపారు. సచివాలయంలో బిఎల్ఓ విధులు అప్పగించిన వారిని మినహా ఇతర సిబ్బందిని బిఎల్ఓలకు అటాచ్ చేయాలని, నగరంలో మెప్మా, టౌన్ ప్లానింగ్ సిబ్బందిని నియమించేలా ప్రొసిడింగ్స్ ఇవ్వాలని ఫోన్ ద్వారా నగర పాలక సంస్థ కమిషనర్ ను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. కంట్రోల్ రూమ్ పెట్టి బిఎల్ఓలతోపాటు ఇతర శాఖల సిబ్బంది సర్ కార్యక్రమంలో వెళుతున్నారా లేదా అనే దానిపై పర్యవేక్షణ చేస్తూ ప్రతిరోజూ అటెండెన్స్ తీసుకోవాలన్నారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు చెందిన బిఎల్ఏలు సహకారం అందించాలన్నారు. క్షేత్రస్థాయిలో ఎక్కడైతే ఓటర్లకు ఎన్యుమరేషన్ ఫారాలు అందలేదో వారికి ఫారాలను అందించేలా సంబంధిత బిఎల్ఓలతో పక్కనున్న బిఎల్ఓలను టైఅప్ చేయించాలన్నారు. సూపర్వైజర్ పరిధిలో 10 పోలింగ్ స్టేషన్లు ఉండగా, వారి పరిధిలో అందరు బిఎల్ఓలు వచ్చారా అనేది చూసుకోవాలన్నారు. పూరించిన ఈఎఫ్ ఫారాలను కలెక్షన్, ఎప్పటికప్పుడు డిజిటలైజ్ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అర్బన్ ఇన్చార్జ్ తహసిల్దార్ డి.రాజు, సూపర్వైజర్ సాయికి రణ్, బిఎల్ఓ సాయిరాంరెడ్డి, టిడిపి బిఎల్ఏ అక్షిత, వైఎస్ఆర్సిపి బిఎల్ఏ వెంకటరామిరెడ్డి, ఆర్ఐ తేజ, తదితరులు పాల్గొన్నారు. రాప్తాడు మండలం ప్రసన్నాయనపల్లి గ్రామ సచివాల యంలో ఎస్ఐఆర్ ను ర్యాండమ్ గా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్, అనంతరం రాప్తాడు మండలం ప్రసన్నాయనపల్లి గ్రామ సచివాలయంలో ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. సచివాలయం పరిధిలో పోలింగ్ స్టేషన్ నంబర్ 129, 134 పరిధిలో ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ ఏ విధంగా చేస్తున్నారు, ఇప్పటి వరకు ఎన్ని ఫారాలను పంపిణీ చేసి తిరిగి తీసు కున్నారు, తదితర వివరాలను జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. ఎస్ఐఆర్ లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ చెన్నకేశవ, బిఎల్ఓలు పాల్గొన్నారు.

## టెట్ అభ్యర్థులకు యూటీఎఫ్ స్టడీ మెటీరియల్ ఓ వరం

### -మెటీరియల్ ఆవిష్కరణలో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ఈటి రామమూర్తి

ప్రజాభూమి, హిందూపురం టౌన్

టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టెట్)కు సిద్ధమవుతున్న ఉపాధ్యాయ అభ్యర్థులకు యూటీఎఫ్ రాష్ట్ర కేంద్రం రూపొందించిన స్టడీ మెటీరియల్ ఒక వరంలాంటిదని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ఈటి రామమూర్తి పేర్కొన్నారు. నిపుణుల బృందం సూచనలు, తాజా సిలబస్, పరీక్షా విధానాన్ని దృష్టిలో ఉంచుకుని రూపొందించిన ఈ మెటీరియల్ అభ్యర్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచడంతో పాటు పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు దోహదపడుతుందని పేర్కొన్నారు. గురువారం హిందూపురంలోని పీపుల్స్ క్లినిక్‌లో నిర్వహించిన కార్యక్రమంలో యూటీఎఫ్ రాష్ట్ర కేంద్రం ఆధ్వర్యంలో రూపొందించిన టెట్ స్టడీ మెటీరియల్‌ను డాక్టర్ ఈటి రామమూర్తి, ఎన్జీఓ అసోసియేషన్ అధ్యక్షులు నరసింహులు సంయుక్తంగా ఆవిష్కరించారు. అనంతరం వారు స్టడీ మెటీరియల్‌ను పరిశీలించి, దాని రూపకల్పన, విషయ పరిజ్ఞానాన్ని అభినందించారు. ఈ



సందర్భంగా డాక్టర్ ఈటి రామమూర్తి మాట్లాడుతూ, ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యోగాల కోసం వేలాది మంది యువత టెట్ పరీక్షకు సిద్ధమవుతున్నారని, అలాంటి సమయంలో సరైన మార్గదర్శకత్వం, ప్రామాణికమైన స్టడీ మెటీరియల్ అత్యంత అవసరమని చెప్పారు. ఈ అవసరాన్ని గుర్తించిన యుటీఎఫ్ రాష్ట్ర కేంద్రం అనుభవజ్ఞులైన విద్యావేత్తలు, సబ్జెక్ట నిపుణులతో కలిసి రూపొందించిన ఈ పుస్తకం అభ్యర్థులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. ఇందులో సిలబస్‌లోని ప్రతి అంశాన్ని సులభంగా అర్థమయ్యే విధంగా వివరించడమే కాకుండా, గత ప్రశ్నపత్రాల విశ్లేషణ, తరచుగా అడిగే ప్రశ్నలు, నమూనా ప్రశ్నలు, పరీక్షా వ్యూహాలు, సమయ నిర్వహణకు సంబంధించిన సూచనలను కూడా పొందుపరిచినట్లు తెలిపారు. ఎన్జీఓ అసోసియేషన్ అధ్యక్షులు నరసింహులు మాట్లాడుతూ, నేటి పోటీ పరీక్షల్లో విజయం సాధించాలంటే కష్టపడి చదవడంతో పాటు సరైన అధ్యయన ప్రణాళిక కూడా అవసరమన్నారు. యుటీఎఫ్ రూపొందించిన ఈ స్టడీ మెటీరియల్ అభ్యర్థులకు సమగ్ర మార్గదర్శిగా నిలుస్తుందని, ప్రతి టెట్ అభ్యర్థి దీనిని సద్వినియోగం చేసుకుని లక్ష్యాన్ని చేరుకోవాలని సూచించారు. యుటీఎఫ్ నాయకులు మాట్లాడుతూ, విద్యార్థులు, నిరుద్యోగ యువతకు నాణ్యమైన విద్యా సహాయాన్ని అందించడం సంస్థ ప్రధాన లక్ష్యమని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా టెట్ అభ్యర్థులకు ఉపయోగపడే విధంగా ఈ స్టడీ మెటీరియల్‌ను సిద్ధం చేశామని, పరీక్షలో అధిక మార్కులు సాధించేందుకు అవసరమైన ముఖ్యమైన అంశాలను ఇందులో పొందుపరిచామని వివరించారు. అభ్యర్థులు ప్రణాళికాబద్ధంగా చదివి ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యోగాలను సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యుటీఎఫ్ నాయకులు చెన్నకేశవులు, మహంతి, మారుతి, సురేష్, శీన, బాబా, గణేష్, ఓబులేసు, శంకర, రాము, ముత్యాలు, రమణ, హనుమంతప్ప తదితరులు పాల్గొన్నారు.

## రాజీ పడదగ్గ కేసుల పరిష్కారానికై కృషి చేయండి

### అనంతపురం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ సెక్రటరీ ఎం.రాజశేఖర్

ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం

అనంతపురం జిల్లా కోర్టు ప్రాంగణంలో గల న్యాయ సేవా సదన్ నందు అనంతపురం అర్బన్, రూరల్ పరిధిలో గల పోలీస్ స్టేషన్ల ఇన్స్పెక్టర్లు మరియు సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్, పోలీస్ వారితో




గురువారం అనంతపురం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ సెక్రటరీ ఎం.రాజశేఖర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జులై 11వ తారీఖున జరగనున్న జాతీయ లోక్ అదాలత్ నందు అనంతపురం అన్ని స్టేషన్ల పరిధిలోగల రాజీ పడదగ్గ కేసులను నిర్ధారించి వాటి వాటి పరిష్కారానికోసం శాయశక్తులా కృషి చేయాలన్నారు. మన అనంతపురం జిల్లాలో సంఖ్యాపరంగా ఎక్కువ కేసులు పరిష్కారం అయ్యేటట్టు కృషి చేయాలని హాజరైనటువంటి పోలీస్ అధికారులను జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి జడ్జి ఎం.రాజశేఖర్ కోరారు. ఈ సమావేశంలో అనంతపురం రూరల్ డిఎస్పి శ్రీనివాసులు మాట్లాడుతూ వారి వారి పరిధిలో గల స్టేషన్లో అర్హత కలిగిన కేసులను గుర్తించాలని వారి అధికారులను కోరుతూ కావలసినటువంటి చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ సమావేశంలో అనంతపురం వన్ టౌన్, టూ టౌన్, పోర్ట్ టౌన్, రూరల్, ట్రాఫిక్ బుక్కరాయసముద్రం ఇన్స్పెక్టర్లు, రాప్తాడు ఇటుకలపల్లి ఆత్మకూర్, గార్లదిన్నె, నార్పలకు చెందిన సబ్ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

## వికసిత భారత్ - 2047 కలను సాకరం చేసేందుకు మహిళలు భాగస్వామ్యం అత్యంత కీలకం

### - జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్

ప్రజాభూమి, అనకాపల్లి,

వికసిత భారత్ – 2047 కలను సాకరం చేసేందుకు మహిళలు భాగస్వామ్యం అత్యంత కీలకమని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ పేర్కొన్నారు. అనకాపల్లి మండలం అక్కిరెడ్డిపాలెం పంచాయితీలో గురువారం వికసిత భారత్––గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్ గ్రామీణ్ అమలు కార్యక్రమాన్ని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ భూమి పూజలు చేసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వికసిత భారత్ –2047 కలను సాకరం చేసేందుకు మహిళలు భాగస్వామ్యం అత్యంత కీలకం మని అన్నారు. గ్రామాభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు, ప్రజలకు అందుతున్న సేవలు, గ్రామీణాభివృద్ధి లక్ష్యాలుపై ప్రజలకు అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని అన్నారు. గ్రామాభివృద్ధిలో ప్రజలు భాగస్వామ్యం, ప్రభుత్వ పథకాలు సద్వినియోగం, సమగ్ర అభివృద్ధి దిశగా ప్రభుత్వం చేపడుతున్న చర్యలను వివరించారు. గ్రామీణ మహిళలు, యువత స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా స్వావలంబన సాధించాలని సూచించారు. రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్ (గ్రామీణ) పథకం పల్లెసీమలు ప్రగతికి గొప్పవరం అని, ప్రతి ఒక్కరూ అవగాహన చేసుకోవాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పథకాలు అవగాహన పెంచుకుని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకుని, ఆర్థికంగా బలోపేతం కావాలని పిలుపునిచ్చారు. వికసిత్ భారత్ – గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్ (గ్రామీణ) అనేది మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్థానంలో భారత ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త గ్రామీణ ఉపాధి, సంక్షేమ కార్యక్రమం అని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రతి అర్హత గల గ్రామీణ కుటుంబానికి సంవత్సరంలో 125 రోజులు వేతన ఉపాధికి చట్ట బద్ధమైన హామీని ఇస్తుందని అన్నారు. వ్యవసాయ పనులు సమయంలో ఇబ్బందులు కలగకుండా రాష్ట్ర ప్రభుత్వాలు ముందుస్తు ప్రకటన ద్వారా 60 రోజులు పాటు పనులను తాత్కాలికంగా నిలిపివేసే వెసులుబాటు ఉంటుందని అన్నారు.

# కార్పొరేట్,ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీని అరికట్టాలి - కాంగ్రెస్ హెచ్చరిక

## పేద విద్యార్థులకు విద్యాహక్కు చట్టాన్ని అమలు చేయాలి.. లేకుంటే ప్రజా ఉద్యమం తప్పదు

### కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ మూలంరెడ్డి ధ్రువ కుమార్ రెడ్డి

ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల నియోజకవర్గంలో కార్పొరేట్ తరహా విద్యాసంస్థలు విద్యను వ్యాపారంగా మార్చి తల్లిదండ్రులను తీవ్రంగా దోచుకుంటున్నాయని, ఈ పరిస్థితిపై సంబంధిత అధికారులు వెంటనే జోక్యం చేసుకోవాలని పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ (సమన్వయకర్త )మూలం రెడ్డి ధ్రువ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు. ఎల్‌కేజీ నుంచి ఇంటర్మీడియట్ వరకు ఒక విద్యార్థిని చదివించేందుకు లక్షల రూపాయలు ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల భవిష్యత్తును ఆసరాగా చేసుకుని కార్పొరేట్,ప్రైవేట్ విద్యాసంస్థలు అధిక



ఫీజులు వసూలు చేయడం, పాఠ్యపుస్తకాల పేరుతో భారీ లాభాలు ఆర్జించడం, అలాగే ఐఐటీ, జేఈఈ, నీట్ కోచింగ్ పేరుతో విద్యార్థులు, తల్లిదండ్రులను తీవ్ర ఆర్థిక భారం మోపడం దుర్మార్గమని అన్నారు. పేద మరియు బలహీన వర్గాల విద్యార్థులకు విద్యాహక్కు చట్టం ( రైట్ టు ఎడ్యుకేషన్ యాక్ట్ ) ప్రకారం కల్పించాల్సిన సౌకర్యాలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణ, పాఠ్యపుస్తకాల విక్రయాల్లో జరుగుతున్న దోపిడీపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ నేపథ్యంలో మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ ), జిల్లా విద్యాశాఖ అధికారి ( డిఇఓ ), పాఠశాల విద్య ప్రాంతీయ సంయుక్త సంచాలకులు (ఆర్జేడీ ) వెంటనే స్పందించి విద్యాసంస్థలపై సమగ్ర విచారణ చేపట్టి, అధిక ఫీజుల వసూళ్లను అరికట్టి, విద్యార్థులు మరియు తల్లిదండ్రులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు తక్షణ చర్యలు తీసుకోకపోతే కాంగ్రెస్ పార్టీ ప్రజలను సమీకరించి నియోజకవర్గ వ్యాప్తంగా భారీ ప్రజా ఉద్యమాన్ని చేపడుతుందని మూలం రెడ్డి ధ్రువ కుమార్ రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో కిసాన్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సింగం రామకృష్ణా రెడ్డి,నాయకులు సుబ్రమణ్యం, ఉత్తన్న, అమర్, బద్రీనాథ్ పాల్గొన్నారు.

# స్థానిక సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

## - టీడీపీ నాయకుడు గూండ్ల నాగేంద్రబాబు విజ్ఞప్తి



ప్రజాభూమి, సిద్ధవటం: మండలంలోని మాధవరం-1 గ్రామ పంచాయతీ పరిధిలోని బంగారుపేటకు చెందిన టీడీపీ నాయకుడు, రాజంపేట మాజీ రైతు విభాగం కోశాధికారి గూండ్ల నాగేంద్రబాబు గురువారం తన నివాసంలో మాట్లాడుతూ స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం, పార్టీ నాయకత్వం ప్రత్యేక దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో కొత్త పింఛన్ల కోసం అర్హులు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నప్పటికీ, సంబంధిత అధికారులకు ఇంకా స్పష్టమైన మార్గదర్శకాలు అందలేదని వారు చెబుతున్న పరిస్థితి ప్రజల్లో నిరాశకు దారితీస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ఫలాలు త్వరగా అందేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే గ్రామాల్లో వీధి దీపాలు, సిమెంట్ రోడ్లు వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధిపై కూడా మరింత దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ అంశాలపై ప్రజలు తమ వద్ద తరచూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారని, వారి సమస్యలకు త్వరితగతిన పరిష్కారం చూపితే ప్రభుత్వంపై ప్రజల్లో మరింత విశ్వాసం పెరుగుతుందని పేర్కొన్నారు. రాజంపేట నియోజకవర్గ స్థాయిలో అందరినీ సమన్వయం చేసుకుపోయి అసలైన టిడిపి నాయకులను గుర్తించే నాయకత్వాన్ని తీసుకు రావాలని అభ్యర్థించారు. స్థానిక స్థాయిలో ప్రజల అభిప్రాయాలు, అవసరాలను గుర్తించి సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తే అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతమవుతాయని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా కూడా ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వాలని పార్టీ పెద్దలకు, కూటమి నాయకత్వానికి నాగేంద్రబాబు విజ్ఞప్తి చేశారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా చర్యలు తీసుకుంటే ప్రభుత్వం, కూటమిపై ప్రజల్లో మరింత సానుకూల అభిప్రాయం ఏర్పడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# నిజాయితీకి ఘన సత్కారం

## రామాంజయ రెడ్డికి శాలువాతో సన్మానం

## పోగొట్టుకున్న బంగారం, నగదు బ్యాగ్‌ను యజమానులకు అప్పగింత

## మానవతా సంస్థ నూతన అధ్యక్షుడు కృష్ణారెడ్డికి అభినందనలు

ప్రజాభూమి, పులివెందుల



ఒక కుటుంబం పోగొట్టుకున్న బంగారం, నగదు ఉన్న బ్యాగ్‌ను నిజాయితీగా భద్రపరచి, యజమానులకు సురక్షితంగా అప్పగించిన రామాంజయ రెడ్డికి స్థానికంగా ఘన సన్మానం నిర్వహించారు. ఆయన చూపిన నిజాయితీ, సామాజిక బాధ్యతను కొనియాడుతూ పలువురు ప్రముఖులు శాలువా కప్పి సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యోగ గురువులు వెంకటరామిరెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తూగుట్ల మధుసూదన్ రెడ్డి,నాగరాజు, హెడ్ కానిస్టేబుల్ మల్లికార్జున రెడ్డి, మానవతా సంస్థ ప్రతినిధులు కృష్ణారెడ్డి, కొండారెడ్డి, కోతమిషన్ కృష్ణారెడ్డి తదితరులు, యోగ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, రామాంజనేయ రెడ్డి ప్రదర్శించిన నిజాయితీ, మానవతా విలువలు సమాజానికి ఆదర్శప్రాయమని కొనియాడారు. నేటి సమాజంలో ఇలాంటి వ్యక్తులు యువతకు స్ఫూర్తిగా నిలుస్తారని పేర్కొన్నారు. ఇదే కార్యక్రమంలో మానవతా సంస్థ నూతన అధ్యక్షుడిగా ఎంపికైన కృష్ణారెడ్డిని యోగ గురువు వెంకటరామిరెడ్డి,తూగట్ల మధు శాలువాతో సత్కరించి అభినందించారు. ఆయన నాయకత్వంలో మానవతా సంస్థ మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు మరింత చేరువ కావాలని ఆకాంక్షించారు.

# బాల్యవివాహాలు చేయడం చట్టరీత్యా నేరం

## -డిప్యూటీ డెమో ఆర్ ప్రసన్న లత

ప్రజాభూమి,పులివెందుల

బాల్యవివాహాలు చేయడం చట్ట రిత్యా నేరమని డిప్యూటీ డెమో ఆర్ ప్రసన్న లత అన్నారు. గురువారం పట్టణంలోని నగిరిగుట్టలోని ఎస్టి గర్ల్స్ హాస్టల్ ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా బేటీ బచావో -- బేటీ పడావో బాల్య వివాహాల నివారణ గురించి వారికి వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒక ఆడపిల్ల కేవలం ఒక కుటుంబానికి మాత్రమే కాదు, సమాజానికి, దేశానికి గొప్ప ఆస్తి అని ఆమె తెలిపారు.



ఆడపిల్ల లు చదువుకుంటే ఒక కుటుంబం అభివృద్ధి చెందుతుంది అన్నారు. ఒక మహిళ విద్యావంతురాలైతే ఆరోగ్యవంతమైన, అభివృద్ధి చెందిన సమాజం ఏర్పడుతుంది అని తెలిపారు. 18 సంవత్సరాలు నిండకముందు వివాహం చేయడం చట్టవిరుద్ధం అన్నారు. బాల్య వివాహం వల్ల మీ చదువు మధ్యలో ఆగిపోతుంది తెలిపారు. చిన్న వయస్సులో గర్భం దాల్చడం వల్ల తల్లి, బిడ్డ ఇద్దరి ఆరోగ్యానికి ప్రమాదం ఏర్పడుతుంది తెలిపారు. రక్తహీనత, పోషకాహార లోపం, ప్రసవ సమస్యలు వంటి అనేక ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది అని తెలిపారు.అందుకే ప్రతి అమ్మాయి తన చదువును పూర్తి చేసి, తన కాళ్లపై తాను నిలబడే స్థాయికి చేరుకోవాలి అన్నారు. డాక్టర్, ఇంజనీర్, టీచర్, నర్స్, సైంటిస్ట్, ఐఏఎస్ అధికారి లేదా మీకు నచ్చిన ఏ రంగంలోనైనా మీరు విజయాన్ని సాధించాలన్నారు. మీ కలలను ఎప్పుడూ చిన్నవిగా భావించకూడదు అని తెలిపారు. తల్లిదండ్రులు కుమారుడు, కుమార్తె అనే తేడా చూపకుండా ఇద్దరికీ సమాన విలువ ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ స్నేహ ప్రతుషా హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ యస్. లక్ష్మి, ఏ న్ య మ్ లు చిలకమ్మా, సునీత, ఆశా కార్యకర్త రామాంజులమ్మ పాల్గొన్నారు.

# శాశ్వత వసతులు, ఉపాధి కల్పనే విబిజీ రామ్ జీ లక్ష్యం

## - లైవ్ టెలికాస్ట్‌లో పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు

## - టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె



గ్రామీణ ప్రాంతాల్లో శాశ్వత మౌలిక వసతుల కల్పనతో పాటు ఉపాధి అవకాశాలను పెంచడమే విబిజీ రామ్ జీ పథకం ప్రధాన లక్ష్యమని టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి తెలిపారు. గురువారం తిరుపతి జిల్లా, రైల్వేకోడూరు మండలం ముక్కవారిపల్లి గ్రామంలో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ సంయుక్తంగా ఈ పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక ఎంపీడీవో కార్యాలయ సభాభవనంలో కార్యక్రమం లైవ్ టెలికాస్ట్‌ను ఏర్పాటు చేయగా అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధి హామీ కూలీలు, ప్రజలు వీక్షించారు. అనంతరం టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధితో పాటు సంక్షేమానికి సమ ప్రాధాన్యం ఇస్తూ వివిధ పారిశ్రామిక ప్రాజెక్టులు, గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తున్నారని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త సహకారంతో అమలవుతున్న విబిజీ రామ్ జీ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులు మెరుగుపడటంతో పాటు ఉపాధి అవకాశాలు విస్తరిస్తాయని తెలిపారు. ఉపాధి హామీ పనిదినాలను 125 రోజులకు పెంచడం కూలీలకు మరింత ప్రయోజనకరమని పేర్కొన్నారు. ఈ పథకం గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి దోహదపడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో డీడీఓ వెంకటసుబ్బయ్య, ఎంపీడీవో కుళాయమ్మ, డిప్యూటీ ఎంపీడీవో రమణయ్య, ఏపీఓ పార్వతి, ఏపీఎం వెంకటేశ్వరరావు, టిడిపి మండల ఉపాధ్యక్షుడు పసుపులేటి వీరభద్ర, పట్టణ అధ్యక్షుడు నామా వేమకుమార్, టౌన్ క్లస్టర్ ఇన్‌చార్జి మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# పులివెందుల శాంతిభద్రతలకు నిఘానేత్రాలతో పోలీస్ భరోసా

## 120 సీసీ కెమెరాలతో పులివెందులకు రక్షణ కవచం

## పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ను ప్రారంభించిన కర్నూల్ రేంజ్ డీఐజీ

ప్రజాభూమి, పులివెందుల



సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలను నియంత్రించ వచ్చు అని కర్నూల్ రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ పేర్కొన్నారు బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో ప్రజల భద్రత కోసం ఏర్పాటుచేసిన పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ను కర్నూల్ రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కడప జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్, పులివెందుల నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి, డీఎస్పీ మురళి నాయక్, మున్సిపల్ కమిషనర్ ముని కుమార్ లు హాజరయ్యారు. ప్రారంభోత్స వ అనంతరం వారు పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్ లో సీసీ కెమెరాలు వీక్షించారు. ముందుగా ప్రారంభత్సవానికి హాజరైన కర్నూల్ రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ ను జిల్లా ఎస్పీ నచికేట్ విశ్వనాథ్,డిఎస్పి మురళి నాయకులు పుష్పగుచ్చం అందించి ఆహ్వానించారు అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కోయ ప్రవీణ్ మాట్లాడుతూ పులివెందుల పట్టణంలోని రింగ్ రోడ్, మరిన్ని ప్రధాన రహదారులలో మున్సిపాలిటీనిధులు,అరటి వ్యాపారస్తులు, వైన్ షాప్ యజమానులు,మరికొందరు దాతల సహాయంతో 32 లక్షల వ్యయంతో 120 సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. సీసీ కెమెరాలు నేరాలను నియంత్రించేందుకు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ప్రజల శాంతిభద్రతలకు భరోసాతో పాటు నేరస్తులను త్వరగా పట్టుకోవడంలో పోలీసులకు ఎంతో సహాయపడతాయని ఆయన తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని పోలీస్ స్టేషన్లో డ్రోన్ కెమెరాల ఏర్పాటుచేసి కమాండ్ కంట్రోల్ ద్వారా నేరాలు జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి అదుపు చేయడం జరుగుతుందన్నారు. పట్టణంలో పనిచేయని ట్రాఫిక్ సిగ్నల్ ను మున్సిపల్ అధికారులతో చర్చించి మరమ్మత్తులు చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు అలాగే నూతనంగా నిర్మించిన లింగాల పోలీస్ స్టేషన్ను ప్రభుత్వ నిధులతో నిర్మించడం జరిగిందని త్వరలోనే ఇంచార్జ్ మంత్రితో ప్రారంభోత్సవం జరగనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్ర మంలో అర్బన్ సీఐ శ్రీరామ్,రూరల్ సీఐ శాంతి లాల్, ట్రాఫిక్ సిఐ ప్రసాద్ రావు, వేంపల్లి సీఐ నరసింహులు, ఎస్సైలు మధుసూదన్ రెడ్డి, తిమోతి, లింగాల ఎస్సై జగదీశ్వర్ రెడ్డి, సింహాద్రిపురం ఎస్ఐ నాయక్, వేముల ఎస్సై ప్రవీణ్, వేంపల్లి ఎస్సై తిరుపాల్ నాయక్, ఎస్ఐలు, హెడ్ కానిస్టేబుల్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

### ప్రజల శాంతిభద్రతలకు పూర్తి భరోసా : బీటెక్ రవి

పులివెందుల పట్టణంలోని ప్రధాన కోడలలో ఏర్పాటుచేసిన సీసీ కెమెరాలుతో ప్రజల శాంతి భద్రతలకు భరోసా కలుగుతుందని పులివెందుల నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి బీటెక్ రవి అన్నారు. ఇకనుంచి పులివెందుల ప్రశాంతంగా ఉండనుందని నేరాలకు పాల్పడే వారికి వెన్నులో వణుకు పుడుతుంది అన్నారు. పులివెందులలో సమర్థమైన పోలీస్ అధికారులతో ఇప్పటికే క్రైమ్ రేట్ గణనీయంగా తగ్గిందని, ప్రజలు ప్రశాంతంగా జీవించేలా అవసరమైన ప్రతి చర్యకు తాము కూడా సిద్ధంగా ఉన్నామన్నారు.

# శిరిడి సాయిబాబాకి విశేష పూజలు

**ప్రత్యేక అలంకారంలో సాయినాథుడు**
**ఆలయ అభివృద్ధికి సహకరించండి**
**ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య**

ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల పట్టణంలోని పార్నపల్లి రోడ్డు సమీపం లో మొట్టమొదటిగా కొలువైన శ్రీ శిరిడి సాయిబాబా ఆలయంలో గురువారం షిరిడి సాయిబాబా ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు. ఉదయాస్తమాన స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు మురళి స్వామి ఆధ్వ ర్యంలో సాయినాధునికి ఉదయం కాగడ హారతి, పంచామృతాభిషేకం, సహస్ర నామార్చన, అష్టోత్తర శతనామావళి, తదితర పూజా కార్యక్రమాల అనంతరం స్వామి వారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు . మధ్యాహ్నం 12 గంటలకు మధ్యాహ్నం హారతి సాయం కాలం 6 గంటలకు సంధ్య హారతి రాత్రి 9 గంటలకు శేజ హారతులు స్వామివారికి అర్పించారు. ఈ సం దర్భంగా ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య మాట్లా డుతూ ప్రతి గురువారం ఆలయంలో భక్తుల సహాయ సహకారాలతో అన్నదాన కార్యక్రమాలు విశేషంగా నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా ప్రతి గురువారం పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారికి మొక్కులు చెల్లించుకోవడం జరుగుతోందని తెలియజేశారు.



# డిప్యూటీ సీఎం కు ఘనస్వాగతం పలికిన అతికారి క్రిష్ణ



ప్రజాభూమి, సిద్దవటం: విబిజీ--రాంజీ గ్రామీణ పథకం ప్రారంభోత్సవం సందర్భంగా రైల్వేకోడూరు నియోజకవర్గంలోని ఓబులవారిపల్లె మండలం ముక్కవారిపల్లిలో నిర్వహించిన సభకు విచ్చేసిన జనసేన పార్టీ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్కు రాజంపేట పార్లమెంట్ జనసేన పార్టీ సమన్వయకర్త, సిద్దవటం మండలానికి చెందిన అతికారి కృష్ణ సభా ప్రాంగణంలో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన ఉప ముఖ్యమంత్రిని ఆప్యాయంగా పలకరించి, రాజంపేట పార్లమెంట్ జనసేన పార్టీ తరఫున శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అతికారి కృష్ణ మాట్లాడుతూ, "గ్రామీణాభివృద్ధి, ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు గ్రామాల రూపురేఖలను మార్చే దిశగా దోహదపడతాయి. జనసేన పార్టీ ప్రజా సేవే లక్ష్యంగా ప్రభుత్వంతో కలిసి అభివృద్ధి కార్యక్రమాలకు పూర్తి సహకారం అందిస్తుంది. పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు మరింత చేరువై సేవా కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలి" అని పేర్కొన్నారు.

# ఉపాధి హామీ పనిదినాలు 125కు పెంపు..

## - సిద్ధవటంలో కూలీల సంబరాలు



ప్రజాభూమి, సిద్ధవటం: గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పనిదినాలను 100 నుంచి 125 రోజులకు పెంచుతూ కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేయడంతో సిద్ధవటం మండలంలోని ఉపాధి కూలీలు హర్షం వ్యక్తం చేశారు. మండలంలోని 18 గ్రామాలకు చెందిన సుమారు 800 మంది కూలీలు స్వీట్లు పంచుకుని సంబరాలు నిర్వహించారు. కడప--చెన్నై జాతీయ రహదారిపై కనుమలోపల్లి సమీపంలో కందకాల పనులు చేస్తున్న కూలీలు మాట్లాడుతూ, పనిదినాల పెంపుతో తమ కుటుంబాలకు మరింత ఉపాధి భరోసా లభిస్తుందని తెలిపారు. అలాగే హార్టికల్చర్ పనుల ద్వారా రైతుల పొలాల్లో మొక్కలు నాటే అవకాశాలు కల్పించడం, కూలి రేట్లు పెంచడం పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఏపీవో నరసింహులు మాట్లాడుతూ, ఉపాధి హామీ పథకం ద్వారా రైతుల పండ్ల తోటల అభివృద్ధి పనులు చేపడతామని చెప్పారు. ప్రతి కూలీ పనికి వెళ్లే ముందు, పని ముగిసిన తర్వాత తప్పనిసరిగా మ్యాపింగ్ చేయించుకోవాలని సూచించారు. అలా చేస్తే కూలి మొత్తాలు నేరుగా ఖాతాల్లో జమ అవుతాయని, ఇకపై ప్రతి 15 రోజులకు ఒకసారి వేతనాలు చెల్లించే విధానం అమల్లో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ వేణు, ఫీల్డ్ అసిస్టెంట్లు పుల్లయ్య, కృష్ణవేణి, మేటీలు, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

# డెంగ్యూపై అపోహలు వీడాలి.. పరిశుభ్రతతోనే నివారణ



ప్రజాభూమి, సిద్ధవటం: డెంగ్యూ వ్యాధిపై అపోహలకు తావివ్వకుండా ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి, ఇళ్ల చుట్టూ నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని వైద్య సిబ్బంది సూచించారు. సిద్ధవటం ఎస్టీ కాలనీలో డెంగ్యూ మాసోత్సవాల సందర్భంగా దోమల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్త్ సూపర్వైజర్ మౌలాలి మాట్లాడుతూ, పి. కొత్తపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రంగలక్ష్మి ఆధ్వర్యంలో ప్రజలకు డెంగ్యూ నివారణ చర్యలపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ లక్ష్మీనరసమ్మ, హెల్త్ సూపర్వైజర్లు శారదాదేవి, మౌలాలి, హెల్త్ అసిస్టెంట్ వెంకటసుబ్బయ్య, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# నేడు జనసేన పార్టీ పదవుల దరఖాస్తుల నమోదు

**- కడప హరిత హోటల్‌లో ప్రత్యేక కార్యక్రమం**
**- పార్లమెంటు సమాచార సేకరణ కమిటీ సభ్యుడు దాసరి రవిశంకర్**

ప్రజాభూమి, వేంపల్లె



పులివెందుల నియోజకవర్గానికి చెందిన జనసేన పార్టీ నాయకులు, జనసైనికులు, వీర మహిళలు పార్టీ పదవుల కోసం దరఖాస్తులు నమోదు చేసుకునేందుకు నేడు శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కడప హరిత హోటల్‌లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కడప పార్లమెంట్ జనసేన పార్టీ నిర్మాణ సమాచార సేకరణ కమిటీ సభ్యుడు దాసరి రవిశంకర్ తెలిపారు. జనసేన పార్టీలో వివిధ పదవులకు ఆసక్తి ఉన్న నాయకులు, కార్యకర్తలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు. దరఖాస్తుతో పాటు జనసేన పార్టీ ఐడీ కార్డు జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, ఒక పాస్‌పోర్ట్ సైజు ఫొటో తప్పనిసరిగా జతపరచాలని సూచించారు. సంబంధిత వారందరూ నిర్ణీత సమయంలో హాజరై తమ దరఖాస్తులను నమోదు చేసుకోవాలని దాసరి రవిశంకర్ విజ్ఞప్తి చేశారు.

# ఆర్ఎంపీ వైద్యుల సమస్యలపై తులసిరెడ్డికి వినతి

## - ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ

ప్రజాభూమి, వేంపల్లె

గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న ఆర్ఎంపీ వైద్యుల సమస్యలను పరిష్కరించాలని గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ఏ. ఆంజనేయులు మాజీ రాజ్యసభ సభ్యుడు, ఏపీసీసీ మీడియా చైర్మన్ డా. తులసిరెడ్డిని కోరారు. గురువారం ఆ సంఘం సభ్యులతో కలిసి ఆయనకు వినతిపత్రం సమర్పించారు. గ్రామాల్లో అత్యవసర సమయాల్లోనూ పేద ప్రజలకు ప్రాథమిక వైద్య సేవలు అందిస్తున్నప్పటికీ పలు సమస్యలు ఎదుర్కొంటున్నామని తెలిపారు. ప్రభుత్వం ప్రాథమిక వైద్య శిక్షణ (బేసిక్ మెడికల్ ట్రైనింగ్) అందించి గుర్తింపు కార్డులు జారీ చేయాలని, కొత్త వైద్య నిబంధనల వల్ల జీవనోపాధికి ఇబ్బందులు తలెత్తకుండా తగిన ప్రత్యామ్నాయాలు కల్పించాలని కోరారు. వినతిపై స్పందించిన తులసిరెడ్డి సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి ఖలీలుల్లా, వర్కింగ్ ప్రెసిడెంట్ రంగయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ అమీర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు సుబ్రమణ్యం, పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ధ్రువకుమార్ రెడ్డి, నాయకులు అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 8

శుక్రవారం 03 జూలై 2026


## శానంభట్లలో 'వికసిత భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అజీవిక మిషన్' ప్రారంభం!

**– గ్రామీణ ఉపాధి హామీ పనిదినాలు125 రోజులకు పెంపు..**

ప్రజా భూమి ప్రతినిధి,చంద్రగిరి:



గ్రామీణ ప్రాంతాల ప్రజల ఆర్థిక ఎదుగుదల, ఉపాధి కల్పనే ధ్యేయంగా కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన "వికసిత భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అజీవిక మిషన్" పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గురువారం చంద్రగిరి మండలం, శానంభట్ల గ్రామపంచాయతీ పరిధిలో ఘనంగా ప్రారంభించారు. దేశవ్యాప్తంగా ఇవాల్టి నుంచే అమల్లోకి వచ్చిన ఈ నూతన మిషన్ ద్వారా గ్రామీణ పేదలకు మెరుగైన ఉపాధి కల్పించనున్నారు. ఈ సందర్భంగా అధికారులు మరియు స్థానిక నాయకులు మాట్లాడుతూ.. గతంలో ఉన్న ఉపాధి హామీ పనిదినాలను మరింత పెంచి, గ్రామీణ కుటుంబాలకు మెరుగైన ఆర్థిక భరోసా కల్పించడమే ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశమన్నారు. ఈ నూతన మిషన్ ద్వారా పనిదినాలను ఏకంగా 125 రోజులకు పెంచి అందిస్తున్నట్లు వెల్లడించారు. కేంద్ర, రాష్ట్ర కూటమి ప్రభుత్వాలు గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి, కూలీల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నాయని, ఈ 125 రోజుల ఉపాధి హామీ పథకాన్ని కూలీలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శానంభట్లలో జరిగిన ఈ ప్రారంభ కార్యక్రమంలో ఉపాధి హామీ ఏపీఓ భార్గవి, టెక్నికల్ అసిస్టెంట్ రవి, ఫీల్డ్ అసిస్టెంట్ సిరిగల రవి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, యూనిట్ ఇన్‌చార్జ్ తులసేశ్వర రెడ్డి, మరియు గ్రామ కమిటీ అధ్యక్షుడు దేవేంద్ర రెడ్డి, భారతీయ జనతా పార్టీ నాయకులు వెంకటముని, స్థానిక గ్రామస్తులు పాపిరెడ్డి, ఈశ్వర్ రెడ్డిలతో పాటు పెద్ద సంఖ్యలో ఉపాధి హామీ కూలీలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ని మర్యాదపూర్వకంగా కలిసిన కొట్టేసాయి ప్రసాద్

ప్రజా భూమి ప్రతినిధి :రేణిగుంట



రైల్వే కోడూరు సభకు హాజరయ్యేందుకు తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయానికి విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు, జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్ ని శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం చైర్మన్, జనసేన పార్టీ తిరుపతి జిల్లా కార్యదర్శి కొట్టే సాయి ప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే శ్రీకాళహస్తి దేవస్థానాన్ని ప్రథమ స్థానంలో నిలిపినందుకు కొట్టే సాయి ప్రసాద్ ని అభినందిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా, దేవస్థానం అభివృద్ధితో పాటు జనసేన పార్టీని కూడా శ్రీకాళహస్తి నియోజకవర్గంలో మరింత బలోపేతం చేసి, పార్టీ నిర్మాణానికి కృషి చెయ్యాలని సూచించడం జరిగింది.

## శ్రీకృష్ణాలయం నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే డా.నెలవల విజయశ్రీ



ప్రజా భూమి ప్రతినిధి నాయుడుపేట

నాయుడుపేట పట్టణంలోని అగ్రహారపేట సమీపంలో సుమారు 2.5 కోట్ల రూపాయల వ్యయంతో నాయుడుపేట యాదవ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన శ్రీకృష్ణ ఆలయం నిర్మాణానికి గురువారం ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా యాదవ సంక్షేమ సంఘం నాయ కులు ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ పార్థసారథి దంపతుల తోపాటు మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం అమృత సరళ దంపతులకు,నాయుడుపేట ఏఎంసీ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్,పట్టణ టిడిపి అధ్యక్షులు షేక్ రఫీ లకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. నాయుడుపేట పట్టణంలో ఆధ్యాత్మిక వికాసాన్ని పెంపొందించడంలో భాగంగా యాదవ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో భారీ పెట్టుబడితో శ్రీకృష్ణ ఆలయం నిర్మించడం సంతోషదాయకం అన్నారు. శ్రీకృష్ణ పరమాత్మని దయతో వీలైనంత త్వరగా ఆలయాన్ని పూర్తి చేసి భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో యాదవ సంక్షేమ సంఘం నాయకులు భారతాల సాయిరామ్ కిషోర్,పెళ్లకూరు మండల టిడిపి అధ్యక్షులు సంచి కృష్ణయ్య,శ్రీ పోలేరమ్మ ఆలయ కమిటీ చైర్మన్ నానాబాల సుబ్బారావు,మాజీ ఏఎంసీ చైర్మన్ ఒట్టూరు కిషోర్ యాదవ్,తెలుగుదేశం పార్టీ నాయకులు పోట్లపూడి రాజేష్, అవధానం సుధీర్,మాధవరెడ్డి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## నాగభూషణం కర్మక్రియలకు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి హాజరు..!

ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి :

చంద్రగిరి మండలం పనపాకం పంచాయతీ ఇర్విశెట్టివారిపల్లెకు చెందిన పాలకూరు నాగభూషణం కర్మ క్రియలకు రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి హాజరయ్యారు. పనపాకం గ్రామ పంచాయతిలో ఎలక్ట్రీషియషన్ గా గత 20 సంవత్సరాలు నుంచి పనిచేస్తున్న ఆయన ఇటీవల పంచాయతి వీధి లైట్లు అమర్చుతుండగా విద్యుత్ షాక్‌తో మరణించారు. ఆ విషయం స్థానిక వైఎస్సార్ సిపి నాయకుల ద్వారా తెలుసుకుని గురు వారం జరిగిన నాగ భూషణం దశ దిన కర్మ క్రియలకు హర్షిత్ రెడ్డి హాజరై చిత్రపటానికి ఘన నివాళి అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ కుటుంబానికి అండగా ఉంటామని హామి ఇచ్చారు. అనంతరం కర్మక్రియలు జరుగుతున్న చోటికి వెళ్లి అందరని పలకరించారు. నివాళి అర్పించిన వారిలో వైస్ ఎంపీపీ వెంకటరత్నం, కుప్పిరెడ్డి భాస్కర్ రెడ్డి, పానేటి చెంగల్రాయులు, వరలక్ష్మి, సీహెచ్ రెడ్డెప్ప,అమాస నాగేశ్వరరావు, సంగాపు అజయ్ కుమార్, పాలకూరు గురుస్వామి, అమాస భాస్కర్, సుభాసని, అమాస పవన్ లతో పాటు స్థానికులు వున్నారు.



## ఆంధ్రప్రదేశ్ వేదికగా అమలులోకి వచ్చిన వీబీ జీ రాం జీ

**తొలి కార్యక్రమంగా ఫారం పాండ్ కి శంకుస్థాపన చేసిన కేంద్ర గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్**

**-ప్రత్యేక ఆకర్షణగా డ్రెయిన్ నమూనా ప్రదర్శన**

ప్రజా భూమి ప్రతినిధి, తిరుపతి

వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్ గ్రామీణ్ చట్టం ఆంధ్రప్రదేశ్ వేదికగా జాతీయ స్థాయిలో అమలులోకి వచ్చింది. తిరుపతి జిల్లా, రైల్వే కోడూరు నియోజకవర్గం పరిధిలోని ముక్కావారిపల్లెలో కేంద్ర గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గౌరవ ఉప ముఖ్య మంత్రి, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా ఫారం పాండ్ కు శంకుస్థాపన చేసి ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. వీబీ జీ రాం జీ చట్టంలో గ్రామీణాభివృద్ధి, గ్రామీణ ప్రజల అభివృద్ధితోపాటు రైతుల కోసం ప్రత్యేక కార్యాచరణ ఉంటుందని తెలిసేలా ఈ పంట కుంట తవ్వకం పనులకు శ్రీకారం చుట్టారు.

**పంచాయతీపాలనలో ఆంధ్రప్రదేశ్ అద్భుత విజయాలు**

అనంతరం వీబీ జీ రాం జీ పథకం కింద కలప ఉత్పత్తి చేసే టేకు, మద్ది, వేప, యూకలిప్టస్ తదితర 10 రకాల మొక్కలను శివరాజ్ సింగ్ చౌహాన్ , చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ , ఇతర కేంద్ర, రాష్ట్ర మంత్రుల చేతుల మీదుగా నాటారు. పచ్చదనం పెంపుతో పర్యావరణ పరిరక్షణతోపాటు పంచాయతీల ఆదాయం పెంచేందుకు పవన్ కళ్యాణ్ రూపొందించిన ప్రత్యేక కార్యాచరణలో కలప ఉత్పత్తి, వుడ్ బ్యాంకుల ఏర్పాటుకు ప్రాధాన్యత ఇస్తున్నారు. అందుకు సంబంధించిన వివరాలను కేంద్ర మంత్రివర్యులకు తెలియజేశారు. అనంతరం సభా ప్రాంగణానికి సమీపంలో ఏర్పాటు చేసిన మ్యాజిక్ డ్రెయిన్ నమూనాను చూపించి ఆ కాన్సెప్ట్



ను శివరాజ్ సింగ్ చౌహాన్ కి వివరించారు. మురుగునీటి నిర్వహణలో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం తీసుకువచ్చిన వినూత్న ఆవిష్కరణ అయిన ఈ మ్యాజిక్ డ్రెయిన్ మొత్తం మూడు లేయర్లలో నిర్మాణాన్ని ప్రదర్శించారు. మ్యాజిక్ డ్రెయిన్లలో ఎర్త్ వర్క్, మొదటి లేయర్ లో 30 సెంటీమీటర్ల మందంతో వేసిన 100 ఎంఎం కంకర, రెండో లేయర్ లో వేసిన 40 ఎంఎం కంకర, మూడో లేయర్ లో వేసిన 20 ఎంఎం కంకరతో నింపనున్నట్లు తెలిపారు. మ్యాజిక్ డ్రెయిన్ పని తీరుని వివరించారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో సాధించిన విజయాల సమాహారంతో ఏర్పాటు చేసిన ఫోటో గ్యాలరీని తిలకించారు. మోడల్ పంచాయతీలు, జీరో లిక్విడ్ డిశ్చార్జ్ పంచాయతీలు, జియో ట్యాగింగ్ వంటి పారదర్శక విధానాలతో సాధించిన ప్రగతిని అతిధులంతా వీక్షించారు. అనంతరం వేదిక మీద ఏర్పాటు చేసిన వీబీ జీ రాంజీ శిలాఫలకాన్ని శివరాజ్ సింగ్ చౌహాన్ ఆవిష్కరించారు. లబ్దిదారులైన ఉపాధి శ్రామికులకు వీబీ జీ రాం జీ కార్డులు పంపిణీ చేశారు. అనంతరం పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా ఓపీఈడీ బుక్ లెట్ ను ఆవిష్కరించారు. పోర్టల్ ను శ్రీ శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి కమలేష్ పాశ్వాన్ , సమాచార ప్రసార, గ్రామీణాభివృద్ధి శాఖల సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ రాష్ట్ర మంత్రులు సత్యకుమార్ యాదవ్ అనగాని సత్యప్రసాద్ రైల్వే కోడూరు శాసన సభ్యులు అరవ శ్రీధర్ , కేంద్ర గ్రామీణాభివృద్ధిశాఖ కార్యదర్శి రోహిత్ కన్సాల్ , పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే , పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ కృష్ణ తేజ పలువురు ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## గోవింద నామస్మరణతో వైభవంగా రథోత్సవం

**భక్తి పారవశ్యంలో అప్పలాయగుంట మాడవీధులు -భక్తిశ్రద్ధలతో రథాన్ని లాగి స్వామివారి కృపకు పాత్రులైన భక్తులు**

ప్రజా భూమి ప్రతినిధి వడమాల పేట

తిరుమల తిరుపతి దేవస్థానం అనుబంధ ఆలయమైన అప్పలాయగుంటలో జరుగుతున్న శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం ఉదయం జరిగిన రథోత్సవం భక్తి పారవశ్యంతో, వేదఘోషలు, మంగళవాయిద్యాలు, గోవింద నామసంకీర్తనల మధ్య అత్యంత వైభవంగా జరిగింది. ఉదయం 8 గంటలకు స్వామివారు రథారోహణం చేయగా, ఉదయం 8.45 గంటల నుండి 10.15 గంటల వరకు నాలుగు మాడవీధుల్లో దివ్య విహారం చేస్తూ వేలాది మంది భక్తులకు అభయప్రద దర్శనం ఇచ్చారు. భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో రథాన్ని లాగి స్వామివారి అనుగ్రహానికి పాత్రులయ్యారు. భజనలు, కోలాటాలు, మంగళవాయిద్యాలతో



ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక వాతావరణంతో మార్మోగాయి.



**రథోత్సవ తాత్పర్యం**

రథోత్సవం ఆత్మతత్వాన్ని బోధించే మహోన్నత ఆధ్యాత్మిక సందేశాన్ని అందిస్తుంది. ఆత్మ రథికుడు, శరీరం రథం, బుద్ధి సారథి, మనస్సు పగ్గం, ఇంద్రియాలు గుర్రాలు, విషయాలు వీధులుగా భావించే ఈ ఉపమానం ద్వారా ఆత్మ--అనాత్మ వివేకాన్ని గ్రహించే అవకాశం కలుగుతుందని ఆగమ శాస్త్రాలు వివరిస్తాయి.

**వేడుకగా స్నపన తిరుమంజనం**

రథోత్సవం అనంతరం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 12.15 గంటల వరకు శ్రీ స్వామి, అమ్మవార్లకు పాలు, పెరుగు, తేనె, చందనం, పసుపు, కొబ్బరి నీటితో శాస్త్రోక్తంగా స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో హరింద్రనాథ్, ఎస్ఈ నరసింహమూర్తి, ఏఈవో దేవరాజులు, డిప్యూటీ ఈఈ రామ్మూర్తి, సూపరింటెండెంట్ శ్రీవాణి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ వేణుగోపాల్, ఏఈ సురేష్‌రెడ్డి తదితర అధికారులు, అర్చకులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## పీఎండీఎస్ క్షేత్రాలను సందర్శించిన వ్యవసాయ శాఖ స్పెషల్ సీఎస్ బీ. రాజశేఖర్..!

ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:

తిరుపతి జిల్లా, చంద్రగిరి మండలం, చిన్నరామాపురం గ్రామంలో ప్రకృతి వ్యవసాయంలో భాగంగా ఏర్పాటు చేసిన ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్ క్షేత్రాలను వ్యవసాయ శాఖ స్పెషల్ సీఎస్ బీ. రాజశేఖర్ సందర్శించారు. ఈ సందర్భంగా పెల్లెటైజేషన్ చేసిన పి ఎం డి ఎస్ విత్తనాలతో పి వేసిన ఫీల్డ్ మరియు పెల్లెటైజేషన్ చేయని పఫీల్డ్ పరిశీలించి, పంట ఎదుగుదల, మొలక శాతం, పంట అభివృద్ధిని పోల్చి పరిశీలించారు. అనంతరం పిఎండిఎస్ పెల్లెటైజేషన్ విధానాన్ని అమలు చేస్తున్న రైతు చంద్రబాబు నాయుడు తో ప్రత్యేకంగా మాట్లాడి, ఈ విధానం వల్ల కలుగుతున్న ప్రయోజనాల గురించి తెలుసుకున్నారు. రైతు మాట్లాడుతూ, ద్వారా పండించిన పశుగ్రాసాన్ని పశువులకు అందించడం వల్ల పాల ఉత్పత్తి క్రమంగా పెరగడంతో పాటు పాల నాణ్యత





కూడా మెరుగుపడిందని తెలిపారు. ముఖ్యంగా పాలలో ఫ్యాట్ శాతం పెరగడం వల్ల పాల సేకరణ కేంద్రం ఇతర రైతుల పాలతో పోలిస్తే లీటరుకు రూ.2 నుంచి రూ.3 వరకు అదనపు ధర చెల్లిస్తున్నట్లు వివరించారు. అదేవిధంగా, తాను పండిస్తున్న పశుగ్రాసాన్ని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) గోశాలకు కిలోకు రూ.2 చొప్పున విక్రయిస్తున్నట్లు తెలిపారు. ఒక్క సీజన్‌లో సుమారు 10 నుంచి 12 టన్నుల పశుగ్రాసాన్ని విక్రయించడం ద్వారా దాదాపు రూ.25 వేల వరకు అదనపు ఆదాయం పొందుతున్నట్లు రైతు వెల్లడించారు. దీంతో విధానం రైతులకు పశు గ్రాస భద్రతతో పాటు అదనపు ఆదాయ వనరును కూడా కల్పిస్తోందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్పెషల్ సీఎస్ బీ. రాజశేఖర్ పశు సంవర్ధక శాఖ అధికారులతో కూడా ద్వారా ఉత్పత్తి అవుతున్న పశుగ్రాసం, దాని ప్రయోజనాలు మరియు రైతులకు కలిగే లాభాలపై చర్చించారు. అనంతరం పెల్లెటైజేషన్ చేసిన విత్తనాలను పొలంలో వెదజల్లుతూ మాట్లాడుతూ, ప్రకృతి వ్యవసాయాన్ని మరింత బలోపేతం చేయడానికి ప్రతి రైతు పెల్లెటైజేషన్ విధానాన్ని అనుసరించాలని పిలుపునిచ్చారు. ఈ విధానం ద్వారా నేల ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు జీవవైవిధ్యం, పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతుందని, పశుగ్రాస ఉత్పత్తి, పాడి పరిశ్రమ అభివృద్ధి మరియు రైతుల ఆదాయ పెరుగుదలకు ఒక సమర్థవంతమైన విధానమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు అధికారి ఏ షణ్ముగం , ఏడిఏ భవానిశంకర్, వి ఏ ఎస్ వంశీ మరియు పట్టాభి రెడ్డి, మాస్టర్ ట్రైనర్ శ్రీదేవి ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## చంద్రగిరిలో అక్రమ మైనింగ్ పై డిప్యూటీ సీఎం పవన్ కు దేవర మనోహర్ ఫిర్యాదు..!

ప్రజా భూమి ప్రతినిధి,చంద్రగిరి:

చంద్రగిరి నియోజకవర్గ పరిధిలోని చంద్రగిరి, రామచంద్రపురం, చిన్నగొట్టిగల్లు, తిరుపతి రూరల్ మండలాల్లో జరుగుతున్న అక్రమ మైనింగ్, గ్రావెల్ తవ్వకాలు, అనుమతులేని క్వారీ నిర్వాహణ, అక్రమ ఇసుక రవాణాపై జనసేన పార్టీ నియోజక వర్గ ఇంచార్జి దేవర మనోహర ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కు ఫిర్యాదు చేశారు. ఈ అక్రమ తవ్వకాల వల్ల ప్రభుత్వ సహజ సంపద దోపిడీకి గురికావడమే కాకుండా, కొండలు, గుట్టలు, అటవీ ప్రాంతాలు, భూగర్భ జల వనరులు తీవ్రంగా నష్టపోతున్నాయని వినతిలో పేర్కొన్నారు. భారీ యంత్రాలతో గుట్టలను తొలగించడం వల్ల వర్షపు నీరు నిల్వ ఉండే సహజ సామర్థ్యం తగ్గిపోయి, భూగర్భ జలమట్టాలు క్షీణించి భవిష్యత్ తరాలకు పర్యావరణ సంక్షోభం ఏర్పడే ప్రమాదం ఉందని తెలిపారు. మరింత ఆందోళనకరమైన విషయమేమిటంటే, అక్రమంగా తవ్వకాలు జరిగిన ప్రాంతాలలో కొంతమంది వ్యక్తులు ఆక్రమణలు చేసి, అనధికారిక లేఅవుట్లు రూపొందించి ప్రజలను మోసం చేస్తూ విక్రయిస్తున్నారు. అటవీ ప్రాంతాలకు సమీపంలో నివాసాలు ఏర్పడటంతో వన్యప్రాణుల సహజ సంచార మార్గాలు దెబ్బతిని, ఏనుగులు, ఇతర జంతువులు జనావాసాల్లోకి ప్రవేశించే సంఘటనలు నిరంతరం పెరుగుతున్నాయి. వీటివల్ల జరుగుతున్న పంట, ఆస్తి నష్టాలకు ప్రజలు



ప్రభుత్వం నుండి పరిహారాన్ని కోరడం వల్ల ప్రభుత్వంపై అదనపు ఆర్థిక భారం పడుతోందని దేవర మనోహర వివరించారు. ఈ నేపథ్యంలో చంద్రగిరి నియోజకవర్గంలో జరుగుతున్న అక్రమ మైనింగ్ కార్యకలాపాలపై తక్షణమే ప్రత్యేక విచారణ జరిపి, వాటిని పూర్తిగా నిలిపివేయాలని అటవీ, పర్యావరణ శాఖ మంత్రి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను ఆయన వినతి పత్రం ద్వారా కోరారు. అక్రమ తవ్వకాలకు గురైన ప్రాంతాలను డ్రోన్ సర్వేలు, జిఐఎస్ మ్యాపింగ్, శాటిలైట్ చిత్రాలు,ఏ1ఆధారిత పర్యవేక్షణ వ్యవస్థల ద్వారా గుర్తించి శాశ్వత నిఘాలో ఉంచాలన్నారు. "హరిత ఆంధ్రప్రదేశ్" లక్ష్యంతో దెబ్బతిన్న భూభాగాలలో సీడ్ బాల్స్ చల్లడం, మొక్కలు నాటడం, విస్తృత స్థాయి అటవీకరణ కార్యక్రమాలు చేపట్టి పర్యావరణాన్ని, భూగర్భ జలాలను కాపాడాలని ఈ సందర్భంగా ఆయన విజ్ఞప్తి చేశారు.

## జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో పిఎం శ్రీ పథకం అమలుపై ఆర్ జె డి శామ్యూల్ తనిఖీ..!

ప్రజాభూమి ప్రతినిధి, చంద్రగిరి:



చంద్రగిరి పట్టణంలోని శ్రీ పద్మావతి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల లో పీఎం శ్రీ పథకం అమలుపై ఆర్‌జేడీ కె. శామ్యూల్ క్షేత్రస్థాయిలో తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ విద్యా విధానం (ఎన్ ఈ పి--2020) ప్రకారం పీఎం శ్రీ



పాఠ శాలల్లో అమలు చేస్తున్న 21 పారామీ టర్లను పరిశీలించారు. ముఖ్యంగా డిజిటల్ మౌలిక వసతులు, విద్యా నాణ్యత, గ్రంథా లయం మరి యు ప్రయోగశాలలు, విద్యా ర్థుల సంక్షేమం, పరిశుభ్రత, క్రీడా సదుపాయాలు, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు, ఉపాధ్యాయుల సామర్థ్యాభివృద్ధి, పాఠశాల పరిపాలన తదితర అంశాల అమలును సమీక్షించి, పథకం లక్ష్యాలకు అనుగుణంగా నాణ్యమైన విద్యను అందించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆర్‌జేడీ సూచించారు. ఈ తనిఖీలో ఎవెంఓ చంద్రశేఖర్ నాయుడు,ఎఎంఓ వి. మనోహర్, ఎంఈఓ --1 లలిత కుమారి, ఎంఈఓ--2 భాస్కర్ బాబు, ప్రధానోపాధ్యాయులు వెంకటరమణ రెడ్డి మరియు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రేణిగుంట విమానాశ్రయంలో శివరాజ్ సింగ్ చౌహాన్ కు ఘన స్వాగతం లభించింది.

ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట:

తిరుపతి జిల్లా పర్యటన లో భాగంగా గురువారం రేణిగుంట అంతర్జాతీయ విమానాశ్రయం చేరుకున్న కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కు ఘన స్వాగతం లభించింది. రైల్వే కోడూరు నియోజకవర్గం లోని ఓబులవారిపల్లె, ముక్కా వారి పల్లెలో వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ గార్ అండ్ ఆజీవికా మిషన్-గ్రామీణ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరయ్యేందుకు రోడ్డు మార్గాన బయలుదేరి వెళ్లారు. విమానాశ్రయంలో ఆయనకు స్వాగతం పలికిన, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్,జిల్లా బిజెపి అధ్యక్షుడు సామంచి శ్రీనివాసులు, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ప్రసాద్ రావు, రాస్ చైర్మన్ డా. వెంకటరత్నం,అడిషనల్వి ఎస్పీ శ్రీలత,శ్రీకాళహస్తి ఆర్డిఓ భాను ప్రకాష్ రెడ్డి ఉన్నారు.



# వైభవంగా సామూహిక సీమంతం కార్యక్రమం

- ఘనంగా శ్రీ శనీశ్వర స్వామి ఆలయ ఐదవ వార్షికోత్సవం
- భగవంతుడు కైనా ప్రతి జీవి కైనా తల్లి గర్భాలయమే దేవాలయం
- ఉంగరాల సుబ్రహ్మణ్యం శర్మ దంపతులు





ప్రజా భూమి ప్రతినిధి, రామచంద్రపురం

రామచంద్రాపురం మండలం రాయలచెరువు పంచాయితీ చాయాపురంలో వెలిసి ఉన్న శ్రీ శనీశ్వర స్వామి వారి ఆలయ ఐదవ వార్షికోత్సవాలు మూడు రోజులు పాటు ఘనంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా గురువారం రెండవ రోజు స్వామి వారి ఆలయ ఆవరణలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న శ్రీ మహా మండలేశ్వర స్వామి ప్రాంగణంలో స్వామి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో దాదాపు 65 మంది గర్భిణీ స్త్రీ మాతృమూర్తులకు సామూహిక సీమంతం కార్యక్రమం ఆగమశాస్త్రోక్తంగా వైభవంగా నిర్వహించారు. ప్రతి ఒక్క గర్భిణీ స్త్రీ కి ముత్తైదువులు పసుపు చందనం కుంకుమ పెట్టి చీర జాకెట్టు తాంబూలం పండ్లు స్వీట్లు ఆరోగ్యకరమైన డ్రై ఫ్రూట్స్ అందజేశారు. పండితులచే వేద ఆశీర్వాదం చేసి నిత్య సుమంగళి అక్షింతలతో ఆశీర్వచనాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మాధికారి దంపతులు మాట్లాడుతూ కర్మ ఫల దాత శ్రీ శనీశ్వర స్వామి ఆలయ ఐదవ వార్షికోత్సవంలో భాగంగా, శ్రీ మహా మండలేశ్వర స్వామి ఆలయ నిర్మాణంలో భాగంగా పవిత్ర స్థలమైన ఈ పుణ్యక్షేత్రంలో లోకాలకు ఆదిమూలమైన పరాశక్తి రూపాలైన గర్భిణీ స్త్రీమూర్తులకు ఆగమశాస్త్రోక్తంగా సీమంతం కార్యక్రమం నిర్వహించడం స్వామివారి కృపతోనే ఇంత వైభవంగా నిర్వహించామని, ముఖ్యంగా లోకాలనేలే దేవుడికైనా ప్రతి మానవజీవుడికి తల్లి గర్భాలయం మహాదేవాలయమని తెలియజేశారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా పిల్లలకు జన్మనిచ్చి స్వామి వారి ఆలయ ఆరవ వార్షికోత్సవములో నామకరణం మహోత్సవం జరగాలని ఆ భగవంతున్ని ప్రార్థించారు. ఇంతటి ముహూర్తర కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి, కుప్పం బాదూరు ప్రాథమిక వైద్యశాల వైద్యులు వైద్య సిబ్బంది ఆశా వర్కర్లకు స్వామివారి ఆశీస్సులు అందించారు. కార్యక్రమం విజయవంతంగా చేయడానికి తోడ్పడిన దామోదర్ రెడ్డి హిమాచల్ రెడ్డి, దేవరాజులు రెడ్డి లను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులందరికీ విందు భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు , మాజీ సర్పంచ్ మేకల మాధవి తిరుమలరెడ్డి దంపతులు, మాజీ సర్పంచ్ మురగయ్య, గ్రామస్తులు రామయ్య , ఆలయ అర్చకులు, మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గోపీ ముదిరాజ్ ప్రాణత్యాగం వెలకట్టలేనిది

**-డా.యం.ఉమేష్ రావు,రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి**



ప్రజాభూమి ప్రతినిధిం శ్రీకాళహస్తి

గత వైసిపి పాలకుల ఆగడాలను, అకృత్యాలను భరించలేక,వారి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు ఎదురొడ్డి పోరాడి,వైసిపి నాయకుల కక్షపూరితంగా చేసిన దౌర్జన్యానికి బలైన తొట్టంబేడు మండల తెలుగుదేశం పార్టీ బిసి విభాగం నాయకుడు గోపీ ముదిరాజ్ ప్రాణత్యాగం వెలకట్టలేనిది అని తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు కొనియాడారు. స్వర్గీయ మేలుపాకు గోపీ ముదిరాజ్ తెలుగుదేశం పార్టీకి సేవలను స్మరించుకుంటూ, కుటుంబ పెద్దను కోల్పోయిన బాధిత గోపీ కుటుంబానికి తెలుగుదేశం పార్టీ ఎప్పటికీ అండగా ఉండాలని, బుధవారం శ్రీకాళహస్తి నియోజకవర్గ క్యాడర్ మీటింగ్ అనంతరం లోకేష్ ని కలిసి విన్నవించడం జరిగింది. శ్రీకాళహస్తి పట్టణానికి కూతవేటు దూరంలో ఉన్న తొట్టంబేడు మండల కేంద్రం అయిన తొట్టంబేడు గ్రామంలో ఉన్నటువంటి ప్రభుత్వ సంపదను గాని, ఇటు ప్రైవేటు ఆస్తులను గాని దౌర్జన్యంగా కబ్జా చేస్తున్న నాటి వైసిపి నాయకుల దురాగతాలను ఎదిరించిన పాపానికి, వైసిపి వారి చేతిలో మే 29 వ తేదీ, 2020 వ సంవత్సరంలో అత్యంత అమానుషంగా హత్య గావించబడ్డ తొట్టంబేడు మండల తెలుగుదేశం పార్టీ బిసి విభాగం నాయకుడు మేలుపాకు గోపీ ముదిరాజ్ కుటుంబాన్ని ఆదుకోవడానికి తెలుగుదేశం పార్టీ తరఫున తగిన చర్యలు తీసుకునేలా చూడమని విన్నవిస్తూ నిన్నటి రోజు తెలుగుదేశం పార్టీ,జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ కి మరియు శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి కి వినతి పత్రాన్ని సమర్పించారు. వైసిపి అధినేత జగన్ రెడ్డి... తన తాత నుండి వారసత్వంగా తెచ్చుకున్న రాజారెడ్డి రాజ్యాంగాన్ని ఆధారంగా చేసుకొని నాటి ప్రభుత్వం సాగించిన ఆటవిక పాలనకు వ్యతిరేకంగా, అంబేద్కర్ రాజ్యాంగ పాలన కోసం జరిపిన ధర్మ పోరాటానికి ముందుండి నాయకత్వం వహించి, మాన, ప్రాణ మరియు ఆస్తులను కోల్పోయిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త లలో అధికశాతం బిసి బిడ్డలే ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తొట్టంబేడు గ్రామం కేంద్రంగా చేసుకొని నాటి వైసిపి నాయకులు సాగించిన భూ దోపిడీని అరికట్టడానికి చర్యలు తీసుకోమని ఎన్డీయే కూటమి నాయకులు పలుమార్లు అధికారులను కలిసి విన్నవించినా ప్రయోజనం లేకపోగా,అధికార యంత్రాంగం పరోక్షంగా కబ్జారాయుళ్ళకు మద్దతుగా నిలవడంతో స్వర్గీయ గోపీ ముదిరాజ్ లాంటి వారు చేసిన ప్రాణ త్యాగాలకు విలువ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. వైసిపి నాయకులు రాష్ట్ర వ్యాప్తంగా చేసిన కబ్జాలకు,దోపిడీకి,చట్టవ్యతిరేక కార్యకలాపాలకు వ్యతిరేకంగా పోరాడి, వైసిపికి చెందిన సైకోల చేతిలో ప్రాణాలొదిలిన త్యాగధనుల పోరాటాలు నిష్ఫలం కాకుండా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వన్నెకుల క్షత్రియ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి,బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, తంగేళ్ళ పాలెం పిఏసియస్ ఛైర్మన్ బీమాల భాస్కర్ ముదిరాజ్,శ్రీకాళహస్తి పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్,తొట్టంబేడు మండల ప్రధాన కార్యదర్శి చిల్లకూరు మణి,నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, తొట్టంబేడు మండల తెలుగు యువత అధ్యక్షుడు బీమాల చందు, సీనియర్ నాయకులు బీమాల వెంకటేశ్వర్లు, గురుమూర్తి,మేలుపాకు మునిప్రసాద్, మునిరత్నం, దామోదరం,వెంకటయ్య, బీమాల చలపతి, సాయి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## వీబీ జీ రామ్ జీ పథకాన్ని రద్దు చేయాలి: సీపీఎం డిమాండ్




ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి

వీబీ జీ రామ్ జీ పథకాన్ని రద్దు చేసి, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యథాతథంగా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ గురువారం తిలక్ రోడ్డులోని పాత మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వద్ద సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు టి. సుబ్రమణ్యం, ఎస్. జయచంద్ర, సీనియర్ నాయకుడు జి. బాలసుబ్రమణ్యం, నగర కార్యదర్శి వర్గ సభ్యురాలు పి. బుజ్జి మాట్లాడుతూ, 2005లో అమలులోకి వచ్చిన ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని కోరారు. వీబీ జీ రామ్ జీ పథకం రాష్ట్రాలపై అదనపు ఆర్థిక భారం మోపుతుందని, పాత పథకంలో కేంద్రం 90 శాతం, రాష్ట్రాలు 10 శాతం నిధులు భరించగా, కొత్త విధానంలో కేంద్రం 60 శాతం, రాష్ట్రాలు 40 శాతం భరించేలా మార్పులు చేశారని విమర్శించారు. దీంతో ఇప్పటికే అప్పుల్లో ఉన్న రాష్ట్రాలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయని పేర్కొన్నారు. గ్రామీణ పేదలకు ఉపాధి కల్పించే లక్ష్యంతో ఉన్న ఉపాధి హామీ పథకాన్ని బలహీనపరచడం వల్ల వలసలు పెరిగే ప్రమాదం ఉందన్నారు. ప్రస్తుతం అమలులో ఉన్న ఉపాధి కూలీల రెండు యాప్‌లను రద్దు చేసి, పాత మస్టర్ విధానాన్ని పునరుద్ధరించాలని, రోజుకు రూ.600 కూలి, ఏడాదికి 150 రోజుల ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే పట్టణాల్లో కూడా ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయాలని కోరారు. వడదెబ్బతో మృతి చెందిన ఉపాధి కూలీల కుటుంబాలకు రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని కూడా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా నాయకులు ఆర్. లక్ష్మి, పి. సాయి లక్ష్మి, పి. చిన్న, పి. రమేష్, ఏ. రాధాకృష్ణ, ఎం. జయంతి, జి. వాసు, మురళి, తిమ్మప్ప, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ న్యాయవాదులకు రూ. 10వేల

### స్టైఫండ్ ఇవ్వడంలో ప్రభుత్వం విఫలం



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి

కూటమి ప్రభుత్వం ప్రజా గళం పేరుతో 2024 ఎన్నికల ముందు ఉమ్మడి మేనిఫెస్టో 2024 లో నూతనంగా నమోదైన అర్హులైన న్యాయవాదులకు నెలకు పదివేల రూపాయలు చొప్పున ఉపకార వేతనం ఇస్తామని హామీ ఇచ్చారని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు దాటిన జూనియర్ న్యాయవాదులకు పై మొత్తం ఇవ్వడంలో ఘోరంగా విఫలమయ్యారని వైఎస్ఆర్సిపి తిరుపతి జిల్లా లీగల్ సెల్ మాజీ అధ్యక్షులు టి ముని బాలసుబ్రమణ్యం (దొరబాబు) గురువారం తప్పుపట్టారు.వైయస్ జగన్ ప్రభుత్వం గతంలో అర్హులైన జూనియర్ న్యాయవాదులకు నెలకు 5000 రూపాయలు ఉపకార వేతనం ఇచ్చిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం తమ ఉమ్మడి ఎన్నికల మేనిఫెస్టోలోని పై అంశాన్ని అమలు చేయడంలో విఫలమవ్వడం ఈ ప్రభుత్వం జూనియర్ న్యాయాధుల పట్ల చూపుతున్న ఉదాసీన వైఖరికి అద్దం పడుతోందని దొరబాబు ఎద్దేవా చేశారు. దీంతో జూనియర్ న్యాయవాదులు వృత్తిలో నీలదొక్కుకోలేక పోతున్నారని దొరబాబు ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి పార్టీలు ఇచ్చిన పై హామీని ప్రభుత్వం వెంటనే అమలుచేసి అర్హులైన న్యాయవాదులకు నెలకు రూ.10 వేల ఉపకారవేతనం వెంటనే ఇచ్చేందుకు తగిన ఆదేశాలు జారీ చేయాల్సిందిగా దొరబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## నారా లోకేష్‌తో కలిసి శ్రీవారిని దర్శించుకున్న టీటీడీ బోర్డు సభ్యురాలు డాక్టర్ పనబాక లక్ష్మి



ప్రజా భూమి ప్రతినిధి తిరుమల

కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామివారిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌తో కలిసి తిరుపతి పార్లమెంట్ అధ్యక్షురాలు, టీటీడీ పాలక మండలి సభ్యురాలు డాక్టర్ పనబాక లక్ష్మి గురువారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ మర్యాదల ప్రకారం అధికారులు స్వాగతం పలికిన అనంతరం స్వామివారి దర్శనం చేసుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. వేదపండితులు వేదాశీర్వచనం అందించగా, ఆలయ అధికారులు శ్రీవారి చిత్రపటం, తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరూ సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో ఉండాలని, రైతులు, యువత, మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మరింత ప్రగతి పథంలో ముందుకు సాగాలని శ్రీ వెంకటేశ్వర స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. దర్శనానంతరం భక్తులతో కొద్దిసేపు మమేకమై వారి అభివాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

## రీసర్వే పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించాలి

### ఎల్.బి.ఎస్.ఎన్.ఏ.ఏ. ఫ్యాకల్టీ మెంబెర్ స్నేహసిస్ మెహ్రా.

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి

నక్ష లో భాగంగా తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలో జరుగుతున్న రీసర్వేను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించాలని లాల్ బహదూర్ శాస్త్రి జాతీయ పరిపాలనా అకాడమీ అధ్యాపక సభ్యులు స్నేహాసిస్ మిశ్రా పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు, రీసర్వే సిబ్బందికి సూచించారు. నక్షా' కార్యక్రమం కింద నిర్వహిస్తున్న క్షేత్రస్థాయి అధ్యయనంలో భాగంగా గురువారం తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో నక్ష రీసర్వే కార్యక్రమాలు, శిక్షణా విధానాలు తదితర అంశాలపై సమావేశం నిర్వహించారు. నగరపాలక సంస్థ కమిషనర్ శారదా దేవి నేతృత్వంలో జరుగుతున్న నక్ష కార్యక్రమాల గూర్చి అధికారులు వివరించారు. డిజిటల్ సర్వే కార్యకలాపాలు మెరుగు పరుచుకోవాలని తెలిపారు. ఆస్తులకు సంబంధించిన సర్వే మరింత పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు. క్షేత్రస్థాయి సిబ్బందికి అందించిన శిక్షణ తో మెరుగైన్నా ఫలితాలను సాధించాలని తెలిపారు. మెరుగైన సేవలందించేందుకు అవసరమైన శిక్షణను ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ సమావేశంలో డిసిపీ దేవి కుమారి, రెవెన్యూ ఆఫీసర్ సేతు మాధవ్, ఏసీపీ లు పార్వతి ప్రియ, మూర్తి, సర్వేయర్లు కోటేశ్వరరావు, గురువారెడ్డి, మేనేజర్ హాసీమ్, స్వర్ణ వార్డు కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు



## నగరి శ్రీ దేశమ్మ దేవస్థాన ఈవోగా మునికృష్ణమూర్తి బాధ్యతల స్వీకరణ



ప్రజా భూమి ప్రతినిధి నగరి

నగరి శ్రీ దేశమ్మ దేవస్థానం కార్యనిర్వహణ అధికారిగా మునికృష్ణమూర్తి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా దేవస్థానం పాలక మండలి సభ్యుడు ఎం. మదన్ కుమార్ ఆయనకు స్వాగతం పలికి, పుష్పగుచ్ఛం అందించి సాలువాతో ఘనంగా సత్కరించారు. బాధ్యతలు స్వీకరించడానికి ముందు మునికృష్ణమూర్తి శ్రీ దేశమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణాన్ని పరిశీలిస్తూ జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఆలయంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులతో పాటు పెండింగ్‌లో ఉన్న పనుల వివరాలను మదన్ కుమార్ ఈవోకు వివరించారు. వాటిని శాసనసభ్యుడు భాను ప్రకాష్ దృష్టికి తీసుకెళ్లి, ఆయన సహకారంతో పెండింగ్ పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటానని మునికృష్ణమూర్తి తెలిపారు.

## శ్రీకాళహస్తిలో మాఫియా అరాచకాలు..

**కూటమి ప్రభుత్వంపై మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి తీవ్ర ఆగ్రహం!**





ప్రజాభూమి ప్రతినిధి శ్రీ కాళహస్తి

శ్రీకాళహస్తి నియోజకవర్గంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని, ఇసుక, మట్టి మాఫియా అక్రమ రవాణా వల్లే వరుసగా ప్రాణాలు పోతున్నాయని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వైఎస్సార్సీపీ రాష్ట్ర నేత, మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. విద్యాశాఖ మంత్రి లోకేష్ నియోజకవర్గ పర్యటనలో ఉండగానే.. ఇసుక ట్రాక్టర్ అపసవ్యంగా నడపడం వల్ల ఒక ప్రభుత్వ ప్రధానోపాధ్యాయుడు ప్రాణాలు కోల్పోవడం అత్యంత విచారకరమన్నారు. బాధిత కుటుంబాన్ని కనీసం పరామర్శించకపోవడం మంత్రి బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని మండిపడ్డారు.

## ఎమ్మెల్యే పులివర్తి నాని అసభ్యకర వ్యాఖ్యలపై వైసిపి నాయకులు ఫిర్యాదు





ప్రజా భూమి ప్రతినిధి, రామచంద్రపురం

తిరుపతి రూరల్ మండలం అవిలాల పరిధిలో సంబంధించిన భూవివాదాల కారణంగా కాంగ్రెస్ నాయకుడు ఐరాల లోకేష్ మరియు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని సంభాషణలలో చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని అనుచిత వ్యాఖ్యలు చేసిన ఆడియో లీక్ అవడంతో రామచంద్రపురం మండల వైసీపీ నాయకులు మండల అధ్యక్షుడు ఎద్దుల చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం రామచంద్రపురం పోలీస్ స్టేషన్లో ఎమ్మెల్యే పులివర్తి నాని పై ఫిర్యాదు చేశారు. తమ నాయకుడు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పై వారి కుటుంబం పై అసభ్యకరమైన వ్యాఖ్యలు ఖండిస్తూ న్యాయం అందరికీ సమానమని చట్టపరంగా చర్యలు తీసుకోవాలని రామచంద్రపురం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## ఓటరు జాబితా పకడ్బందీగా ఉండాలి.. ప్రజల భాగస్వామ్యమే కీలకం

### ప్రత్యేక సవరణ కార్యక్రమంలో బీఎల్ఓ--బీఎల్ఏ సమావేశానికి హాజరైన బీజేపీ నేత పుష్పరెడ్డి




ప్రజా భూమి ప్రతినిధి -తిరుపతి రూరల్

ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటరు జాబితా వెన్నెముక వంటిదని, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల్సిన అవసరం ఉందని బీజేపీ మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు ఎం. పుష్పరెడ్డి పేర్కొన్నారు. తిరుచానూరులో గురువారం నిర్వహించిన ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా జరిగిన బీఎల్ఓ--బీఎల్ఏ సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారులతో కలిసి ప్రత్యేక సవరణ ప్రక్రియ, కొత్త ఓటర్ల నమోదు, చిరునామా మార్పులు, పేర్ల సవరణ, అభ్యంతరాల పరిష్కారం తదితర అంశాలపై సమగ్రంగా చర్చించారు. ఓటరు జాబితా పారదర్శకంగా, తప్పులు లేకుండా రూపొందేలా ప్రతి బీఎల్ఓ సమర్థవంతంగా పనిచేయాలని, ప్రజలు కూడా తమ వివరాలను తప్పనిసరిగా, పరిశీలించి అవసరమైన సవరణలు చేసుకోవాలని ఆమె సూచించారు. అర్హులైన ప్రతీ ఒక్కరూ,ఓటరుగా నమోదవ్వడం ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేస్తుందని పేర్కొంటూ, ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పుష్పరెడ్డి విజ్ఞప్తి చేశారు.

## శ్రీవారి సేవలో గ్రూప్ సూపర్‌వైజర్ల పాత్ర కీలకం

### -టీటీడీ అదనపు ఈవో సి.హెచ్. వెంకయ్య చౌదరి

ప్రజా భూమి ప్రతినిధి తిరుమల

టీటీడీ నిర్వహిస్తున్న శ్రీవారి సేవలో గ్రూప్ సూపర్‌వైజర్ల పాత్ర అత్యంత కీలకమని టీటీడీ అదనపు ఈవో సి.హెచ్. వెంకయ్య చౌదరి అన్నారు. తిరుమల సేవా సదన్--2లో గురువారం ప్రారంభమైన శ్రీవారి సేవ గ్రూప్ సూపర్‌వైజర్ల రెండో విడత శిక్షణా కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2000 సంవత్సరంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హయాంలో టీటీడీ శ్రీవారి సేవ కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. ప్రస్తుతం శ్రీవారి సేవకులకు వారి ప్రాంతాల్లోనే శిక్షణ అందించేందుకు గ్రూప్ సూపర్‌వైజర్లకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. తొలి విడతలో 1,400 మందికి శిక్షణ ఇవ్వగా, రెండో విడతలో 2,600 మందికి శిక్షణ అందిస్తున్నట్లు చెప్పారు. ఈ శిక్షణ కోసం ఐఐఎం--అహ్మదాబాద్ సహకారంతో ఆధ్యాత్మికతతో పాటు నిర్వహణ నైపుణ్యాలను పెంపొందించేలా ప్రత్యేక శిక్షణా మెటీరియల్ రూపొందించినట్లు తెలిపారు. ఆ మెటీరియల్‌ను పూర్తిగా అవగాహన చేసుకుని శ్రీవారి సేవకులను సమర్థవంతంగా నడిపించాలని సూచించారు. శ్రీవారి సేవకులు తమ బాధ్యతలను అర్థం చేసుకుని సహనం, అంకితభావంతో భక్తులకు సేవలందించాలని అన్నారు. ఈ శిక్షణ ద్వారా టీటీడీ వ్యవస్థపై పూర్తి అవగాహన పెంచుకుని, భక్తులకు సరైన సమాచారం అందించడంలో కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీవారి సేవ విభాగాధిపతి డాక్టర్ టి. రవి, శిక్షకులు డాక్టర్ ఎస్.ఎల్.ఎన్.టి. శ్రీనివాస్, డాక్టర్ శరత్ కుమార్, పొలమడ రమేష్ బాబు, శ్రీవారి సేవ సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 10

శుక్రవారం 03 జూలై 2026


## రోడ్డు మరమ్మతులు ఎప్పుడు..? గుంతల కారణంగా మరో ప్రమాదం

ప్రజా భూమి ప్రతినిధి
బుచ్చినాయుడు కండ్రిగ



తిరుపతి జిల్లా బి.ఎన్. కండ్రిగ మండలంలోని కళ్లివెట్టు హరిజనవాడకు చెందిన వెంకటేష్ (వంట మాస్టర్) గురువారం ఉదయం 11:30 గంటల సమయంలో రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. వరదయ్యపాలెం మండలం కదూరు చెక్‌పోస్ట్ సమీపంలోని శ్రీకాళహస్తి తడ ప్రధాన రహదారిపై తన మోటారు సైకిల్ తో తడకు వెళుతున్న సమయంలో రోడ్డుపై ఏర్పడిన ప్రమాదకర గుంతలను తప్పించబోయి ఆయన నడుపుతున్న మోటార్‌సైకిల్ అదుపుతప్పి కిందపడింది. ఈ ప్రమాదంలో వెంకటేష్ తలకు తీవ్ర గాయాలు కావడంతో రక్తస్రావం జరిగింది ప్రమాదాన్ని గమనించిన అటుగా వెళ్తున్న వాహనదారులు వెంటనే స్పందించి 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. అనంతరం గాయపడిన వెంకటేష్‌ను చికిత్స నిమిత్తం సమీప ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి గురైన వెంకటేష్ ఆరోగ్య పరిస్థితిపై పూర్తి వివరాలు ఇంకా తెలియరాలేదు. కాగా, శ్రీకాళహస్తి–తడ ప్రధాన రహదారిపై అనేక చోట్ల గుంతలు ఏర్పడి వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయని, వెంటనే రహదారి మరమ్మతులు చేపట్టి ప్రమాదాలను నివారించాలని స్థానికులు, వాహనదారులు సంబంధిత అధికారులను కోరుతున్నారు

## మహిళల సురక్షిత ఆరోగ్యం, పరుశుభ్రత అవగాహన ప్రచార పోస్టర్ల విడుదల



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి
సఖీ హబ్ సహకారం తో మహిళల ఆరోగ్యం మరియు పరిశుభ్రత అవగాహన కొరకు ముద్రించిన పోస్టర్లను తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ గురువారం విడుదల చేశారు. మహిళల కోసం ఇలాంటి ప్రత్యేక మైన కార్యక్రమాలను అన్ని మండలాల్లో చేయడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమం లో సఖీ హబ్ తిరుపతి జిల్లా కోఆర్డినేటర్ టి.పార్వతి, మునిసిపల్ కార్పొరేషన్ శానిటరీ సూపర్వైజర్ చెంచయ్య, మరియు హెల్పింగ్ హాండ్స్ సొసైటీ కార్యదర్శి దొరస్వామి, మండల కోఆర్డినేటర్స్ పాల్గొన్నారు.

## రేణిగుంట విమానాశ్రయంకు చేరుకున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి ఘన స్వాగతం

ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట



తిరుపతి జిల్లా పర్యటన నిమిత్తం నేటి గురువారం ఉదయం రేణిగుంట విమానాశ్రయంకు చేరుకున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారికి ఘన స్వాగతం లభించింది. తిరుపతి, రైల్వే కోడూరు ఎమ్మెల్యే లు ఆరని శ్రీనివాసులు, అరవ శ్రీధర్, హ్యాండ్ క్రాఫ్ట్ ఛైర్మెన్ పసుపులేటి హరిప్రసాద్, శ్రీకాళహస్తి టెంపుల్ చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్, అడిషనల్ ఎస్పీ శ్రీలత, శ్రీకాళహస్తి ఆర్డిఓ భాను ప్రకాష్ రెడ్డి, తదితరులు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ గారికి స్వాగతం పలికిన వారిలో ఉన్నారు. అనంతరం రైల్వే కోడూరు నియోజకవర్గ, ఓబులవారిపల్లె, ముక్కావారి పల్లె లో వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్–గ్రామీణ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి బయలుదేరి వెళ్లారు.

## వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అజీవికా మిషన్ కార్యక్రమం ప్రారంభం

### గ్రామీణ ఉపాధి, జీవనోపాధి అవకాశాలపై అవగాహన

ప్రజాభూమి ప్రతినిధి,
బి.ఎన్. కండ్రిగ



కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అజీవికా మిషన్ గ్రామీణ కార్యక్రమాన్ని గురువారం బి.ఎన్. కండ్రిగ మండలంలో టెలికాస్ట్ ద్వారా వీక్షించారు. ఈ సందర్భంగా మండలంలోని కంపాలెం గ్రామ పంచాయతీలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించి గ్రామ ప్రజలు, మహిళా సంఘాల సభ్యులు, అధికారులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాల కల్పన, స్వయం ఉపాధి ప్రోత్సాహం, మహిళల ఆర్థిక సాధికారత, జీవనోపాధి మెరుగుదల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పలు పథకాల గురించి వివరించారు. అలాగే గ్రామీణ యువత, మహిళలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ప్రతినిధులు, సచివాలయ సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు, గ్రామస్తులు పాల్గొని టెలికాస్ట్‌ను వీక్షించారు. ప్రభుత్వం అందిస్తున్న ఉపాధి, జీవనోపాధి అవకాశాలపై అవగాహన పెంపొందించుకోవాలని అధికారులు సూచించారు.

## రాష్ట్రమంత్రి నారా లోకేష్‌తో వరదయ్యపాలెం బిజెపి మండల అధ్యక్షులు ఢిల్లీ ప్రకాష్

ప్రజా భూమి ప్రతినిధి శ్రీ సిటీ



శ్రీ సిటీ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ శంకుస్థాపన కార్యక్రమమునకు విచ్చేసిన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను హేలీప్యాడ్ వద్ద కలిసి న వరదయ్య పాలెం బిజెపి మండల అధ్యక్షులు ఢిల్లీ ప్రకాష్ .ఈ సందర్భంగా మండల బీజేపీ అధ్యక్షులు ఢిల్లీ ప్రకాష్ వరదయ్య పాలెం కూటమి పార్టీ నామినేటెడ్ పదవులు బీజేపీ పార్టీ కి కేటాయించాలని, అదేవిధంగా గోవర్ధన పురం రోడ్డు , జడ్పీ హైస్కూల్ కు కాంపౌండ్ వాల్ నిర్మించాలని, అస్తవ్యస్తంగా ఉన్న రోడ్లు వేసి ప్రజా రవాణా సజావుగా సాగునట్లుగా చేయాలని , మంత్రి నారా లోకేష్ కి అర్జీ రూపంలో వినతి తెలియజేశారు.

## టిడిపి క్యాడర్ మీటింగ్ లో మంత్రి లోకేష్ తో ఎన్ ఆర్ ఐ జహీర్ అహ్మద్




ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో మానవ వనరుల అభివృద్ధి, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, కమ్యూనికేషన్స్ శాఖల మంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తో తెలుగుదేశం కార్యకర్తలు సమావేశంలో శ్రీకాళహస్తికి చెందిన ఎన్ ఆర్ ఐ జహీర్ అహ్మద్ కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు మంత్రి లోకేష్ ను కలిసే అవకాశం కల్పించిన శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## వీబీ జీ రామ్ జీ పథకం పేదలకు ఆర్థిక భద్రత కల్పిస్తుంది -: చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు



ప్రజా భూమి ప్రతినిధి చిత్తూరు
మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం స్థానంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వికసిత్ భారత్ -- గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్ (గ్రామీణ్) (వీబీ జీ రామ్ జీ) పథకం గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేదలు, కూలీలకు ఆర్థిక భద్రత కల్పించడంతో పాటు గ్రామీణాభివృద్ధికి దోహదపడుతుందని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు తెలిపారు. పేద ప్రజలకు ఉపాధి, సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన 125 రోజుల వీబీ జీ రామ్ జీ పథకాన్ని గురువారం జీడీ నెల్లూరు నియోజకవర్గంలోని ఎస్.ఆర్.పురం మండలం క్షీరసముద్రం పంచాయతీ పరిధిలోని క్షీరసముద్రం గ్రామంలో ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా క్షీరసముద్రం గ్రామంలో చెరువు కట్ట నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. అలాగే జీఎంఆర్ పురం కాజ్‌వే నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. పనులకు సంబంధించిన నిధుల అంచనా వివరాలను సిద్ధం చేసి తనకు సమర్పించాలని అధికార యంత్రాంగానికి సూచించారు. ఉపాధి హామీ పనులు ప్రజలకు సక్రమంగా అందుతున్నాయా అనే విషయాన్ని స్థానికులతో నేరుగా మాట్లాడి తెలుసుకున్నారు. పనుల విషయంలో ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకుంటానని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. అనంతరం మాట్లాడుతూ, కేంద్ర–రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఈ పథకానికి సాధారణ రాష్ట్రాల్లో 60:40 నిష్పత్తిలో నిధులు విడుదల చేస్తున్నాయని తెలిపారు. పారదర్శకత కోసం డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ -- స్పర్శ్ విధానం ద్వారా కూలీల వేతనాలు నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ అవుతాయని చెప్పారు. వ్యవసాయ సీజన్‌కు అనుగుణంగా విత్తనాల విత్తకం, పంట కోత సమయంలో కూలీల కొరత రాకుండా పనులు లేని కాలాన్ని దృష్టిలో పెట్టుకుని కార్యాచరణ రూపొందించామని పేర్కొన్నారు. గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధి, నీటి భద్రత, జీవనోపాధి వనరుల పెంపు, శాశ్వత ఆస్తుల సృష్టి ద్వారా గ్రామీణాభివృద్ధికి ఈ పథకం ఉపయోగపడుతుందని చెప్పారు. గ్రామీణ ప్రజలంతా ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీడీ రవికుమార్, ఎంపీడీవో వనజ, మండల పార్టీ అధ్యక్షుడు గంధమనేని జయశంకర్ నాయుడు, మాజీ జిల్లా కార్యదర్శి గంధమనేని రాజశేఖర్ నాయుడు, ఆరిమాని గంగమ్మ ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ గుండాల జలేంద్రనాయుడు, మండల సింగిల్ విండో అధ్యక్షుడు నిరంజన్ రెడ్డి, గంగమ్మ ఆలయ వైస్ చైర్మన్ వెంకటరామయ్య, కూటమి నాయకులు రామకృష్ణ యాదవ్, మాధవరెడ్డి రవి నాయుడు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.


## ముఖ్యమంత్రి కుప్పం పర్యటనకు పోలీసుల విస్తృత భద్రతా ఏర్పాట్లు

### కాన్వాయ్ ట్రయల్ రన్ నిర్వహించిన ఎస్పీ తుషార్ డూడి



ప్రజా భూమి ప్రతినిధి చిత్తూరు
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జూలై 3 నుంచి 5 వరకు కుప్పం పర్యటనలో భాగంగా చేపట్టనున్న అభివృద్ధి కార్యక్రమాలు, శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు, బహిరంగ సభలు, ప్రజల నుంచి వినతిపత్రాల స్వీకరణ కార్యక్రమాలకు సంబంధించి భద్రతా ఏర్పాట్లను చిత్తూరు జిల్లా పోలీసులు ముమ్మరం చేశారు. ఈ నేపథ్యంలో గురువారం ద్రావిడ విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ నుంచి ముఖ్యమంత్రి కాన్వాయ్ ప్రయాణించే మార్గంలో కాన్వాయ్ ట్రయల్ రన్ నిర్వహించారు. జిల్లా ఎస్పీ తుషార్ డూడి స్వయంగా పర్యవేక్షిస్తూ విధుల్లో పాల్గొనే పోలీసు అధికారులు, సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. కాన్వాయ్‌లో పాల్గొనే ప్రతి విభాగం సిబ్బంది తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని, కాన్వాయ్ కదలికలో ఎలాంటి పొరపాటుకు తావు లేకుండా అత్యంత అప్రమత్తంగా, పరస్పర సమన్వయంతో విధులు నిర్వర్తించాలని సూచించారు. పైలట్ వాహనం, ఎస్కార్ట్ వాహనాలు, రోప్ పార్టీ, డ్రైవర్లు, ఇతర సిబ్బంది నిర్ణీత వేగంతో, వాహనాల మధ్య తగిన దూరం పాటిస్తూ ప్రయాణించాలని ఆదేశించారు. అనూహ్య పరిస్థితులు ఎదురైతే వెంటనే వాకీటాకీ ద్వారా సంబంధిత అధికారులకు సమాచారం అందించి తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. ముఖ్యమంత్రి మార్గమధ్యంలో లేదా కార్యక్రమ స్థలంలో ఎక్కడైనా వాహనం నిలిపిన సందర్భంలో రోప్ పార్టీ వెంటనే అప్రమత్తమై భద్రతా వలయాన్ని ఏర్పాటు చేయాలని, ప్రజలను క్రమబద్ధంగా నియంత్రించాలని ఆదేశించారు. అలాగే పైలట్ వాహనం ముందుగానే మార్గాన్ని పరిశీలించి ఎలాంటి అవరోధాలు లేదా ప్రమాదకర పరిస్థితులు కనిపించినా వెంటనే కాన్వాయ్‌కు సమాచారం అందించాలని సూచించారు. మూడు రోజుల ముఖ్యమంత్రి పర్యటన ముగిసే వరకు విధుల్లో ఉన్న ప్రతి అధికారి, సిబ్బంది పూర్తి అప్రమత్తతతో వ్యవహరించాలని, తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించి ఎలాంటి భద్రతా లోపాలకు అవకాశం ఇవ్వకుండా పర్యటనను విజయవంతం చేయాలని డూడి ఆదేశించారు.

## ఎమ్మెల్యే పులివర్తి నాని పేరు చెప్పుకొని భూకబ్జాలకు పాల్పడుతున్న చిట్టి రాయల్ అక్రమాలను అడ్డుకోవాలి: పునబాక వాలముని



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి రూరల్
చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని పేరు చెప్పుకొని తిరుపతి రూరల్ మండలంలో ప్రభుత్వ భూములను ఆక్రమిస్తూ అక్రమాలకు పాల్పడుతున్న టీడీపీ నాయకుడు చిట్టి రాయల్‌పై తక్షణమే విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తిరుపతి జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు పునబాక వాలముని డిమాండ్ చేశారు. గురువారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, తిరుపతి రూరల్ మండలం లింగేశ్వర నగర్‌కు చెందిన చిట్టి రాయల్ ప్రభుత్వ భూముల కబ్జాలనే పనిగా పెట్టుకుని అనేక అక్రమాలకు పాల్పడుతున్నాడని ఆరోపించారు. కొద్ది రోజుల క్రితం సాయినగర్ పంచాయతీలో ప్రభుత్వ భూమిని ఆక్రమించి రూ.35 లక్షలకు విక్రయించాడని తెలిపారు. తాజాగా అవిలాల గ్రామ లెక్క దాఖలాలోని లింగేశ్వర నగర్ పంచాయతీ, ఎంకే నాయుడు కాలనీ సమీపంలోని సర్వే నంబర్లు 147/1, 147/2లో ఉన్న సుమారు 200 అంకణాల కాలువ పరంబోకు భూమిని ఆక్రమించాడని ఆరోపించారు. ఈ అక్రమాలను ప్రశ్నించిన వారిని తాను ఎమ్మెల్యే పులివర్తి నాని ముఖ్య అనుచరుడినని, తనను ఎవరూ ఏమీ చేయలేరంటూ బెదిరింపులకు పాల్పడుతున్నాడని పేర్కొన్నారు. ఈ భూమికి సంబంధించి ఎస్సీ వర్గానికి చెందిన ప్రమోద్ అనే యువకుడి పేరుతో తప్పుడు రికార్డులు సృష్టించి, అతని వద్ద నుంచి కొనుగోలు చేసినట్లు ప్రచారం చేస్తూ ప్రజలను మభ్యపెడుతున్నాడని ఆరోపించారు. చిట్టి రాయల్‌కు తిరుపతి రూరల్ రెవెన్యూ అధికారులు కూడా సహకరిస్తున్నారని, ప్రభుత్వ భూముల వివరాలు అందించి తప్పుడు రికార్డులు సృష్టించేందుకు సహాయం చేస్తున్నారని విమర్శించారు. అక్రమంగా ఆక్రమించిన భూములకు సంబంధించిన వ్యవహారాల్లో భారీ మొత్తంలో మామూళ్లు కూడా చేతులు మారుతున్నట్లు సమాచారం ఉందన్నారు. ఈ అంశాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి డీవీఎంసీ సమావేశంలో తీసుకెళ్లినా ఇప్పటి వరకు అధికారులు స్పందించి ప్రభుత్వ భూములను రక్షించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలను చూస్తే జిల్లా ఉన్నతాధికారుల నుంచి రెవెన్యూ అధికారుల వరకు కొందరు చిట్టి రాయల్‌కు సహకరిస్తున్నారేమో అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయని అన్నారు. చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ఈ వ్యవహారంపై వెంటనే జోక్యం చేసుకోవాలని, చిట్టి రాయల్ అక్రమ భూకబ్జాల వల్ల ఎమ్మెల్యేకు, తెలుగుదేశం పార్టీకి చెడ్డపేరు వస్తోందని గుర్తించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి ఆక్రమిత ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకుని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. లేని పక్షంలో భూకబ్జాలకు సంబంధించిన ఆధారాలతో రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి ఈ వ్యవహారాన్ని తీసుకెళ్తానని పునబాక వాలముని హెచ్చరించారు.

## డాక్టర్ చక్రపాణి ఆధ్వర్యంలో (టి,బి)ముక్త్ భారత్ అభినయ్



ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.
తిరుపతి జిల్లా కుష్ఠ, ఎయిడ్స్ మరియు క్షయ నివారణ అధికారిణి డాక్టర్ శైలజ మరియు రేణిగుంట మండల వైద్యాధికారి డాక్టర్ చక్రపాణి ఆదేశాల మేరకు శనివారం 02/07/2026 వ తేదీన రేణిగుంటలోని నాగార్జున ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో "ప్రధాన మంత్రి టిబి ముక్త్ భారత్ అభియాన్" అనే టిబి ముక్త్ భారత్ అవగాహన కార్యక్రమాన్ని హెల్త్ సూపర్వైజర్ కామరాజు,టిబి సూపర్వైజర్ సుమశ్రీ నిర్వహించారు.ఈ సందర్భంగా సూపర్వైజర్ కామరాజు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ "టిబి ముక్త్ భారత్" అంటే "క్షయ వ్యాధి ( టిబి) లేని భారతదేశం" అని అర్థం, క్షయవ్యాధిని పూర్తిగా నిర్మూలించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యమని పేర్కొన్నారు. దీని కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యాధి నిర్ధారణ పరీక్షలు, ఉచిత మందులు మరియు టి.బి రోగులకు పౌష్టికాహార సహాయం కూడా అందిస్తున్నాయని తెలిపారు.ప్రధాన మంత్రి టీబీ ముక్త్ భారత్ అభియాన్ ( పి ఎం టి బి ఎం బి ఏ) అనేది 2025–2030 నాటికి దేశం నుండి క్షయ వ్యాధిని పూర్తిగా నిర్మూలించడానికి భారత ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్ఠాత్మక జాతీయ కార్యక్రమంగా పేర్కొన్నారు. ఈపథకం కింద,టీబీ రోగులకు ఉచిత పరీక్షలు, చికిత్స తో పాటు, పోషకాహారం మరియు సామాజిక మద్దతును అందించడమే ప్రధాన లక్ష్యమన్నారు. దాతలు, కార్పొరేట్ సంస్థలు, రాజకీయ నాయకులు లేదా సాధారణ పౌరులు టీబీ రోగులను దత్తత తీసుకొని, వారికి 6 నెలల నుండి 3 సంవత్సరాల వరకు అవసరమైనటువంటి పోషకాహారాన్ని అందించ వచ్చునని, ఉచిత క్షయ నిర్ధారణ మరియు చికిత్సలను ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలు మరియు ప్రభుత్వ ఆసుపత్రులలో టీబీ పరీక్షలు, మందులు పూర్తిగా ఉచితంగా లభిస్తాయని పేర్కొన్నారు. టీబీ వ్యాధిగ్రస్తులపై సమాజం ఎలాంటి వివక్ష చూపరాదని,వారికి అండగా నిలవాలని ఈ కార్య క్రమం ద్వారా ప్రభుత్వం కోరుతోందని, ప్రజలలో అవగాహన కోసం రెండు వారాలకు మించి దగ్గు,సాయంత్ర సమయంలో జ్వరం, రాత్రిపూట చెమటలు పట్టడం,బరువు తగ్గడం వంటివి టీబీ లక్షణాలు కావొచ్చని,టీబీ అనేది పూర్తిగా నయం చేయగల వ్యాధేనని,వైద్యుల సూచనల ప్రకారం మందులు వాడటం ద్వారా దీనిని పూర్తిగా తరిమి కొట్టవచ్చునని పేర్కొన్నారు.ఈ కార్య క్రమంలలో హెల్త్ అసిస్టెంట్ ముని వెంకటప్ప,సబ్ యూనిట్ ఆఫీసర్ వెంకటయ్య,టిబి సూపర్వైజర్ సుమశ్రీ, పాఠశాల ఉపాధ్యాయులు, హెడ్ మాస్టర్ సరస్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తి ఇరిగేషన్ డివిజన్‌లో పి. మునెమ్మకు ఘన వీడ్కోలు

ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి టౌన్
శ్రీకాళహస్తి ఇరిగేషన్ డివిజన్ మరియు పుత్తూరు కార్యాలయాల్లో మొత్తం 22 సంవత్సరాలపాటు కార్యాలయ సహాయకురాలిగా విశిష్ట సేవలందించిన పి. మునెమ్మ పదవీ విరమణ సందర్భంగా శ్రీకాళహస్తి ఇరిగేషన్ డివిజన్ కార్యాలయ ప్రాంగణంలో తోటి ఉద్యోగులు ఘనంగా వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు, సహోద్యోగులు మునెమ్మ అందించిన సేవలను కొనియాడుతూ, ఆమె అంకితభావం, క్రమశిక్షణ, విధి నిర్వహణలో చూపిన నిబద్ధతను ప్రశంసించారు. అనంతరం ఆమెకు శాలువా కప్పి, జ్ఞాపిక అందజేసి ఘనంగా సత్కరించి, పదవీ విరమణ అనంతర జీవితం ఆనందంగా, ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జె. వెంకట శివా రెడ్డి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ఆదినారాయణ, ప్రకాశ్ రావు, డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్ నరసింహులు, టెక్నికల్ ఆఫీసర్ శ్రీ వేణు, సూపరింటెండెంట్ వేణు, అలాగే ఇరిగేషన్ డివిజన్‌కు చెందిన అధికారులు, ఉద్యోగులు పాల్గొని మునెమ్మకు శుభాకాంక్షలు తెలియజేశారు.




## గండి క్షేత్రంలో శ్రావణమాసం ఏర్పాట్లపై మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి వినతి

### - జర్మన్ షెడ్ ఏర్పాటు, సులభ్ వర్కర్ల నియామకానికి వినతిపత్రం అందజేత



ప్రజాభూమి, చక్రాయపేట
ప్రొద్దుటూరు నియోజకవర్గం, రాజుపాలెం మండలం, వెళ్ళాల సంజీవరాయుడు స్వామి ఆలయ కుంభాభిషేక మహోత్సవానికి విచ్చేసిన రాష్ట్ర మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని గురువారం గండి క్షేత్రం శ్రీ వీరాంజనేయ స్వామి వారి దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్ సి. విశ్వనాథ్, దేవస్థాన పాలక మండలి చైర్మన్ వెంకటస్వామి, ఆలయ ప్రధాన అర్చకులు కేసరి స్వామిలు కలిసి వినతిపత్రం అందజేశారు. పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి బీటెక్ రవి ఆదేశాల మేరకు శ్రావణమాసాన్ని పురస్కరించుకుని గండి క్షేత్రంలో జర్మన్ షెడ్ ఏర్పాటు, సులభ్ వర్కర్ల నియామకానికి చర్యలు తీసుకోవాలని కోరారు. వినతిపై మంత్రి సానుకూలంగా స్పందించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని వారు తెలిపారు.

# సద్దికుడు మడుగు జలపాతాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలి

## ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు నాగలాపురం మండల యూనిట్ ఇన్‌చార్జి కే. నెల్సన్ మండేలా వినతి

ప్రజా భూమి ప్రతినిధి నాగలాపురం

నాగలాపురం మండలంలోని సద్దికుడు మడుగు జలపాతానికి పర్యాటక అనుమతి మంజూరు చేసి, అభివృద్ధి పనులు చేపట్టాలని నాగలాపురం మండల యూనిట్ ఇన్‌చార్జి, శ్రీ పల్లికొండేశ్వర ఆలయ పాలకమండలి సభ్యుడు కే. నెల్సన్ మండేలా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కోరారు. ఈ మేరకు ముఖ్యమంత్రికి పంపిన వినతిపత్రంలో ఆయన మాట్లాడుతూ, సత్యవేడు నియోజకవర్గంలోని నాగలాపురం మండలం తమిళనాడు సరిహద్దులో ఉండటంతో పాటు ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలకు నిలయంగా ఉం



దన్నారు. ఇక్కడ శ్రీ వేదనారాయణ స్వామి, శ్రీ వేదవల్లి అమ్మవారు, శ్రీ పల్లికొండేశ్వర స్వామి ఆలయాలను తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌తో పాటు ఇతర రాష్ట్రాల నుంచి కూడా వేలాది మంది భక్తులు సందర్శిస్తుంటారని తెలిపారు. నాగలాపురం మండలం ఎస్.ఎస్.పురం పంచాయతీ పరిధిలోని జమ్ముకేశ్వాపురం సమీపంలో ఉన్న సద్దికుడు మడుగు జలపాతం ప్రకృతి అందాలకు నిలయంగా ఉన్నప్పటికీ, సరైన రహదారి, ప్రభుత్వ అనుమతి లేకపోవడంతో పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందలేకపోతోందని పేర్కొన్నారు. జలపాతానికి పర్యాటక అనుమతి మంజూరు చేసి, అక్కడికి చేరుకునేందుకు సుమారు రెండు కిలోమీటర్ల గ్రావెల్ రహదారిని నిర్మిస్తే రాష్ట్రంతో పాటు పొరుగు రాష్ట్రాల నుంచి కూడా పర్యాటకులు అధిక సంఖ్యలో వస్తారని తెలిపారు. దీంతో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు చిన్న వ్యాపారులు, హోటళ్లు, రవాణా రంగం అభివృద్ధి చెందుతాయని, భూముల విలువ కూడా పెరుగుతుందని వివరించారు. సద్దికుడు మడుగు జలపాతాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని, తద్వారా నాగలాపురం మండలం పర్యాటక రంగంలో మరింత అభివృద్ధి చెందేందుకు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కే. నెల్సన్ మండేలా కోరారు.

# విబి జి రామ్ జి పథకం ప్రారంభం..

- విబి జి రామ్ జి పథకం కింద 125 రోజులు ఉపాధి..జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్..
- విబి జి రామ్ జి పథకం జిల్లాకు ఎంతో ఉపయోగం.. ఎంపీ అంబికా ..

ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం

తిరుపతి జిల్లా, ఓబులవారిపల్లె మండలం ముక్కావారిపల్లి గ్రామం నుంచి గురువారం వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్ గార్, ఆజీవికా మిషన్ – గ్రామీణ్ (విబి జి రామ్ జి) పథకాన్ని ప్రారంభించే కార్యక్రమంలో కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు. అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనం నుంచి వర్చువల్ విధానంలో విబి జి రామ్ జి పథకాన్ని ప్రారంభించే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వర్చువల్ విధానంలో కేంద్ర మంత్రి, రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి పాల్గొన్న కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్, ఎంపీ, ఆయా శాఖల అధికారులు వీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విబి జి రామ్ జి పథకం కింద 125 రోజుల వేతన ఉపాధి హామీ ఇవ్వడానికి అవకాశం ఉంటుందన్నారు. ఈ పథకం కింద వ్యవసాయ విరామకాలము ఉంటుందని విత్తనాలు వేయడం మరియు పంట కోత





వంటి వ్యవసాయ రద్దీ కాలాల్లో కార్మికుల లభ్యతను దృష్టిలో ఉంచుకొని, రాష్ట్ర ప్రభుత్వం గరిష్టంగా 60 రోజుల వరకు సమీకృత ఉపాధి విరామాన్ని ప్రకటించే అధికారం కలిగి ఉంటుందన్నారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణమైన వికసిత గ్రామ పంచాయతీ ప్రణాళిక ప్రజల భాగస్వామ్యంతో, సంతృప్తి ఆధారంగా సమగ్ర గ్రామాభివృద్ధి ప్రణాళిక రూపొందించబడుతుందన్నారు. ఎంపీడీవోలు, క్షేత్రస్థాయి సిబ్బంది అర్థం చేసుకుని సరైన విధంగా అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ పథకం కింద వాటర్ రిసోర్స్ పనులకు అధిక ప్రాధాన్యత ఇస్తూ సుమారుగా 60 శాతం వరకు పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ పథకంలో వచ్చిన మార్పుచేర్పులపై కింది స్థాయి వరకు అవగాహన కల్పించాలని, మన రాష్ట్రంలో ఎక్కువ మందికి లబ్ధి పొందేందుకు అవకాశం ఉంటుందన్నారు. ప్రభుత్వంలోని అన్ని శాఖల సమగ్ర భాగస్వామ్యంతో గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయబడతాయన్నారు. ఈ సందర్భంగా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన విబి జి రామ్ జి పథకం గ్రామీణ ప్రాంత అభివృద్ధికి ఎంతగానో దోహద పడుతుందన్నారు. రైతాంగం, రైతు కుటుంబాలకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో ఈ పథకం అమలు చేయబడుతుందని, ఈ పథకం కింద 125 రోజుల వేతన ఉపాధి హామీ కల్పించే దిశగా ప్రణాళికలు రూపొందించడం జరిగిందని, ఇది జిల్లాకు ఎంతో ఉపయోగమన్నారు. మన రాష్ట్రంలోని తిరుపతి జిల్లాకు వచ్చి కేంద్ర మంత్రి, రాష్ట్ర ముఖ్యమంత్రి విబి జి రామ్ జి పథకంను ప్రారంభించడం జరిగిందన్నారు. జిల్లాలో ఈ పథకం ద్వారా అనేక సదుపాయాలు రాబోతున్నాయని, ఉపాధి పనులు మరింత మెరుగుపరిచేలా ఈ పథకాన్ని రూపొందించడం జరిగిందన్నారు. ఉపాధి పనులను చేసే వారిని గౌరవించాలని, స్వయం శక్తితో అందరూ ఎదగాలని, ఈ పథకం అమలులో ఎలాంటి పొరపాట్లు లేకుండా జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. జిల్లా కరువును పారద్రోలి సస్యశ్యామలం అయ్యేలా అందరూ దీనిని ఉపయోగించుకోవాలన్నారు. ఈ పథకం కింద విత్తనాలు వేయడం మరియు పంట కోత వంటి సమయాల్లో వ్యవసాయ విరామ కాలం ఉంటుందని, ఇది కూలీలకు ఎంతో ఉపయోగపడుతుందని, దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డ్వామా పిడి సలీమ్ భాష, జడ్పీ సీఈవో విజయలక్ష్మి, పంచాయతీరాజ్ ఎస్ఈ సుబ్బరాయుడు, జిల్లా వ్యవసాయ అధికారి సాలురెడ్డి, జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఉమాదేవి, ఏపీఎంఐపి పిడి రఘునాథరెడ్డి, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీసిటీ ఇంటర్నేషనల్ యూనివర్సిటీని ప్రారంభించిన మంత్రి నారా లోకేష్

## - విద్య--పరిశ్రమల అనుసంధానంతో వర్క్-స్టడీ డ్యూయల్ మోడల్ - దేశానికే ఆదర్శంగా ఏపీ నిలుస్తుందన్న మంత్రి

ప్రజా భూమి ప్రతినిధి సత్యవేడు.

శ్రీసిటీ ఇంటర్నేషనల్ యూనివర్శిటీ ని శ్రీసిటీలోని తాత్కాలిక క్యాంపస్‌లో రాష్ట్ర మానవవనరుల అభివృద్ధి, ఐటీ, ఎలక్ట్రానిక్స్,కమ్యూనికేషన్స్, రియల్ టైం గవర్నెన్స్ మంత్రి నారాలోకేష్ గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్లోబల్ అడ్వైజరీ కౌన్సిల్ సభ్యులు, పాలకమండలి ప్రతినిధులు, పరిశ్రమ భాగస్వాములు పాల్గొన్నారు. శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి మంత్రి, అతిథులకు సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, మన యువతకు అపారమైన సామర్థ్యం, ఆశయాలు ఉన్నాయని, వారికి అవసరమైనదల్లా ఉపాధి అవకాశాలతో నేరుగా అనుసంధానమైన విద్యావిధానం అన్నారు. ఈ కీలక సవాలుకు పరిష్కారం చూపే ప్రయత్నంలో ఆంధ్రప్రదేశ్ ముందంజలో ఉండటం గర్వకారణంగా ఉందన్నారు. ఎస్ఐయూ అమలు చేస్తున్నవర్క్-స్టడీ డ్యూయల్ మోడల్ కు శ్రీసిటీలోని బలమైన పారిశ్రామిక ఎకోసిస్టమ్ కీలకంగా నిలుస్తోందన్నారు. 31 దేశాలకు చెందిన 250కుపైగా కంపెనీలు వివిధ రంగాల్లో కార్యకలాపాలు సాగిస్తున్నాయి. పరిశ్రమ, విద్యావ్యవస్థలను ఇంత సమగ్రంగా అనుసంధానించిన కేంద్రాలు దేశంలోనేకాక ప్రపంచవ్యాప్తంగా కూడా చాలా అరుదు అని వ్యాఖ్యానించారు. ఎస్ఐయూలో విద్యార్థులు తాము విద్యను అభ్యసించే క్యాంపస్‌కు సమీపంలోనే ప్రముఖ అంతర్జాతీయ కంపెనీలతో కలిసి నేర్చుకునే, పనిచేసే అవకాశాన్ని పొందనున్నారని పేర్కొన్నారు. నాలుగేళ్ల డిగ్రీ చదివిన విద్యార్థి, మొదటి సంవత్సరం నుండే వేతనంతో కూడిన ఇంటర్న్‌షిప్‌ల ద్వారా సంపాదించిన 2 సంవత్సరాలకు పైగా నిజమైన పరిశ్రమ అనుభవాన్నిసంపాదించి పట్టభద్రుడిగా బయటకు



వస్తారని శ్రీసిటీఎడ్యుకేషన్ ఫౌండేషన్, పాలకమండలి ఛైర్మన్ శ్రీనిరాజు పేర్కొన్నారు. దీనికితోడు, పరిశ్రమతో కలిసి రూపొందించిన పాఠ్యప్రణాళిక, విద్యార్థులకు అధిక ఉపాధి అవకాశాలను కల్పిస్తుందన్నారు.

వినూత్నవర్క్-స్టడీ డ్యూయల్ మోడల్ విద్యావిధానానికి ఎస్ఐయూ మార్గదర్శకత్వం..

భారతదేశంలో ప్రతివిద్యార్థి పరిశ్రమకు అవసరమైన నైపుణ్యాలతో పట్టభద్రుడై ఉపాధి అవకాశాలను పొందేలా రూపొందించిన వినూత్న వర్క్-స్టడీ డ్యూయల్ మోడల్ విద్యావిధానానికి ఎస్ఐయూ మార్గదర్శకత్వం వహిస్తోంది. భారత ఉన్నతవిద్య కీలక మలుపులో ఉన్నసమయంలో ఈ వినూత్నప్రయోగానికి శ్రీకారం చుట్టారు. దేశంలో ప్రతి సంవత్సరం 90 లక్షలకు పైగా విద్యార్థులు పట్టభద్రులవుతున్నప్పటికీ, వారిలో కేవలం 42.6 శాతం మంది మాత్రమే ఉపాధికి తగిన నైపుణ్యాలను కలిగి ఉన్నట్లు అంచనా. ఉద్యోగాలు పొందిన వారిలో సగానికిపైగా తమ అర్హతలకు తగని ఉద్యోగాల్లో పనిచేస్తుండగా, 80 శాతానికి పైగా సంస్థలు తగిన నైపుణ్యాల కొరతను ఎదుర్కొంటున్నట్లు వెల్లడిస్తున్నాయి. ఈ పరిస్థితిని భారత్ ఎంప్లాయబిలిటీ అండ్జాబ్స్ఛాలెంజ్గా అభివర్ణిస్తున్నఎస్ఐయూ, ఈ సవాలుకు ఆచరణాత్మక పరిష్కారాన్ని అందించాలనే లక్ష్యంతో ఈ మోడల్‌ను రూపొందించింది.

ఎస్ఐయూ అమలుచేస్తున్నవర్క్-స్టడీ డ్యూయల్మోడల్‌లో విద్యార్థులు తమ సమయాన్నిమూడింట ఒకవంతు క్యాంపస్‌లో అకడమిక్విద్యను అభ్యసించేందుకు, మిగిలిన సమయాన్నిపరిశ్రమ భాగస్వామ్య సంస్థల్లో ఇంటర్న్‌లుగా పనిచేసేందుకు కేటాయిస్తారు. పరిశ్రమ భాగస్వామ్య సంస్థల్లో ఇంటర్న్‌షిప్నిర్వహిస్తున్నవిద్యార్థులకు తొలి సంవత్సరంనుంచే నెలకు కనీసం రూ.10,000 స్టైఫండ్ అందజేస్తారు. విద్యార్థులనైపుణ్యాలు, ఉత్పాదకత పెరుగుతున్నకొద్దీ స్టైఫండ్మొత్తాన్ని మరింత పెంచాలని పరిశ్రమ భాగస్వాములు భావిస్తున్నారు. దీంతో ఎస్ఐయూలో నాలుగేళ్ల డిగ్రీ పూర్తి చేసే విద్యార్థులు సుమారు రెండేళ్లకుపైగా వాస్తవ పరిశ్రమ అనుభవంతో పట్టభద్రులుగా బయటకువస్తారు. విద్యార్థులు పరిశ్రమ అవసరాలకు అనుగుణమైన నైపుణ్యాలను సొంతంచేసుకునేలా పాఠ్యప్రణాళికను పరిశ్రమ భాగస్వాములతో కలిసి రూపొందించారు. కృత్రిమమేధస్సు ఆధారిత పారిశ్రామికరంగంలో వేగంగా చోటుచేసుకుంటున్నమార్పులకు అనుగుణంగా పాఠ్యాంశాలను ప్రతిసంవత్సరం నవీకరిస్తూ, భవిష్యత్ ఉద్యోగానికి అవసరమైన జ్ఞానం, నైపుణ్యాలు, సామర్థ్యాలను విద్యార్థులు పొందేలా చర్యలు తీసుకుంటున్నారు. వ్యవస్థాపకతను ప్రోత్సహించేదిశగా ఎస్ఐయూ తన క్యాంపస్‌లో 'స్టేషన్-ఎస్' పేరుతో ఇంక్యుబేషన్సెంటర్‌ను కూడా ఏర్పాటు చేసింది. క్యాట్-ఐ వెంచర్క్యాపిటల్ఫండ్ అయిన స్టేషన్-ఎస్‌డజ్ఞానసర్కిల్వెంచర్స్ఃసహకారంతో సుమారు 10 స్టార్టప్‌లు కార్యకలాపాలు ప్రారంభించాయి.

ఈ ఏడాది నాలుగు కోర్సులలో అడ్మిషన్లు..

2026--27 విద్యాసంవత్సరానికి నాలుగు అండర్ గ్రాడ్యుయేట్ కార్యక్రమాలను అందిస్తోంది. బి టెక్ ఇన్ కంప్యూటర్సైన్స్ , ఇంజనీరింగ్ (స్కూల్ ఆఫ్ టెక్నాలజీ - ఏఐ), బి టెక్ ఇన్ అడ్వాన్స్‌డ్ మ్యానుఫ్యాక్చరింగ్ (స్కూల్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ మ్యానుఫ్యాక్చరింగ్), ఫైనాన్స్ - అకౌంట్స్, డిజిటల్ మీడియా కమ్యూనికేషన్స్‌లో బి.బి.ఏ కోర్సులతో 2026--27 విద్యాసంవత్సరానికి ప్రవేశాలు ప్రారంభమయ్యాయి. విద్యార్థులు ద్వారా ఆన్‌లైన్‌లోదరఖాస్తు చేసుకోవచ్చు. ప్రవేశాలకు సంబంధించిన వివర

శ్రీసిటీ బిజినెస్ సెంటర్ లో లోకేష్ సందడి..

వివిధ సందర్భాల్లో ఇప్పటి వరకు నాలుగుసార్లు శ్రీసిటీ లో పర్యటించిన మంత్రి లోకేష్, మొట్టమొదటి సారి శ్రీసిటీ బిజినెస్ సెంటర్ లో అడుగుపెట్టారు. ఈ సమయంలో ఇక్కడ ఏర్పాటు శ్రీసిటీ మోడల్, వివిధ పరిశ్రమల ఉత్పత్తుల నమూనాలు, పలువురు ముఖ్య నేతలు, అధికారుల సందర్శనల చిత్ర మాలికలతో పాటు భవనం నలుమూలల ఎంతో ఆసక్తిగా పరిశీలించారు. అలాగే యూనివర్సిటీ ప్రారంభోత్సవం అనంతరం ఎస్ ఐ యు, శ్రీసిటీ ప్రతినిధులు, వారి కుటుంబ సభ్యులు, విద్యార్థులు, కంపెనీల ప్రతినిధులు ఇలా పలువురిని ఆప్యాయంగా పలుకరిస్తూ ఫోటోలు దిగడం ద్వారా ఆవరణలో సందడి వాతావరణం నెలకొంది.

# ఆర్టీసీ బస్సుల కొరత.. నిండు ప్రాణం బలి! నాయుడుపేట బస్టాండ్‌లో

## మహిళ కాలుపై నుంచి దూసుకెళ్లిన బస్సు!

ప్రజా భూమి ప్రతినిధి సత్యవేడు.

ప్రయాణికులు ని నెట్టేసిన కండక్టర్.. నుజ్జునుజ్జయిన మహిళ కుడికాలు! ఆర్టీసీ నిర్లక్ష్యంతో నడిరోడ్డుపై విషాదం! బస్సులే చాలవు.. నెట్టేస్తున్నారు! ఆర్టీసీ ప్రయాణం ప్రాణసంకటంగా మారుతుందా? అధికారుల నిర్లక్ష్యంపై తీవ్ర ఆగ్రహం! నాయుడుపేట బస్టాండ్‌లో మహిళ కాలుపై నుంచి దూసుకెళ్లిన బస్సు. నాయుడుపేట ఆర్టీసీ బస్టాండ్‌లో బుధవారం చోటుచేసుకున్న ఘోర ప్రమాదం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ఆర్టీసీ సిబ్బంది నిర్లక్ష్య వైఖరిపై ప్రయాణికులు మండిపడుతున్నారు. ప్రమాదం వివరాలు: శ్రీకాళహస్తికి వెళ్లేందుకు ఇద్దరు పిల్లలతో కలిసి బస్సు ఎక్కుతున్న గుణపాటి హైమావతి (55) తీవ్రంగా గాయపడ్డారు. బస్సులో రద్దీ ఎక్కువగా ఉందని సాకుతో కండక్టర్ ఆమెను బలంగా తోసేయడంతో అదుపుతప్పి బస్సు





ముందు చక్రం కింద పడిపోయారు. ఈ దుర్ఘటనలో హైమావతి కుడికాలు పూర్తిగా నుజ్జునుజ్జు అయింది. స్థానికులు వెంటనే అప్రమత్తమై 108 అంబులెన్స్ ద్వారా బాధితురాలిని నాయుడుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం నెల్లూరుకు రిఫర్ చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ఆర్టీసీ నిర్లక్ష్యంపై ఆగ్రహం: ఈ ప్రమాదానికి కండక్టర్ నిర్లక్ష్యమా లేక ఆర్టీసీ అధికారుల అనాలోచిత విధానాలా అని ప్రజలు నిలదీస్తున్నారు. నియోజకవర్గంలో సరిపడా బస్సులు లేకపోవడంతో ప్రయాణికులు నిత్యం ప్రాణాలను ఫణంగా పెట్టి ప్రయాణించాల్సిన దుస్థితి నెలకొంది. బస్సు ఎక్కేందుకు సైతం యుద్ధం చేయాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బస్సుల కొరత తీర్చాల్సిన అధికారులు, రద్దీని సాకుగా చూపి ప్రయాణికుల పట్ల అమానుషంగా వ్యవహరించడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కనీస మానవత్వం లేకుండా తోసేయడంతో ఒక మహిళ జీవితం అంధకారమైందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా ఆర్టీసీ యాజమాన్యం కళ్లు తెరవాలని, తగినన్ని బస్సులను అందుబాటులోకి తీసుకురావాలని, ప్రయాణికుల భద్రతకు ప్రాధాన్యమివ్వాలని, బాధ్యులైన సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# ఈఏపీ సెట్ ఫలితాలలో శివాని విద్యార్థుల ప్రతిభ

ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,



ప్రకటించిన ఇంజనీరింగ్ ,అగ్రికల్చర్ ఫార్మసీ ఉమ్మడి ప్రవేశ పరీక్ష నందు గూడూరు శ్రీ శివాని స్టడీ సర్కిల్ విద్యార్థులు స్టేట్ ర్యాంకుల తో ప్రభంజనం సృష్టించారు. ఈ సందర్భంగా స్టడీ సర్కిల్ నందు అభినందన సభ ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సందర్భంగా కరెస్పాండెంట్ శివకుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో తనుష - 7325,కైలాసం చంద్రలేఖ - 18928,సజన - 20179,మానస - 22735,సంజన - 25533,నారాయణ - 28031, రెచెల్ కీర్తన - 29539.. ర్యాంకులతోపాటు, ఎస్వీయూ పరిధిలో 2447,5286,6358, 6513,697, 7017, 7029, 7425, 7433, 7493, 7855, 7936 ర్యాంకులు సాధించి విజయకేతనం ఎగరవేసినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.

# ఏపీఈసెట్ లో యస్.డి.జి.యస్ కళాశాల ప్రతిభ

## -విద్యార్థినికి జిల్లా 2 వ ర్యాంక్



ప్రజాభూమి, హిందూపురం టౌన్

ఇటీవల విడుదలైన ఏపీ ఈసెట్ ప్రవేశ పరీక్షలు పట్టణంలోని ఎస్ డి జి ఎస్ కళాశాలకు చెందిన విద్యార్థిని అక్షయ జిల్లాస్థాయిలో రెండవ ర్యాంక్ సాధించినట్లు కళాశాల వర్గాలు తెలిపాయి. కళాశాలలు ద్వితీయ సంవత్సరం బైపీసీ చదువుతున్న ఎస్ అక్షయ జిల్లా స్థాయిలో 2వ ర్యాంకు, రాష్ట్రస్థాయి 128 వ ర్యాంకు సాధించినట్లు తెలిపారు. అక్షయ హిందూపురం మండలం కిరికెరకు చెందిన ఎస్.శ్రీరాములు, సరిత దంపతుల కుమార్తె. ఎస్ అక్షయ 137.59/160 మార్కులు సాధించి. కళాశాలకు జిల్లా, రాష్ట్రస్థాయిలో మంచి గుర్తింపు తెచ్చినందుకు కళాశాల కమిటీ అధ్యక్షులు రేవూరి చంద్రమోహన్, కార్యదర్శి బైసాని రాంప్రసాద్, ఉపాధ్యక్షులు దాసా సురేష్, ఉప కార్యదర్శి దాసా గంగాధర్, కోశాధికారి నందకిషోర్, కమిటీ సభ్యులు మకాం రమేష్, ప్రిన్సిపాల్.డా, పోలయ్య ఎస్.అక్షయ, కుటుంబ సభ్యులకు అభినందించారు.

# సీఎం చంద్రబాబుతో భేటీ అయిన టీడీపీ క్లస్టర్ ఇంచార్జ్, చెరుకూరి మునిచంద్ర నాయుడు

## మండల అభివృద్ధి, రహదారుల విస్తరణపై వినతులు



ప్రజాభూమి ప్రతినిధి, బుచ్చినాయుడు కండ్రిగ

తెలుగుదేశం పార్టీ బి.ఎన్. కండ్రిగ మండల క్లస్టర్ ఇంచార్జ్ మునిచంద్ర నాయుడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును శ్రీ సిటీలో ని హీరో మోటారు సైకిళ్ళు పరిశ్రమ రెండవ ప్లాంట్ భూమి పూజ కార్యక్రమంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మండల అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం. ముఖ్యంగా శ్రీకాళహస్తి--తడ ప్రధాన రహదారిని నాలుగు లైన్లుగా విస్తరించాల్సిన అవసరాన్ని ముఖ్యమంత్రికి వివరించినట్లు తెలిపారు. ఈ రహదారిపై రోజురోజుకు పెరుగుతున్న వాహన రద్దీ కారణంగా ప్రమాదాలు అధికమవుతున్నాయని, ప్రజల రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆయన పేర్కొన్నారు.అదేవిధంగా బి.ఎన్. కండ్రిగ మండలంలోని గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి మరింత ప్రాధాన్యం ఇవ్వాలని, తాగునీరు, రహదారులు, విద్యుత్, డ్రైనేజీ వంటి మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రిని కోరినట్లు వెల్లడించారు. మండల ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను స్వయంగా సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. మండల అభివృద్ధి కోసం ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుందని ఆశాభావం వ్యక్తం చేసిన మునిచంద్ర నాయుడు, ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.


# సీఎం సభలో మెరిసిన చిన్నారుల నాట్యం

## -చిన్నారి సహస్ర కు చంద్రబాబు ప్రత్యేక అభినందనలు...



ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,

చిల్లకూరు మండలం పునపరివారపాలెం గ్రామంలో జరిగిన ప్రజా వేదిక సభలో చిన్నారుల భరతనాట్యం ప్రదర్శన అందరిని ఆకట్టుకుంది. భరతనాట్యం బృందం లోని చిన్నారి సహస్ర ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా అభినందించారు. సహస్ర నాట్యం చాలా ఆకట్టుకుంది అని అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చిన్నారులతో కలిసి కొంచంసేపు ముచ్చటించి,బృందంతో కలిసి ఫోటో



తీసుకున్నారు. ఈ సందర్భంగా చిన్నారి సహస్ర తల్లి దండ్రులు యడవల్లి సుమన్ రెడ్డి,వాణి లు స్వయాన ముఖ్యమంత్రే తమ కూతురిని అభినందించడం చాలా ఆనందంగా ఉందని, సహస్ర ఇప్పటికే ఇండియాలోని ప్రముఖ నగరాలలో సైతం ప్రదర్శన చేసిందని అన్నారు. మా కూతురు సహస్ర ని అభినందించిన చంద్రబాబు నాయుడు కి,మా పాప డ్యాన్స్ టీచర్ శైలజకి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.

# జిల్లా అభివృద్ధి,ప్రగతి పై నీతి ఆయోగ్ సమక్షంలో- ఆస్పిరేషనల్ డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం పై సమీక్షా సమావేశం

ప్రజా భూమి ప్రతినిధి, అల్లూరి సీతారామరాజు

అల్లూరి సీతారామరాజు జిల్లాలో జూన్ 30 నుండి జూలై 2 వరకు జరుగుతున్న అధికారిక పర్యటనలో భాగంగా, భారత ప్రభుత్వ నీతి ఆయోగ్ ప్రతినిధి కార్తీక్ రెడ్డిబుధవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగిన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో జరిగింది. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో 'ఆస్పిరేషనల్ డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం', ఆకాంక్షిత జిల్లాల కార్యక్రమం ప్రగతిపై సమగ్రంగా అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ తో పాటు ఐటీడీఏ పాడేరు ప్రాజెక్ట్ అధికారి, జిల్లాలోని అన్ని శాఖల జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు. ఆరోగ్యం, విద్య, మహిళా శిశు సంక్షేమం, వ్యవసాయం, గిరిజన సంక్షేమం, గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్, తాగునీరు, నైపుణ్యాభివృద్ధి తదితర శాఖల అధికారులు ఈ సమీక్షకు హాజరయ్యారు. ఈ సమావేశంలో భాగంగా జిల్లా అధికారులు ఆస్పిరేషనల్ డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం కింద సాధించిన పురోగతిని వివరించారు. ముఖ్యంగా ఆరోగ్యం-పోషకాహారం, విద్య, వ్యవసాయం-జలవనరులు, ఆర్థిక చేరిక -నైపుణ్యాభివృద్ధి మరియు మౌలిక సదుపాయాల కల్పన వంటి కీలక రంగాలలో సాధించిన విజయాలు, వినూత్న పద్ధతులు, ఎదురవుతున్న సవాళ్లు, భవిష్యత్తు తీసుకోవాల్సిన కార్యాచరణపై సుదీర్ఘంగా చర్చించారు.

ప్రజాభూమి

జనరల్

శుక్రవారం, జులై 03, 2026





# పార్టీ కోసం శ్రమించే నిజమైన నాయకులను గుర్తించే అవకాశం రావడం నా అదృష్టం: మంత్రి కందుల దుర్గేష్

**కార్యకర్తల్లో సరికొత్త ఉత్సాహాన్ని నింపుతున్న జనసేన సంస్థాగత నిర్మాణం.. విజయవాడలో 4వ రోజు దరఖాస్తుల స్వీకరణ!**



**జనసైనికులు, వీరమహిళలతో నేరుగా మాట్లాడి, వారి సేవలను అడిగి తెలుసుకున్న మంత్రి కందుల దుర్గేష్**

విజయవాడ ప్రజాభూమి ప్రతినిధి

జనసేన పార్టీ ఆశయం కేవలం అధికారం మాత్రమే కాదని, సమాజ సేవకు అంకితం కావడమేనని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. దరఖా స్తులు సమర్పించడానికి వస్తున్న ప్రతి ఒక్కరిలో ఆ ప్రజా సేవా సంకల్పం స్పష్టంగా కనిపిస్తోందని ఆయన కొనియాడారు. గురువారం విజయవాడలోని క్యాంపు కార్యాలయంలో విజయవాడ పార్ల మెంట్ నియోజకవర్గ పరిశీలకులు, మంత్రి కందుల దుర్గేష్ మరియు సమాచార సేకరణ కమిటీ ఆధ్వర్యంలో 4వ రోజు దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం అత్యంత విజయవంతంగా జరిగింది. నిరంతరం పార్టీ అభ్యున్నతి కోసం పనిచేస్తూ, భవిష్యత్తులో కీలక బాధ్యతలు చేపట్టేందుకు ఉత్సాహం చూపిస్తున్న జనసైనికులు, వీరమహిళల నుంచి మంత్రి స్వయంగా దరఖాస్తులను స్వీక రించి, వారితో ముఖాముఖి మాట్లాడారు. దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను సులభతరం చేసేందుకు విజయవాడ పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు విడివిడిగా ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ.. "ఈ దరఖాస్తుల ప్రక్రియకు క్షేత్రస్థాయి నుంచి వస్తున్న విశేష స్పందనే జనసేన పార్టీపై, మా నాయకత్వంపై శ్రేణులకు ఉన్న నమ్మకానికి నిదర్శనం. పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలకు, ఆకాంక్షలకు అనుగుణంగానే ఈ కార్యక్రమాన్ని పారదర్శకంగా నిర్వహిస్తున్నాం. గ్రాస్ రూట్ లెవెల్ నుండి సమర్థులైన, నిబద్ధత కలిగిన నాయకత్వాన్ని గుర్తించి, పార్టీ కోసం కష్టపడే ప్రతి ఒక్కరికీ తగిన గుర్తింపు ఇవ్వడమే మా ముఖ్య ఉద్దేశ్యం. అలాంటి నిజాయితీ గల నాయకులను ఎంపిక చేసే ప్రక్రియలో నేను భాగస్వామ్యం కావడం నా అదృష్టంగా భావిస్తున్నాను. ఇక్కడ సేకరించిన దరఖాస్తులన్నింటినీ కూలంకషంగా పరిశీలించిన తర్వాత, తుది నిర్ణయాన్ని అధినేత పవన్ కళ్యాణ్ తీసుకుంటారు." అని స్పష్టం చేశారు

# ప్రభుత్వ ప్రోత్సాహంతోనే పల్లెల ప్రగతి మంత్రి కొల్లు రవీంద్ర

మేకవానిపాలెంలో 'వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ ఆజీవిక మిషన్' (VBGRM) ప్రారంభం
గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ఉపాధి హామీ పథకం నిర్వీర్యం
కూటమి ప్రభుత్వంలో మచిలీపట్నం నియోజకవర్గంలో రూ. 42 కోట్లతో అభివృద్ధి పనులు



ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు. మచిలీపట్నం నియోజకవర్గ పరిధిలోని మేకవానిపాలెంలో 'వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ ఆజీవిక మిషన్' (వీబీ జీ రామ్ జీ) కార్యక్రమాన్ని ఆయన ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ కార్మికులతో నేరుగా మాట్లాడి, పని ప్రదేశంలో అందుతున్న వసతులు, ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి అడిగి తెలుసుకున్నారు.ఉపాధి హామీకి జీవం పోసింది చంద్రబాబే!గతంలో వాజ్‌పేయి ప్రధానిగా ఉన్న సమయంలో నిధుల కొరత ఏర్పడితే, నాడు నారా చంద్రబాబు నాయుడు గారే 'పనికి ఆహార పథకాన్ని' ప్రతిపాదించి పేదలకు అండగా నిలిచారని మంత్రి గుర్తుచేశారు. ఆ తర్వాత కాలంలో:2014లో దేశంలోనే తొలిసారిగా ఉపాధి హామీకి మెటీరియల్ కాంపొండ్‌ను జత చేసిన ఘనత చంద్రబాబుదే.గతంలో కేవలం మట్టి పనులకే పరిమితమైన ఉపాధి హామీలో, ఆయన చొరవతో 32 రకాల పనులను చేర్చడం వల్ల గ్రామాల్లో సీసీ రోడ్లు, కాంపౌండ్ వాల్స్ నిర్మాణం సాధ్య మైంది. గతంలో పంచాయతీరాజ్ మంత్రిగా నారా లోకేశ్ గారు రాష్ట్రవ్యాప్తంగా 27 వేల కిలోమీటర్ల సీసీ రోడ్లు వేస్తే.. ప్రస్తుతం ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు పల్లెల్లో రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి విశేష కృషి చేస్తున్నారు.రూ. 53 కోట్లతో రికార్డు స్థాయిలో రోడ్ల నిర్మాణంగత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వం ఉపాధి హామీ నిధులను దారిమళ్లించి, పల్లెల్లో కనీస సదుపాయాలు లేకుండా చేసిందని మంత్రి కొల్లు రవీంద్ర మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మచిలీపట్నం నియోజకవర్గంలో రూ. 42 కోట్లతో ప్రగతి పనులు చేపట్టామన్నారు. ఉపాధి హామీ కింద రూ. 53 కోట్లతో 393 రోడ్లను ప్రతిపాదించగా, ఇప్పటికే 382 రోడ్ల పనులను దిగ్విజయంగా పూర్తి చేశామని వెల్లడించారు.మచిలీపట్నం నియోజకవర్గ అభివృద్ధి గణాంకాలు:మొత్తం ఉపాధి కార్మికులు: 18,116 మంది (జిల్లాలో 2,21,812 మంది)కల్పించిన పనిదినాలు: 3.35 లక్షలు (జిల్లాలో 49 లక్షలు)రాబోయే ప్రాజెక్టులు: రూ. 19 కోట్లతో సాస్కీ పనులు, రూ. 20 కోట్లతో కానూరు బ్రిడ్జి పనులు.బందరు పోర్టు, బీచ్ అభివృద్ధికి బాటలువచ్చే ఏడాది జనవరి నాటికి బందరు పోర్టు పనులను పూర్తి చేసి, పోర్టు ఆధారిత పరిశ్రమల ద్వారా యువతకు ఉపాధి కల్పిస్తామని మంత్రి భరోసా ఇచ్చారు. పోర్టు, మంగి నపూడి బీచ్ అభివృద్ధికి ఎలాంటి విఘ్నాలు కలగకూడదనే సంకల్పంతో బందరు బీచ్‌లో 63 అడుగుల మహాగణపతి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నామని, దీనికి శుక్రవారం ఉదయం 7:11 గంటలకు భూమిపూజ నిర్వహిస్తున్నామని తెలిపారు. వచ్చే ఏడాది చివరి నాటికి ప్రతి ఇంటికీ తాగునీటి కుళాయి అందిస్తామని హామీ ఇచ్చారు. సంక్షేమంలో కూటమి రికార్డు:రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సంక్షేమ పథకాలను సూపర్ స్పీడ్‌తో అమలు చేస్తోందని మంత్రి తెలిపారు.పెన్షన్లు: ఇప్పటివరకు రికార్డు స్థాయిలో రూ. 65 వేల కోట్లు పంపిణీ.తల్లికి వందనం: జులై 15వ తేదీ కల్లా విద్యార్థుల తల్లుల ఖాతాల్లో నగదు జమ.అన్నదాత సుఖీభవ: రైతులకు రూ. 20 వేల చొప్పున ఆర్థిక సాయం.ఉచిత గ్యాస్: ఇప్పటివరకు 4.5 కోట్లకు పైగా ఉచిత సిలిండర్ల పంపిణీతో పాటు ఉచిత బస్సు ప్రయాణాన్ని విజయవంతంగా అమలు చేస్తున్నాం.జగన్ ఒక సైకో.. తుగ్లక్ నిర్ణయాలతో రాష్ట్రం 25 ఏళ్లు వెనక్కి! వైసీపీ అధినేత జగన్ రెడ్డిపై మంత్రి కొల్లు రవీంద్ర తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. జగన్ ఒక క్రిమినల్ మైండెడ్ వ్యక్తి అని, ఆయన తుగ్లక్ నిర్ణయాల వల్ల రాష్ట్ర అభివృద్ధి పాతికేళ్లు వెనక్కి పోయిందని విమర్శించారు."అధికారంలో ఉన్నప్పుడు అమరావతి రైతులను లాఠీలతో కొట్టించి, మూడు రాజధానుల డ్రామా ఆడారు. ప్రజలు బుద్ధి చెప్పి 11 సీట్లకే పరిమితం చేసినా ఆయనలో మార్పు రాలేదు. నిన్నటికి నిన్న అమరావతి వెళ్తే ప్రజలే తరిమికొట్టారు. ఇప్పుడు 'మావిగన్' (Mavigan) అంటూ సరికొత్త మతిలేని డ్రామాలకు తెరలేపారు. బందరు నుండి వెళ్లిన ఒక సైకో కూడా ప్రజలు తరిమితే తోకముడిచి వచ్చాడు," అని మంత్రి ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వం కుప్పం నుండి శ్రీకాకుళం వరకు అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేస్తుంటే, జగన్ మాత్రం కుల, మతాల పేరుతో అభివృద్ధిని అడ్డుకోవాలని చూస్తున్నారని, ఇలాంటి వారిని ప్రజలు తరిమికొట్టాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యన్నారాయణ, రూరల్ మండలాధ్యక్షుడు కాగిత వెంకటేశ్వరరావు, వాలిశెట్టి తిరుమలరావు, కొనకళ్ళ నాగరాజు కూటమి ప్రభుత్వ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు వివిధ శాఖల అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# మచిలీపట్నం విద్యా రంగంలో నవశకం

# వైజెఆర్ డిఎమ్ఎస్ ఇంజనీరింగ్ కాలేజీలో అంతర్జాతీయ స్థాయి విద్యా ప్రమాణాలు...

**మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు కిరణ్ వీరమాచినేని ప్రత్యేక వెల్లడి.. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తే ధ్యేయంగా అడుగులు.**

మచిలీపట్నం/ రూరల్ ప్రజాభూమి ప్రతినిధి

కృష్ణా జిల్లా విద్యా నైపుణ్య హబ్‌గా మచిలీపట్నాన్ని తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రముఖ రాజకీయ మరియూ పారిశ్రామికవేత్త, విద్యాదాత, విజయవాడ వెస్ట్ MLA, సుజనా చౌదరి సారథ్యంలో YJRDMS (యలమంచిలి జనార్ధన రావు దైతా మధుసూదన శాస్త్రి) కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్* (గతంలో ఎస్ వి హెచ్ (SVH)కాలేజ్) సరికొత్త హంగులతో రూపాంతరం చెందింది. కాలేజ్ యాజమాన్య మార్పు కేవలం పేరుకే పరిమితం కాదని, ఇక్కడి విద్యా విధానం, మౌలిక వసతులలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చామని కాలేజ్ మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు కిరణ్ వీరమాచినేని స్పష్టం చేశారు.కాలేజీని టేకోవర్ చేసిన సమయంలో విద్యార్థులకు, తల్లిదండ్రులకు ఇచ్చిన మూడు ప్రధాన వాగ్దానాలైన—గ్రామీణ ప్రాంతాలకు సైతం విస్తృత రవాణా సౌకర్యం, 100% పక్కా ప్లేస్‌మెంట్స్, కార్పొరేట్ స్థాయి ల్యా బ్స్ మరియు అనుభవజ్ఞులైన ఫ్యాకల్టీ నియామకాన్ని వంద శాతం చిత్తశుద్ధితో అమలు చేస్తున్నట్లు ఆయన వివరించారు.

1. రికార్డు స్థాయి ప్లేస్‌మెంట్స్ – మచిలీపట్నం చరిత్రలోనే అత్యధికంఉపాధి అవకాశాలు కల్పించడంలో YJRDMS కాలేజ్ సరికొత్త రికార్డు సృష్టించింది. ఈ ప్రాంతంలోని ఏ ఇతర విద్యాసంస్థలోనూ లేని విధంగా ఇక్కడి 2026 బ్యాచ్ విద్యార్థులు అత్యధికంగా 7 LPA (లక్షల వార్షిక ప్యాకేజీ) తో ప్రతిష్టాత్మక బహుళజాతి కంపెనీలలో ఉద్యోగాలు సాధించి కాలేజ్ కీర్తిని దశదిశలా చాటారు. కేవలం థియరీ చదువులకే పరిమితం కాకుండా, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దడం వల్లే ఇది సాధ్యమైందని యాజమాన్యం తెలిపింది.

2. ఉన్నత స్థానాల్లో పూర్వ విద్యార్థులు (Strong Alumni Network) దేశ విదేశాల్లోని ప్రముఖ మల్టీనేషనల్ కంపెనీలైన (MNCs) గూగుల్, మైక్రోసాఫ్ట్, టీసీఎస్, ఇన్ఫోసిస్, విప్రో వంటి సంస్థలలో వందలాది మంది పూర్వ విద్యార్థులు కీలకమైన బాధ్యతల్లో ఉన్నారు. ప్రభుత్వ రంగంలో సైతం భారత ప్రభుత్వ రక్షణ సంస్థ, DRDO ఇస్రో , రైల్వేస్, బిహెచ్ఇఎల్ , ఏపీ ట్రాన్స్‌కో వంటి ప్రతిష్టాత్మక ప్రభుత్వ సంస్థల్లో క్లాస్-1 గెజిటెడ్ అధికారులుగా, శాస్త్రవేత్తలుగా స్థిరపడటం కాలేజీ విద్యా ప్రమాణాలకు నిదర్శనం.

3. 'అలుమ్ని మెంటార్‌షిప్' ప్రోగ్రామ్ –ఉన్నత స్థానాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థుల నాలెడ్జ్ మరియు ఎక్స్‌పీరియన్స్‌ను ప్రస్తుత విద్యార్థులకు అందించడానికి కాలేజీలో ప్రత్యేక వేదికను ఏర్పాటు చేశారు. ఈ నెట్‌వర్క్ ద్వారా సీనియర్ విద్యార్థులు క్యాంపస్‌కు వచ్చి గ్లోబల్ మార్కెట్ ట్రెండ్స్, సాఫ్ట్‌వేర్ ఇండస్ట్రీ అప్‌డేట్స్ మరియు కెరీర్ గైడెన్స్‌పై నిరంతరం అవగాహన కల్పిస్తున్నారు.

4. కోర్ బ్రాంచ్ విద్యార్థులకు 'లైవ్ ఇండస్ట్రియల్ విజిట్స్' - 'కేవలం క్లాస్ రూమ్ చదువులకే పరిమితం కాకుండా, సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్ (EEE) వంటి కోర్ బ్రాంచ్ విద్యార్థులకు ప్రాక్టికల్ అవగాహన కల్పించడానికి ప్రతి సెమిస్టర్ లోనూ లైవ్ ఇండస్ట్రియల్ విజిట్స్ (పరిశ్రమల సందర్శన) ఏర్పాటు చేస్తున్నారు. ప్రముఖ పారిశ్రా మిక హాట్‌స్పాట్లు, మ్యానుఫ్యాక్చరింగ్ ప్లాంట్లు, విద్యుత్ కేంద్రాలు మరియు భారీ నిర్మాణ ప్రాజెక్టులను విద్యార్థులు స్వయంగా సంద ర్శించి, క్షేత్రస్థాయిలో యంత్రాల పనితీ రును నేరుగా చూసి నేర్చుకునేలా ప్రణాళికలు సిద్ధం చేశారు.

5. మొదటి సంవత్సరం నుంచే 'క్యాంపస్ రిక్రూట్‌మెంట్ ట్రైనింగ్' (CRT) విద్యార్థులు నాలుగో సంవత్సరానికి వచ్చేసరికి భయం లేకుండా ఇంటర్వ్యూలను ఎదుర్కొనేలా ఇక్కడ ప్రత్యేక ప్రణాళికను అమలు చేస్తున్నారు. మొదటి సంవత్సరం నుంచే రెగ్యులర్ క్లాసులతో పాటు ఆప్టిట్యూడ్, రీజనింగ్, కమ్యూనికేషన్ స్కిల్స్ మరియు పర్సనాలిటీ డెవలప్‌మెంట్‌పై టాప్ ఇండస్ట్రీ నిపుణులతో ప్రత్యేక శిక్షణ (CRT) ఇప్పిస్తున్నారు.

6. డిజిటల్ లైబ్రరీ మరియు విస్తారమైన పుస్తకాల నిధి - విద్యార్థుల జ్ఞానార్జన కోసం క్యాంపస్‌లో అత్యాధునిక సెంట్రల్ లైబ్రరీ అందుబాటులో ఉంది. ఇందులో వేలాది అంతర్జాతీయ జర్నల్స్, రిఫరెన్స్ బుక్స్, మరియు ఈ-బుక్స్ అందుబాటులో ఉన్నాయి. హై-స్పీడ్ ఇంటర్నెట్‌తో కూడిన 'డిజిటల్ లైబ్రరీ' ద్వారా విద్యార్థులు ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న సరికొత్త పరిశోధనలను, ఐఐటీ ప్రొఫెసర్ల 'NPTEL' ఆన్‌లైన్ లెక్చర్లను ఉచితంగా యాక్సెస్ చేయవచ్చు.

7. ఇన్నోవేషన్ & స్టార్టప్ ఇంక్యుబేషన్ సెంటర్ - విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మక ఆలోచనలను ప్రోత్సహించి, వారిని కేవలం ఉద్యోగులుగానే కాకుండా సొంతంగా వ్యాపారాలు ప్రారంభించే 'ఆంత్రప్రెన్యూర్స్' (ఇంట్రెప్రేణుర్స్ గా మార్చడానికి కాలేజీలో ప్రత్యేకంగా 'ఇన్నోవేషన్ & ఇంక్యుబేషన్ సెంటర్' ఏర్పాటు చేశారు. విద్యార్థుల సరికొత్త ప్రాజెక్ట్ ఐడియాలకు యాజమాన్యం తరపున పేటెంట్స్ సాధించడంలో మరియు ఫండింగ్ లభించడంలో పూర్తి సహకారం అందిస్తున్నారు.

8. పూర్తి సురక్షితమైన వాతావరణం – యాంటీ-ర్యాగింగ్ & ఉమెన్ ఎంపవర్‌మెంట్ - క్యాంపస్‌లో క్రమశిక్షణకు యాజమాన్యం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుంది. సీనియర్ జూనియర్ విద్యార్థుల మధ్య స్నేహపూర్వక వాతావరణం ఉండేలా కఠినమైన యాంటీ-ర్యాగింగ్ నిబంధనలను అమలు చేస్తున్నారు. అలాగే, విద్యార్థినుల రక్షణ మరియు వారి నైపుణ్యాల అభివృద్ధి కోసం ప్రత్యేకంగా 'ఉమెన్ ప్రొటెక్షన్ అండ్ ఎంపవర్‌మెంట్ సెల్' పనిచేస్తోంది. క్యాంపస్ అంతటా 24/7 సిసిటివి (CCTV) నిఘా ఏర్పాటు చేశారు.

9. ప్రశాంతమైన గ్రీన్ క్యాంపస్ వాతావరణం పట్టణ కాలుష్యానికి దూరంగా, ఆహ్లాదకరమైన వాతావరణంలో కాలేజీ క్యాంపస్‌ను 'గ్రీన్ క్యాంపస్' (Green Campus) గా తీర్చిదిద్దారు. ఎటు చూసినా పచ్చని చెట్లు, సుందరమైన లాన్లు విద్యార్థులకు చదువుకోవడానికి మానసిక ప్రశాంతతను అందిస్తాయి. పర్యావరణ పరిరక్షణలో భాగంగా క్యాంపస్‌లో సోలార్ ఎనర్జీ ప్లాంట్, వాటర్ హార్వెస్టింగ్ మరియు ప్లాస్టిక్ రహిత నియమాలను కఠినంగా అమలు చేస్తున్నారు.

10. అత్యాధునిక హైజీనిక్ క్యాంటీన్ విద్యార్థులు మరియు సిబ్బంది ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని క్యాంపస్‌లో సరికొత్తగా అత్యాధునిక క్యాంటీన్ వసతిని ఏర్పాటు చేశారు. అత్యంత పరిశుభ్రమైన (Hygienic) వాతావరణంలో, పోషక విలువలతో కూడిన రుచికరమైన అల్పాహారం మరియు భోజన సౌకర్యాన్ని నామమాత్రపు ధరలకే ఇక్కడ అందిస్తున్నారు. ఆర్వో (RO) ప్లాంట్ ద్వారా శుద్ధి చేసిన స్వచ్ఛమైన తాగునీటి సౌకర్యాన్ని క్యాంపస్ అంతటా అందుబాటులో ఉంచారు.

11. 'SEEDS' భాగస్వామ్యంతో ఉచిత శిక్షణ – సామాజిక బాధ్యతకాలేజ్ కేవలం తమ విద్యార్థుల అభివృద్ధిని మాత్రమే కాకుండా, చుట్టుపక్కల ప్రాంతాల్లోని గ్రామీణ యువత భవిష్యత్తును కూడా భుజాన వేసుకుంది. ఇందులో భాగంగానే ప్రముఖ SEEDS సంస్థతో ప్రత్యేక టై-అప్ కుదుర్చుకుని, స్థానిక డిగ్రీ విద్యార్థులకు కూడా 28 రోజుల పాటు ఉచితంగా ప్రొఫెషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ ఇచ్చారు. దీని ద్వారా ఎంతోమంది సాధారణ విద్యార్థులు సైతం నేడు టాటా (Tata) వంటి గ్లోబల్ ఐటీ దిగ్గజ సంస్థలలో ఉద్యోగాలు సాధించారు.

12. సుజనా ఫౌండేషన్ ద్వారా భారీగా స్కాలర్‌షిప్‌లు ఆర్థిక ఇబ్బందుల వల్ల ఏ ఒక్క విద్యార్థి చదువుకు దూరం కాకూడదనే ఉద్దేశంతో సుజనా ఫౌండేషన్ ద్వారా విద్యార్థులకు అండగా నిలుస్తున్నారు. ఇప్పటికే అర్హులైన 10 మంది విద్యార్థులకు ఏడాదికి ₹50,000 చొప్పున భారీ స్కాలర్‌షిప్స్ అందించారు.

ముఖ్య గమనిక: ఇంటర్మీడియట్‌లో అత్యుత్తమ మార్కులు సాధించి, కాలేజీలో సివిల్ (Civil) లేదా మెకానికల్ (Mechanical) వంటి కోర్ బ్రాంచ్‌లలో చేరే విద్యార్థులకు ప్రత్యేక రాయితీలు మరియు స్కాలర్‌షిప్స్ ఇవ్వడానికి మేనేజ్మెంట్ సిద్ధంగా ఉంది.

13. విద్యా దిగ్గజాల పర్యవేక్షణ – NIT, JNTU ప్రొఫెసర్ల గైడెన్స్విద్యార్థులకు జాతీయ స్థాయి విద్యాబోధన అందించేందుకు దేశంలోనే పేరుగాంచిన NIT వరంగల్, మరియు JNTU లలో పనిచేసి రిటైర్ అయిన సీనియర్ ప్రొఫెసర్లను డైరెక్టర్లుగా నియమించారు. వీరితో పాటు, నాణ్యతా ప్రమాణాల పరిశీలన కోసం విజయవాడకు చెందిన ప్రముఖ VR సిద్ధార్థ ఇంజనీరింగ్ కాలేజ్ రిటైర్డ్ ప్రొఫెసర్ పాండురంగారావు గారు ప్రతి నెలా కాలేజీని సందర్శిస్తూ ప్రత్యేక గైడెన్స్ ఇస్తున్నారు.




14. ఇండస్ట్రీ-రెడీ కోర్సులు & గ్లోబల్ ల్యాబ్స్ మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా కాలేజీలో కంప్యూటర్ సైన్స్ (CSE), ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI), డేటా సైన్స్ వంటి ఆధునిక కోర్సు లతో పాటు, సాంప్రదాయ కోర్ బ్రాంచ్‌ల విద్యార్థులకు కోడింగ్ మరియు డిజిటల్ స్కిల్స్‌పై ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. ఇందుకోసం క్యాంప స్‌లో సరికొత్త హై-స్పీడ్ ఇంటర్నెట్ వసతి, అత్యా ధునిక కంప్యూటర్ ల్యాబ్‌లు, ఎలక్ట్రానిక్స్ మరి యు మెకానికల్ రీసెర్చ్ ల్యాబ్‌లను ఏర్పాటు చేశారు.

15. విస్తరించిన రవాణా నెట్‌వర్క్ & నూతన హాస్టల్ వసతి గతంలో కేవలం 7 బస్సులు మాత్రమే అందుబాటులో ఉండగా, విద్యార్థుల సౌకర్యార్థం ఈ ఏడాది ఆ సంఖ్యను 12 బస్సులకు పెంచారు. కృష్ణా జిల్లాలోని మారుమూల అన్ని గ్రామాలతో పాటు రేపల్లె వరకు రూట్లను విస్తరించి, విద్యార్థులు సురక్షితంగా కాలేజీకి చేరుకునేలా ఏర్పాట్లు చేశారు. అంతేకాకుండా, సుదూర ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థుల కోసం ఈ విద్యా సంవత్సరం నుండే హోమ్లీ వాతావరణం గల నూతన హాస్టల్ సౌకర్యాన్ని కూడా అందుబాటులోకి తెస్తున్నారు.

16. పాలిటెక్నిక్ కోర్సులలో విజయకేతనం – ఉచిత కోచింగ్ కాలేజీలో నూతనంగా ప్రారంభించిన పాలిటెక్నిక్ (డిప్లొమా) కోర్సులకు తొలి ఏడాదిలోనే అద్భుతమైన స్పందన వచ్చింది. మొదటి బ్యాచ్‌లోనే 75 మంది విద్యార్థులు చేరారు. పాలిటెక్నిక్ ఎంట్రన్స్ పరీక్ష రాసే గ్రామీణ విద్యార్థుల కోసం కాలేజ్ యాజమాన్యం స్వయంగా 280 మందికి ఉచిత కోచింగ్ క్యాంప్ నిర్వహించింది. బీటెక్ తరహాలోనే పాలిటెక్నిక్ పూర్తి చేసిన విద్యార్థులకు కూడా 100% కంపెనీలలో జాబ్ ప్లేస్‌మెంట్స్ కల్పిస్తామని కిరణ్ వీరమాచినేని గారు భరోసా ఇచ్చారు.

ముగింపు & అడ్మిషన్ల వివరాలు:మచిలీపట్నం పరిసర ప్రాంతాల విద్యార్థులు నాణ్యమైన సాంకేతిక విద్య కోసం హైదరాబాద్, విజయవాడ వంటి సుదూర నగరాలకు వెళ్లి ఆర్థికంగా నష్టపోకుండా, సొంత ఊరిలోనే అంతర్జాతీయ స్థాయి విద్యా ప్రమాణాలను, అద్భుతమైన అలుమ్ని బ్యాకింగ్ మరియు ఉద్యోగ అవకాశాలను YJRDMS అందిస్తోంది. ఈ విద్యా సంవత్సరానికి సంబంధించిన బి.టెక్, పాలిటెక్నిక్ అడ్మిషన్ల కొరకు, స్కాలర్‌షిప్ వివరాల కొరకు విద్యార్థులు, తల్లిదండ్రులు కాలేజ్ క్యాంపస్‌ను నేరుగా సందర్శించవచ్చని మేనేజ్మెంట్ కమిటీ స్పష్టం చేసింది.




5 డిసెంబర్ 2025న సీడ్స్ (SEEDS) ఇంపాక్ట్ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ప్రారంభోత్సవం మరియు జాబ్ మేళా



# దేశాయపేట మున్సిపల్ పాఠశాల సమస్యపై ఎంఈఓకు తల్లిదండ్రుల వినతి

**చిన్నారులకు గ్రౌండ్ ఫ్లోర్‌లోనే తరగతులు నిర్వహించాలి**

**మెట్లపై పిల్లలు పడిపోతున్నారని ఆవేదనసమస్య**

**పరిష్కారానికి హామీ ఇచ్చిన ఎంఈఓ శ్రీనివాస్**

మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి

మచిలీపట్నం దేశాయపేట మున్సిపల్ పాఠశాలలో చదువుతున్న చిన్నారుల భద్రతను దృష్టిలో ఉంచుకుని, పాఠశాలలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ విద్యార్థుల తల్లిదండ్రులు మండల విద్యాశాఖాధికారి (ఎంఈఓ)కి వినతిపత్రం సమర్పించారు.సమస్య ఏమి టంటే..?ప్రస్తుతం ఈ పాఠశాలలో 1 నుంచి 5వ తరగతి చదువుతున్న ప్రాథమిక పాఠశాల విద్యా ర్థులకు మొదటి అంతస్తు (ఫస్ట్ ఫ్లోర్)లో తరగతులు నిర్వహిస్తున్నారు. అయితే, విరామ సమయంలో (ఇంటర్వెల్) చిన్నారులు ఒకేసారి కిందకు రావడానికి ప్రయత్నించడం, మెట్లపై తోపులాట జరగడం వల్ల తరచూ కిందపడి గాయపడుతున్నారని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేశారు.

చిన్న పిల్లల భద్రతకు మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని, వారి తరగతులను గ్రౌండ్ ఫ్లోర్‌కు మార్చేలా చర్యలు తీసుకోవాలని వారు ఎంఈఓను కోరారు.అధికారుల సానుకూల స్పందనతల్లిదండ్రుల విన తి పై మచిలీపట్నం మండలం సౌత్ ఎంఈఓ శ్రీనివాస్ సానుకూలంగా స్పందించారు. సమస్య తీవ్ర తను అర్థం చేసుకున్న ఆయన... త్వరలోనే దేశాయపేట ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులతో (హెచ్ఎమ్) ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేస్తామని చెప్పారు.

విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా, ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా తగిన చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.సమస్యను వివరించిన వెంటనే స్పందించి, సానుకూల హామీ ఇచ్చినందుకు గాను ఎంఈఓ శ్రీనివాస్‌కు విద్యార్థుల తల్లిదండ్రులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# పర్యావరణ పరిరక్షణకు బందరు 'మట్టి గణపతి' శ్రీకారం

మంగినపూడి బీచ్‌లో 63 అడుగుల భారీ విగ్రహం – నేడే పనులకు భూమిపూజ
మచిలీపట్నం పర్యాటక అభివృద్ధికి ఇది శుభారంభం: మంత్రి కొల్లు రవీంద్ర



ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

రాబోయే వినాయక చవితి పండగను పురస్కరించుకుని మచిలీపట్నం చారిత్రక మంగినపూడి బీచ్‌లో సరికొత్త రికార్డుకు వేదిక కాబోతోంది. మట్టి గణపతిని పూజిద్దాం – ప్రకృతిని కాపాడుకుందాం అనే గొప్ప సంకల్పంతో 63 అడుగుల అత్యంత ఎత్తైన సహజ మట్టి శ్రీ గణేశ మహారాజ్ విగ్రహ నిర్మాణానికి రంగం సిద్ధమైంది. శుక్రవారం (జూలై 3) ఉదయం గం. 7:11 నిమిషాలకు శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజ లు నిర్వహించి ఈ పనులకు శ్రీకారం చుట్టనున్నారు.ఈ భారీ ఏర్పాట్లను మరియు నిర్మాణ స్థలాన్ని గురువారం రాష్ట్ర గనులు, భూగర్భ శాఖ మంత్రి, మచిలీపట్నం ఎమ్మెల్యే కొల్లు రవీంద్ర స్వయంగా పరిశీలించి, అధికారులకు, నిర్వాహకులకు పలు సూచనలు చేశారు.ముఖ్య విశేషాలు & హైలైట్స్:పర్యావరణ విప్లవం: ప్లాస్టర్ ఆఫ్ పారిస్ (PoP), కెమికల్ రంగుల విగ్రహాలకు స్వస్తి పలికి, కేవలం సహజ సిద్ధమైన మట్టితోనే ఈ భారీ విగ్రహాన్ని నిర్మిస్తున్నారు. నియోజకవర్గవ్యాప్తంగా ఇదే అవగాహనను తీసుకెళ్లనున్నారు.టూరిజం హబ్‌గా బందరు: రానున్న రోజుల్లో బందరు పోర్టు పూర్తి కాబోతున్న తరుణంలో, మంగినపూడి బీచ్‌ను రాష్ట్రంలోనే ప్రముఖ ఆధ్యాత్మిక, సాంస్కృతిక, మరియు పర్యాటక కేంద్రంగా మార్చడమే ఈ ఉత్సవాల ప్రధాన లక్ష్యం.అభివృద్ధికి గణనాథుని ఆశీస్సులు: మచిలీపట్నం సర్వతోముఖాభివృద్ధికి ఎలాంటి ఆటంకాలు కలగకుండా ఉండేందుకే ఈ పవిత్ర కార్యక్రమాన్ని తలపెట్టారు.మంత్రి కొల్లు రవీంద్ర ఏమన్నారంటే..?"రాష్ట్ర ప్రజల చూపు మచిలీపట్నం వైపు మళ్లేలా పర్యాటక, పారిశ్రామిక అభివృద్ధి కార్యాచరణను ముందుకు తీసుకెళ్తున్నాం. ఈ 63 అడుగుల మట్టి గణపతి ఉత్సవం బందరు ప్రగతికి ఒక శుభారంభం. పార్టీలు, కులాలు, మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఈ పర్యావరణ హిత మహోత్సవంలో భాగస్వాములు కావాలి అని కొల్లు రవీంద్ర పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మంత్రి వెంట కృష్ణాజిల్లా పంచాయతీ అధికారిని డిపిఓ ధనలక్ష్మి, మచిలీపట్నం మార్కెట్ యార్డ్ చైర్మన్ కుంచెనాని దుర్గాప్రసాద్, లంకే శేషగిరి, కొనకళ్ళ నాగరాజు, కూటమి నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు



Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at sri lakshmi narasimha artprinters, H.NO. 28-5-257,housing board colony, Anantapur-515001, Andhra Pradesh.and Published from H.NO. 28-5-257,housing board colony, ANANTAPUR-515001, Andhra Pradesh. Editor : A.RAMAMOHANREDDY.RNI NO:APTEL/2023/90641, Cell: 9502116677

# జిల్లాలో రైతులు అవసరాలకు సరిపడా ఎరువులు పుష్కలంగా నిల్వలు ఉన్నాయి

## పెదపాడు మండలం అప్పనవీడు ఎరువులు దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీలు చేసిన జిల్లా కలెక్టరు కె.వెట్టిసెల్వి.

ప్రజాభూమి ప్రతినిధి–పెదపాడు.

ఏలూరు జిల్లా పెదపాడు మండలం అప్పన్నవీడు గ్రామం గురువారం శ్రీశ్రీనివాస ఏజెన్సీస్ ఎరువులు షాపును జిల్లా కలెక్టరు కె.వెట్టిసెల్వి ఆకస్మికంగా తనిఖీలు చేశారు. కంప్యూటరు డేటాను, స్టాకు రిజిస్టర్లు, బిల్లు పుస్తకాలు, ఎరువులు స్టాకు బోర్డును, ఎలక్ట్రానిక్ మిషన్ కాటాను పరిశీలించి, స్టాకు వివరాలను అడిగి తెలుసుకున్నారు. స్థానిక రైతులతో మాట్లాడి ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా, ఏఏ పంటలు వేశారు అని వివరాలను అడిగితెలుసుకున్నారు. రైతులు ఆన్లైన్ ద్వారా బుకింగును విధానమును పరిశీలించి, రైతులకు సులువుగా ఆన్లైన్ అయ్యేలా చూడాలని తెలిపారు. ఎరువులు స్టా



కు గోదామును పరిశీలించి, రిజిస్టరు ప్రకారం స్టాకును పరిశీలించారు. రైతులు ఆన్లైన్ ద్వారా బుకింగు చేసుకున్న ఎరువులు బస్తాలను జిల్లా కలెక్టరు స్వయంగా రైతులకు అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్టిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో ఎరువులు సరఫరాలో ఎటువంటి సమస్యలు లేకుండా పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో రైతులు అవసరాలకు సరిపడా ఎరువులు పుష్కలంగా నిల్వలు ఉన్నాయని, ఎటువంటి కొరతలేదని స్పష్టం చేశారు. ఏపీఏఐయంఎస్ 2.0 ద్వారా రైతులు తమకు కేటాయించిన ఎరువులను సులభంగా పొందే అవకాశం ఉందని, మొబైల్ నెంబరు నవీకరణ సౌకర్యం కూడా ఉందని తెలిపారు. ఏపీఏఐయంఎస్ ద్వారా రైతులకు అవసరమైన ఎరువులను అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ఎరువులు సరఫరాపై రైతులకు అవగాహన కలిగించాలన్నారు. యాప్ ద్వారా రైతులు పంటభూమి విస్తీర్ణాన్ని బట్టి వారికి కేటాయించిన యూరియా మరియు డీఏపీ బస్తాలు అందుబాటులో ఉంటాయని, ఈ యాప్ ద్వారా కొనుగోలు చేయవలసిందిగా రైతులకు సూచించారు. రైతులకు అవసరమైన ఎరువులు సకాలంలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎరువులు సరఫరా చెయ్యాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంటు కలెక్టరు సి.హెచ్.శ్రావణ్ కుమార్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి యస్.కె.హబీబ్ బాషా, తహశీల్దారు ఏ.కృష్ణ జ్యోతి, మండల వ్యవసాయ శాఖ అధికారి యస్.కె.ఇమామి ఖాసీం, స్థానిక రైతులు, షాపు నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

# వికసిత భారత్ - 2047కి మహిళలకు భాగస్వామ్యం అత్యంత కీలకం

- రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్ (గ్రామీణ) పథకం పల్లెసీమల ప్రగతికి గొప్పవరం
- రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి

ప్రజాభూమి ప్రతినిధి–నూజివీడు

ముసునూరు మండలం ముసునూరు గ్రామంలో గురువారం వికసిత భారత్–గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్ (గ్రామీణ) టవీబి జీ రామ్ జి ఊ అమలు కార్యక్రమాన్ని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాలు శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, కమలాలక్ష్మీ దంపతులు, జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి కలిసి ఫీడర్ ఛానల్ పనులను గుణపంతో త్రవ్వి, భూమి పూజలు చేసి, లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం గ్రామసభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ వికసిత భారత్ -2047 కలను సాకరం చేసేందుకు మహిళలు భాగస్వామ్యం అత్యంత కీలకం మని అన్నారు. రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్ (గ్రామీణ) పథకం పల్లెసీమలు ప్రగతికి గొప్ప వరం అని, ప్రతి ఒక్కరూ అవగాహన చేసుకోవాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పథకాలు అవగాహన పెంచుకుని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకుని, ఆర్థికంగా బలోపేతం కావాలని పిలుపునిచ్చారు. వికసిత్ భారత్ – గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్ (గ్రామీణ) లేదా వీబి జి రామ్ జీ అనేది మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (ఎంజైరేగా) స్థానంలో భారత ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త గ్రామీణ ఉపాధి, సంక్షేమ కార్యక్రమం అని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రతి అర్హత గల గ్రామీణ కుటుంబానికి సంవత్సరంలో 125 రోజులు వేతన ఉపాధికి చట్ట బద్ధమైన హామీని ఇస్తుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో శారీరక శ్రమ చేయడానికి సిద్ధంగా ఉన్న ప్రతి కుటుంబానికి 125 రోజులు పాటు ఉపాధి కల్పిస్తారని, వ్యవసాయ పనులు సమయంలో ఇబ్బందులు కలగకుండా రాష్ట్ర ప్రభుత్వాలు ముందుస్తు ప్రకటన ద్వారా 60 రోజులు పాటు పనులను తాత్కాలికంగా నిలిపివేసే వెసులుబాటు ఉంటుందని అన్నారు. మిగిలిన 305 రోజుల్లో 125 రోజులు ఉపాధి హామీ అందుబాటులో ఉంటుందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మధ్యనిధులు వాటా 60:40 నిష్పత్తిలో ఉంటుందని అన్నారు. మహిళా నాయకత్వాన్నిప్రోత్సహించడం దీనిలో ఒక ముఖ్యమైన భాగం అని, సాంకేతికత, పారదర్శకత కోసం సోషల్ ఆడిట్‌ను, సాంకేతికతను సమర్థవంతంగావినియోగిస్తున్నారని తెలిపారు. ఈ కొత్త చట్టం ద్వారా గ్రామీణ జీవనోపాధిని





బలోపేతం చేయడంతో పాటు, 2047 నాటికి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చాలనే (వికసిత్ భారత్ 2047) లక్ష్యానికి అనుగుణంగా గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులు, ప్రజలు, గ్రామాలు ఆస్తులు సృష్టి జరుగుతుందని అన్నారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ గ్రామాభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు, ప్రజలకు అందుతున్న సేవలు, గ్రామీణాభివృద్ధి లక్ష్యాలుపై ప్రజలకు అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని అన్నారు. గ్రామాభివృద్ధిలో ప్రజలు భాగస్వామ్యం, ప్రభుత్వ పథకాలు సద్వినియోగం, సమగ్ర అభివృద్ధి దిశగా ప్రభుత్వం చేపడుతున్న చర్యలను విపులంగా వివరించారు. గ్రామీణ మహిళలు, యువత స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా స్వావలంబన సాధించాలని సూచించారు. అర్హత ఉండి అడిగిన వారందరికీ జాబు కార్డులు, పనిదినాలు కల్పిస్తామని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ ఉపాధి, జీవనోపాధి పథకాల ద్వారా లబ్ధిదారులు ఆదాయాన్ని పెంచుకోవాలని అన్నారు. స్వయం సహాయక సంఘాలు సభ్యులకు అందుబాటులో ఉన్న శిక్షణా కార్యక్రమాలు, రుణ సదుపాయాలు, నైపుణ్యాభివృద్ధి అవకాశాలను పూర్తిగా వినియోగించుకోవాలని సూచించారు. గ్రామీణ కుటుంబాలు అభివృద్ధికి రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్ కీలక వేదికగా నిలుస్తుందని తెలిపారు. గ్రామాల్లో పాఠశాలలు, అంగన్వాడి సెంటర్లు, సోలార్ ప్లాంట్లు కూడా ఏర్పాటు చేసుకునే వెసులుబాటు ఈ కార్యక్రమంలో ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టరు బొల్లిపల్లి వినూత్న, అసిస్టెంటు కలెక్టరు సి.హెచ్. శ్రావణ్ కుమార్ రెడ్డి, డ్వామా పిడి కె.వెంకట సుబ్బారావు, జిల్లా ఉద్యానవన శాఖ కె.షాజా నాయక్, అడిషనల్ పిడి యం.రాజ శేఖర్, డిఎల్డివో, అసిస్టెంటు పిడి పి.శ్రీనివాస రావు, వివిధ శాఖలు అధికారులు, ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, రైతులు మహిళా రైతులు, కౌలు రైతులు, ప్రజలు ఎక్కువ సంఖ్యలో పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్‌పై విమర్శలు చేస్తే సహించం: జనసేన నేతల హెచ్చరిక



ప్రజాభూమి ప్రతినిధి–ఏలూరు

వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చేస్తున్న వ్యాఖ్యలు ప్రజలను తప్పుదోవ పట్టించే రాజకీయ ప్రయత్నమని రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ విమర్శించారు. ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించి నిరాధార ఆరోపణలు, అసత్య ప్రచారాలకు స్వస్తి చెప్పాలని ఆయన సూచించారు. అమరావతి రాష్ట్ర అభివృద్ధికి కీలకమని, కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో పారదర్శక పాలనతో ముందుకు సాగుతోందన్నారు. పవన్ కళ్యాణ్‌పై వ్యక్తిగత విమర్శలు చేస్తే సహించబోమని, అవసరమైతే గట్టిగా ఎదుర్కొంటామని హెచ్చరించారు. ఆర్టీసీ జోన్–2 చైర్మన్, ఏలూరు జనసేన ఇంచార్జి రెడ్డి అప్పలనాయుడు మాట్లాడుతూ, రాజధాని అభివృద్ధిని అడ్డుకునేందుకు వైసీపీ ఉద్రిక్తతలు సృష్టిస్తోందని ఆరోపించారు. చట్టాన్ని అమలు చేసిన ప్రతిసారీ వైసీపీ అనవసర విమర్శలు చేస్తోందన్నారు. చింతలపూడి జనసేన ఇంచార్జి మేక ఈశ్వరయ్య మాట్లాడుతూ, గత వైసీపీ పాలనలో జరిగిన పలు ఘటనలపై జగన్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో మత, ప్రాంతీయ విభేదాలు రెచ్చగొట్టే ప్రయత్నాలను ప్రజలు అప్రమత్తంగా తిప్పికొట్టాలని కోరారు. ఈ మీడియా సమావేశంలో కరాటం సాయి, బర్మా ఫణిబాబు, వీరంకి పండు తదితర జనసేన నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ శ్రీ శ్రీ గంగా పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణ ప్రతిష్ట

### రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి

ప్రజాభూమి ప్రతినిధి–నూజివీడు

ముసునూరు మండలం చింతలవల్లి గ్రామంలో పునర్నిర్మాణం చేసిన శ్రీ గంగా పార్వతీ సమేత రామలింగేశ్వరస్వామి ఆలయంలో రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాలు శాఖ మంత్రివర్యులు కొలుసు పార్థసారథి దంపతులు ముఖ్యఅతిథిగా హాజరు అయ్యి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా వేద పండితులు,గ్రామస్తులు ఆలయ సభ్యులు మంత్రికి ,మేల తాలాలతో ఘనస్వాగతం పలికారు. ఆలయ పెద్దలు స్వామివారి తీర్థ ప్రసాదాలను మంత్రికి అందజేసారు. ఆలయ కమిటీ సభ్యులు, మంత్రి దంపతులను ఘనంగా సత్కరించారు. స్వామి వారికి మంత్రివర్యుల దంపతులు ప్రత్యేక



పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని దేవాలయాల్లో, భక్తులతో కళకళలాడి,దేవాలయాలకు పూర్వ వైభవం తీసుకురావాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఆలయ అభివృద్ధికి, సంస్కృతి సంప్రదాయాలను, ఆచార వ్యవహారాలను కాపాడవలసిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఆలయాలు భారతీయ సంస్కృతికి, సంప్రదాయాలకు పునాదులు దేవాలయాలు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధి ఇలాంటి ఆలయ నిర్మాణం ఆధ్యాత్మిక చైతన్యం కలిసివస్తే సమగ్ర అభివృద్ధి సాధ్యం అవుతుందని అన్నారు. రాష్ట్రంలో ప్రజలంతా అష్టైశ్వర్యాలు, సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని, ప్రత్యేక పూజలు చేశామన్నారు. రాష్ట్రంలో వర్షాలు సకాలంలో కురిసి రైతులంతా పాడి పంటలతో తుల తూగి, సుఖవంతమైన, ఆరోగ్యవంతమైన, జీవితం గడపాలని స్వామి వారి కి ప్రార్థించామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ పాలకవర్గం సభ్యులు,మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జి, రఘు,దేలారాం, బాబి,యూ, గణేష్,కమిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, భక్తులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్యూమరేషన్ ఫారాలు త్వరగా పూర్తి చేసి బీఎల్వోలకు అందించాలి

### ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్-2026పై ప్రజలకు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి పిలుపు

ప్రజా భూమి ప్రతినిధి–ఆగిరిపల్లి

ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్–2026లో భాగంగా ప్రతి ఓటరు ఎన్యూమరేషన్ ఫారాన్ని పూర్తిగా నింపి బీఎల్వోలకు త్వరగా అందించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి కోరారు. నూజివీడు మున్సిపాలిటీ పరిధిలోని అజరయ్యపేటలో గురువారం ఇంటింటికి వెళ్లి కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించారు. జూలై 14 వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుందని, ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో బీఎల్వోలు ఇంటింటికీ వెళ్లి ఫారాలు అందజేస్తున్నారని తెలిపారు. అర్హులైన ప్రతి పౌరుడు ఓటరు జాబితాలో నమోదు




కావడంతో పాటు అనర్హుల పేర్లు తొలగించే ఉద్దేశంతో ఈ ప్రత్యేక సవరణ చేపట్టినట్లు చెప్పారు. ప్రక్రియ సకాలంలో పూర్తయ్యేందుకు ప్రజలు సహకరించి నింపిన ఫారాలను బీఎల్వోలకు అందించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సబ్ కలెక్టర్ వినూత్న, అసిస్టెంట్ కలెక్టర్ సి.హెచ్. శ్రావణ్ కుమార్ రెడ్డి, తహసీల్దార్ షేక్ సంసిద్దీన్, మున్సిపల్ కమిషనర్ కొరపాటి పీరయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ శైలిలో కలెక్టర్ వ్యాఖ్యలు ముందుగా, తర్వాత కార్యక్రమ వివరాలు వచ్చే విధంగా వార్తను రూపొందించాను.

## పీయూసీ ప్రథమ సంవత్సర విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

ప్రజాభూమి ప్రతినిధి–నూజివీడు

2026–27 విద్యా సంవత్సరంలో ఆర్జీయూకేటీ నూజివీడు క్యాంపస్‌లో ప్రవేశం పొందిన పీయూసీ ప్రథమ సంవత్సర విద్యార్థినీ, విద్యార్థులకు గురువారం శాక్ ఆడిటోరియంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కొత్తగా చేరిన విద్యార్థులు విశ్వవిద్యాలయ విద్యా విధానం, క్రమశిక్షణ, క్యాంపస్ నిబంధనలు, విద్యార్థి సంక్షేమం, వసతి, భద్రత తదితర అంశాలపై సమగ్ర అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశంగా కొనసాగింది. కార్యక్రమానికి హాజరైన క్యాంపస్ డైరెక్టర్ ఆచార్య గోపాలరాజు మాట్లాడుతూ, విద్యార్థులు లక్ష్యసాధన దిశగా క్రమశిక్షణతో చదువుతో పాటు వ్యక్తిత్వ వికాసానికి కూడా ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఆర్జీయూకేటీ అందిస్తున్న విద్యా అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని, అడ్మిషన్ పొందిన వారిలో పోయిన సంవత్సరంతో పోల్చితే ఈ సంవత్సరం అమ్మాయిల శాతం అధికంగా ఉందని, ఏవైనా ఇబ్బందులు తలెత్తితే మా దృష్టికి తీసుకురావాలని, విద్యార్థులకు పిలుపు నిచ్చారు. పరిపాలనాధికారి డా. లక్ష్మణరావు మాట్లాడుతూ, క్యాంపస్‌లో అమలులో ఉన్న పరిపాలనా విధానాలు, విద్యార్థులు పాటించాల్సిన నిబంధనలు, అందుబాటులో ఉన్న సౌకర్యాల గురించి వివరించారు. అకడమిక్ డీన్ డా. చిరంజీవి మాట్లాడుతూ, అకడమిక్ క్యాలెండర్, తరగతుల నిర్వహణ, హాజరు నిబంధనలు, పరీక్షల విధానం, నిరంతర మూల్యాంకన ప్రక్రియ, పీయూసీ, ఇంజనీరింగ్ లలో బోధించే కోర్సుల వివరాలు మొదలైన విషయాల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించారు. డి.ఎస్.డబ్ల్యూ (బాయ్స్) డా. రాజేష్ మాట్లాడుతూ, విద్యార్థి సంక్షేమ కార్యక్రమాలు, క్రమశిక్షణ, క్యాంపస్‌లో పాటించాల్సిన ప్రవర్తనా నియమావళి గురించి వివరించారు. డి.ఎస్.డబ్ల్యూ (గర్ల్స్) డా. దుర్గా భవాని మాట్లాడుతూ, విద్యార్థినుల భద్రత, సంక్షేమం, ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ, మహిళా సాధికారతకు సంబంధించిన కమిటీల పనితీరును వివరించారు. చీఫ్ వార్డెన్



సురేష్ మాట్లాడుతూ, హాస్టల్ నిర్వహణ, మెస్ సౌకర్యాలు, పరిశుభ్రత, సమయపాలన, హాస్టల్ నిబంధనలను విద్యార్థులకు వివరించి వాటిని తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల శాఖాధిపతులు, అధికారులు, అధ్యాపకులు పాల్గొని విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. కొత్త విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని క్యాంపస్‌కు సంబంధించిన పలు అంశాలపై అవగాహన పొందారు. అనంతరం కొత్తగా చేరిన విద్యార్థినీ విద్యార్థులకు క్యాంపస్ టూర్ నిర్వహించారు. శాక్ ఆడిటోరియం లోని బాస్కెట్ బాల్, షటిల్ కోర్ట్ మొదలైన వాటిని పరిచయం చేశారు. విద్యార్థుల వసతి గృహాలు, బ్యాంక్, పోస్టాఫీస్, ఆసుపత్రి భవనాలతో పాటు ఐ3 పరిపాలనా భవనంలో ఉన్న డీన్ ఆఫీస్, ఫైనాన్స్ ఆఫీస్, స్కాలర్షిప్ సెక్షన్ తదితర ఆఫీసులను పరిచయం చేశారు. లైబ్రరీ, అకడమిక్ బ్లాకుల్లో ఉన్న విభాగాధి పతుల క్యాబిన్లు, స్టాఫ్ రూమ్స్, పీయూసీ అకడమిక్ డీన్ ఆఫీస్, తరగతి గదులను కొత్తగా చేరిన వారికి పరిచయం చేశారు. ఈ కార్యక్రమంలో పీయూసీ అకడమిక్ డీన్ డా. హరికృష్ణ, రఘు, వివిధ విభాగాల అధ్యాపకులు పాల్గొన్నారు. పోలీస్ సిబ్బంది, పోస్ట్ ఆఫీస్ సిబ్బంది, బ్యాంక్ సిబ్బంది పాల్గొని క్యాంపస్ లో వారు అందిస్తున్న సేవలపై, వాటిని ఉపయోగించుకోవాల్సిన తీరుపై అవగాహన కల్పించారు.

## వికసిత్ భారత్-రామ్ జీ కార్యక్రమానికి శ్రీకారం



ప్రజా భూమి ప్రతినిధి–ఆగిరిపల్లి

ఆగిరిపల్లి మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో గురువారం వికసిత్ భారత్–రామ్ జీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామ సచివాలయాల్లో అవగాహన బ్యానర్లు ఏర్పాటు చేసి కార్యక్రమం లక్ష్యాలు, ప్రయోజనాలపై ప్రజలకు వివరించారు. మండలంలోని కలటూరు గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులతో పాటు మొక్కల నాటే కార్యక్రమాన్ని ఎంపీడీవో అబ్దుల్ సలాం, ఉపాధి హామీ పథకం మండల అధికారి షేక్ ఖాజావలి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో అబ్దుల్ సలాం మాట్లాడుతూ, గ్రామాల సమగ్ర అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించడమే వికసిత్ భారత్–రామ్ జీ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. ఉపాధి హామీ పథకంలో గతంలో 100 రోజులుగా ఉన్న పనిదినాలను 125 రోజులకు పెంచినట్లు తెలిపారు. అలాగే కూలీల రోజువారీ వేతనాన్ని రూ.307 నుంచి రూ.312కు పెంచి అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. షేక్ ఖాజావలి మాట్లాడుతూ, ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకుంటూ గ్రామాల అభివృద్ధికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నక్కనబోయిన వేణు, సాంబశివరావు, కూటమి నాయకులు, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

### ఆత్రేయపురంలో ఘనంగా ప్రారంభమైన
## 'వికసిత్ భారత్ గ్రామీణ్ రోజ్‌గార్ అజీవిక మిషన్'



ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట.

కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'వికసిత్ భారత్ గ్రామీణ్ రోజ్‌గార్ అజీవిక మిషన్ (విబిజి–రాంజి )' కార్యక్రమాన్ని గురువారం ఆత్రేయపురం మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో ఘనంగా ప్రారంభించారు. ప్రజాప్రతినిధులు, ఉపాధి హామీ పథకం అధికారులు, సిబ్బంది, ఉపాధి శ్రామికుల సమక్షంలో కార్యక్రమం నిర్వహించారు. మండల కేంద్రం ఆత్రేయపురంలో జరిగిన ప్రారంభ కార్యక్రమానికి వాడపల్లి దేవస్థాన కమిటీ చైర్మన్ ముదునూరి వెంకటరాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. డిప్యూటీ ఎంపీడీఓ కె. రమేష్ బాబు, పరిపాలన అధికారి వి. రామ స్వరూప్, పంచాయతీ కార్యదర్శి ఎం. ధనశేఖర్, ఏపీఓ చి. విజయరెడ్డి, ఇంజినీరింగ్ కన్సల్టెంట్, ప్రజాప్రతినిధులు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాల విస్తరణ, జీవనోపాధి మెరుగుదల, మౌలిక వసతుల అభివృద్ధి, ప్రజల భాగస్వామ్యంతో గ్రామాల సమగ్ర అభివృద్ధే ఈ మిషన్ ప్రధాన లక్ష్యమని తెలిపారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వెబ్‌కాస్టింగ్ ద్వారా కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన ప్రత్యక్ష ప్రసార కార్యక్రమాన్ని అధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది, ఫీల్డ్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, ఉపాధి శ్రామికులు వీక్షించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధి హామీ పథకం సిబ్బంది, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ సిబ్బంది, ఉపాధి శ్రామికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తాళ్లపూడి మండలంలో వికసిత్ భారత్ - జి రామ్ జీ పథకం శ్రీకారం



ప్రజాభూమి ప్రతినిధి–తాళ్లపూడి

తాళ్లపూడి మండలంలోని అన్ని గ్రామాలలో వికసిత్ భారత్ – జి రామ్ జీ పథకాన్ని ఆయా గ్రామ నాయకులు, కార్యదర్శుల సమక్షంలో పనులు ప్రారంభించినట్లు ఏపీఓ రమాదేవి తెలిపారు. అన్నదేవరపేట గ్రామంలో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న వికసిత్ భారత్ – జి రామ్ జీ పథకం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, సొసైటీ డైరెక్టర్ చెవ్వూరి బంగారురాజు, బీజేపీ నాయకులు, సొసైటీ డైరెక్టర్ వెలుగుబంటి బాలకృష్ణ పాల్గొని పథకం యొక్క ముఖ్య ఉద్దేశాలను వివరించారు. గ్రామాభివృద్ధి, ఉపాధి కల్పన, ప్రజా సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. అనంతరం ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న శ్రామికులతో కలిసి కార్యక్రమంలో పాల్గొని వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్లు, ఉపాధి శ్రామికులు తదితరులు పాల్గొన్నారు.

## అభయాంజనేయ స్వామి సన్నిధిలో మంత్రి కొల్లు రవీంద్ర.



ప్రజా భూమి ప్రతినిధి–పెదపాడు.

ఏలూరు జిల్లా పెదపాడు మండలం అప్పనవిడు గ్రామంలో కొలువై ఉన్న శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి అనుగ్రహం కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గనులు భూగర్భ శాస్త్రం,ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి దేవస్థానాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయానికి విచ్చేసిన మంత్రికి ఆలయ చైర్మన్ వేమూరి శ్రీనివాసరావు అర్చకులు వేదమంత్రోచ్చారణల నడుమ స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి సన్నిధిలో ప్రత్యేక అర్చనలు నిర్వహించి, రాష్ట్ర ప్రజల సుఖసంతోషాలు, శాంతి, సుభిక్షం, రైతుల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కోసం పూజలు చేశారు.దర్శనం అనంతరం ఆలయ అర్చకులు మంత్రికి స్వామివారి తీర్థప్రసాదాలు, ఫోటో, శేషవస్త్రం అందజేసి వేదాశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర ఆలయ విశిష్టతను కొనియాడుతూ, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో పి తారకేశ్వరరావు,ఆలయ అర్చకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ద్వారకాతిరుమల దేవస్థానం భూముల కబ్జాపై వైఎస్సార్‌సీపీ ఆందోళన

–ఏలూరు కలెక్టరేట్ వద్ద నిరసన.. జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం



ప్రజా భూమి ప్రతినిధి–ఏలూరు

శ్రీ ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయానికి దాతలు విరాళంగా అందించిన విలువైన భూములను కూటమి ప్రభుత్వంలోని కొందరు వ్యక్తులు అక్రమంగా కబ్జా చేశారని ఆరోపిస్తూ వైఎస్సార్‌సీపీ నాయకులు గురువారం ఏలూరు జిల్లా కలెక్టరేట్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు.దేవస్థాన ఆస్తులను పరిరక్షించి, కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమానికి పార్టీ ఏలూరు జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్ఆర్), తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాల్,మాజీ మంత్రి తానేటి వనిత,రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు,రాజానగరం నియోజకవర్గ ఇన్‌చార్జి జక్కంపూడి రాజా,ఏలూరు నియోజకవర్గ ఇన్‌చార్జి మామిళ్లపల్లి జయప్రకాశ్ నాయకత్వం వహించారు.జిల్లా నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.అనంతరం నాయకులు జాయింట్ కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు.దేవస్థానానికి చెందిన భూములపై జరిగిన ఆక్రమణలను వెంటనే తొలగించి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, దేవాలయ ఆస్తులను పూర్తిస్థాయిలో రక్షించేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. భక్తుల విశ్వాసానికి ప్రతీకగా ఉన్న దేవస్థాన ఆస్తులను పరిరక్షించడం ప్రభుత్వ బాధ్యత అని వారు పేర్కొన్నారు.

## పేదల అభ్యున్నతి కోసం ప్రభుత్వాల నిరంతర కృషి

–ఏఎంసి వైస్ చైర్మన్ కొండేపాటి రామకృష్ణ.




ప్రజా భూమి ప్రతినిధి–బుట్టాయగూడెం

నిరుపేదల అభ్యున్నతి, ఆర్థిక అభివృద్ధి కోసం కేంద్ర,, రాష్ట్ర ప్రభుత్వాలు నిరంతర కృషి చేస్తున్నాయని పోలవరం మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కొండేపాటి రామకృష్ణ అన్నారు. బుట్టాయిగూడెంలో గురువారం వీబీజీ రామ్ జీ పథకం ప్రారంభించారు. ఈ సందర్భంగాఏ ఎంసీ వైస్ ఛైర్మన్ కొండేపాటి రామకృష్ణ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరు పేదల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తున్నాయని చెప్పారు. బీజేపీ మూల సిద్ధాంతం అంత్యోదయ యోజన అనగా దేశంలోని చిట్టచివరి వ్యక్తి వరకు అభివృద్ధి ఫలాలను అందించాలనే దృఢ సంకల్పం తో ఇప్పటి వరకు సుమారు 140 పథకాలను ప్రజలకు చేరువ చేశారని తెలిపారు. తాజాగా ప్రాంభించిన వికసిత్ భారత్, గ్యారంటీ ఫర్ రోజ్గార్ ఆజీవిక మిషన్ గ్రామీణ్ పథకం ద్వారా ఇంతకుముందు ఉన్న 100 రోజుల పని దినాలను 125 రోజులకు పెంచినట్లు చెప్పారు. అదే క్రమంలో రోజు వేతనాన్ని 312 రూపాయలు చేస్తూ, త్వరిత గతిన వేతనాలను లబ్ధిదారులకు వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్నట్లు వివరించారు. ఇంతటి బృహత్ కార్యక్రమాన్ని ప్రజలకు అందచేసి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదల సంక్షేమానికి తోడ్పడుతున్నాయని అన్నారు. కూటమి ప్రభుత్వం లో ప్రజలందరికీ సంక్షేమం మరియు అభివృద్ధి ని పూర్తి స్థాయిలో అందించడం లక్ష్యంగా పేర్కొన్నారు.

## విబి జి రాంజీ పథకాన్ని ప్రారంభించిన మోరంపూడి

ప్రజా భూమి ప్రతినిధి–చాట్రాయి.

గ్రామీణ్ (వీ బీ జీరామ్ జీ) పథకం ద్వారా కూలీలు ఉపాధి పొందుతూ గ్రామాలను అభివృద్ధి చేసుకోవచ్చని నూజివీడు నియోజక వర్గ తెలుగు రైతు అధ్యక్షుడు మోరంపూడి శ్రీనివాస రావు అన్నారు.గురువారం ఉదయం చాట్రాయి మండలం, చనుబండ శివారు సూరంపాలెం గ్రామంలో కొత్తగా అమలులోకి వచ్చిన "వీబీ జీ రామ్ జీ" పథకాన్ని సూరన్న చెరువులో మోరంపూడి శ్రీనివాస రావు, నక్కా రాము, కందుల కృష్ణ, అంబుడ్స్మాన్ బాజీ, నక్కా సీతారత్నం లు కొబ్బరి కాయలు కొట్టి ప్రారంభించారు.అనంతరం మోరంపూడి మాట్లాడుతూ ఈ ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకొని గ్రామంలో మౌలిక సదుపాయాలు కల్పించుకోవాలని కూలీలకు సూచించారు. అంబుడ్స్ మన్ బాజీ మాట్లాడుతూ టీ ఏ, ఎఫ్ ఏ,లు ఇచ్చిన కొలతల ప్రకారం పనులు చేసి గరిష్ఠ వేతనం పొందాలని కూలీలకు ఉద్బోధించారు.మాజీ ఎంపీపీ కందుల కృష్ణ, నియోజక వర్గ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి నక్కా రాము లు మాట్లాడుతూ పథకం యొక్క ఉపయోగాలను తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టీ ఏ కృష్ణ, ఎఫ్ ఏ తాతయ్య బాబు, సీనియర్ మెట్ లు, ఉపాధి హామీ కూలీలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వీజీబీరామ్ జీ పథకం కూలీలకు వరం లాంటిది

- ఈ పథకంతో గ్రామాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి పెద్దపీట.
- రావులపాలెం మండలం కేతరాజుపల్లెలో పథకం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే బండారు.



ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట

గ్రామీణ పేదలకు ప్రతీ ఒక్కరికీ 125 రోజుల పాటు పని కల్పించడంతో పాటు పల్లెలకు దీర్ఘకాలిక ఆస్తులను సృష్టించేందుకు కేంద్రం తీసుకొచ్చిన వీజీబీ రామ్ జీ పథకం అద్భుతమైనదని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు. రావులపాలెం మండలం కేతరాజుపల్లెలో ఉపాధి కూలీలతో కల్సి గురువారం ఈ పథకాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. వారితో కల్సి కొబ్బరి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలో కూటమి ప్రభుత్వంలో గతంలో ఉండే మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో మార్పులు తీసుకువచ్చి వీజీ రామ్ జీ పథకంగా రూపొందించిందన్నారు. ఈ పథకంలో కూలీలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. కనీస వేతనం రూ.300పైన ఉండాలనేది ప్రభుత్వ లక్ష్యమన్నారు. మన రాష్ట్రంలో రోజువారీ కూలీ రూ.307 నుంచి రూ.312కు పెరుగుతుందన్నారు. వ్యవసాయ పనిదినాల్లో కూలీలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటున్నారన్నారు. పనిరోజులు పెంచడం, జీతాలు పెంచడంతో పాటు గ్రామాల్లో రహదారులు, డ్రైనేజీలు, ప్రభుత్వస్కూలు బిల్డింగుల నిర్మాణం, ఆసుపత్రుల నిర్మాణం మొదలైన పనులు కూడా చేర్చారు. వ్యవసాయానికి ఉపయోగపడేలా కాలువల బాగుచెయ్యడం వంటివి చేర్చారన్నారు. ఉపాధి, మౌలిక వసతుల కల్పన, వ్యవసాయ అనుబంధ రంగాల అభివృద్ధి, ప్రకృతి వైపరీత్యాలు, విపత్తుల సమయంలో కూడా ఈ పథకం వర్తిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 40శాతం నిధులు, కేంద్ర ప్రభుత్వం 60శాతం నిధులు ఈ పథకానికి వినియోగించేలా మార్పులు జరిగాయన్నారు. మన కొత్తపేట నియోజకవర్గ అభివృద్ధికి ఉపయోగపడే జలసంరక్షణ, మౌలికవసతుల కల్పనకు ఈ పథకం వినియోగించుకుందామని పిలుపునిచ్చారు.

## ఆలమూరులో పాఠశాలకు ల్యాప్టాప్ వితరణ



ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట.

మండలంలోని చింతలూరు గ్రామంలో ఉన్న మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలకు గ్రామస్తులు దాసరి రామారావు, నాగవేణి దంపతులు సుమారు 92 వేల రూపాయిల ఆర్థిక సౌజన్యంతో ప్రముఖ డెల్ కంపెనీ ల్యాప్టాప్ ను గురువారం బహుకరించారు. వారి కుటుంబ సభ్యులు గన్ని వెంకట్రావు ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎంపీడీవో ఎ. రాజు, చింతలూరు ప్రత్యేక అధికారి, మండల విద్యాశాఖ అధికారి–1 బి.అప్పాజీ, మండల విద్యాశాఖ అధికారి–2 రాజు ఆవిష్కరించి పాఠశాలకు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత తరంలో సాంకేతిక విద్యను ప్రాథమిక స్థాయి నుంచే బోధించాల్సిన ఆవశ్యకత ఉందని, అందుకు ఈ ల్యాప్టాప్ ఉపయోగకరంగా ఉంటుందని తెలియజేసి డిజిటల్ విధానంలో బోధన ద్వారా విద్యార్థులు మరింత స్పష్టంగా నేర్చుకునే అవకాశం ఉంటుందని, అలాగే పాఠశాల సాంకేతిక అవసరాలకు ల్యాప్టాప్ ఉపయోగకరం ఉంటుందని తెలియజేసి దాతలను అభినందించారు. గ్రామస్తులు, దాతల ప్రోత్సాహంతో పాఠశాలలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వుడతా వెంకటేశ్వరరావు, సహోపాధ్యాయులు వాసా దుర్గాప్రసాద్, పంచాయతీ కార్యదర్శి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కల్పనను మరింత బలోపేతం చేసే లక్ష్యంతో విబి జి రామ్ జి పథకం

ప్రజాభూమి ప్రతినిధి–వి.ఆర్.పురం.



గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉపాధి కల్పనను మరింత బలోపేతం చేసే లక్ష్యంతో, కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజిఎన్ఆర్ఇజిఎస్) స్థానంలో, వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ ఆజీవికా మిషన్ గ్రామీణ్ (విబి జి రామ్ జి) పథకాన్ని అమలు చేస్తుందని జెడ్పీటీసీ వాళ్ల రంగారెడ్డి తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని రేకపల్లి గ్రామ పంచాయతీ ఆవరణలో రూఫ్ రైన్ ఫారెస్టింగ్ స్ట్రక్చర్ని, విబి జి రామ్ జి పథకం లను ఎంపీపీ కారం లక్ష్మి, జడ్పీటీసీ వాళ్ల రంగారెడ్డి చేతుల మీదుగా కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈసందర్భంగా పలువురు కూటమి నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకం ద్వారా అర్హులైన ప్రతి గ్రామీణ కుటుంబానికి కల్పించే ఉపాధి హామీని, 100 రోజుల నుంచి 125 రోజులకు పెంచారనీ, వ్యవసాయ సీజన్‌లో రైతులకు కూలీల కొరత ఏర్పడకుండా నాట్లు, కోతల సమయంలో 60 రోజుల విరామం ఇవ్వబడుతుందనీ, మిగిలిన కాలంలో 125 రోజుల ఉపాధి కల్పించబడుతుందనీ పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి ఎంపీడీవో జగన్నాథం, టీడీపీ మండల అధ్యక్షుడు బొర్రా నరేష్ కుమార్, జనసేన మండల అధ్యక్షుడు ములకాల సాయికృష్ణ, బీజేపీ మండల అధ్యక్షుడు ముత్యాల రాంబాబు, ప్రమీల, సూర్యప్రకాష్, ఏపీఎం స్వామి, ఉపాధి హామీ ప్రస్తుత విభజిరం ఏపీవో ఎం రెడ్డి బాబు, సిబ్బంది, గ్రామ కార్యదర్శి దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ కోసం శ్రమించే నిజమైన నాయకులను గుర్తించే అవకాశం రావడం నా అదృష్టం

- మంత్రి కందుల దుర్గేష్
- కార్యకర్తల్లో సరికొత్త ఉత్సాహాన్ని నింపుతున్న జనసేన సంస్థాగత నిర్మాణం.. విజయవాడలో 4వ రోజు దరఖాస్తుల స్వీకరణ!
- జనసైనికులు, వీరమహిళలతో నేరుగా మాట్లాడి, వారి సేవలను అడిగి తెలుసుకున్న మంత్రి కందుల దుర్గేష్.

ప్రజా భూమి ప్రతినిధి–విజయవాడ



జనసేన పార్టీ ఆశయం కేవలం అధికారం మాత్రమే కాదని, సమాజ సేవకు అంకితం కావడమేనని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. దరఖాస్తులు సమర్పించడానికి వస్తున్న ప్రతి ఒక్కరిలో ఆ ప్రజా సేవా సంకల్పం స్పష్టంగా కనిపిస్తోందని ఆయన కొనియాడారు. గురువారం విజయవాడలోని క్యాంపు కార్యాలయంలో విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకులు, మంత్రి కందుల దుర్గేష్ మరియు సమాచార సేకరణ కమిటీ ఆధ్వర్యంలో 4వ రోజు దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం అత్యంత విజయవంతంగా జరిగింది. నిరంతరం పార్టీ అభ్యున్నతి కోసం పనిచేస్తూ, భవిష్యత్తులో కీలక బాధ్యతలు చేపట్టేందుకు ఉత్సాహం చూపిస్తున్న జనసైనికులు, వీరమహిళల నుంచి మంత్రి స్వయంగా దరఖాస్తులను స్వీకరించి, వారితో ముఖాముఖి మాట్లాడారు. దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను సులభతరం చేసేందుకు విజయవాడ పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు విడివిడిగా ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ.. "ఈ దరఖాస్తుల ప్రక్రియకు క్షేత్రస్థాయి నుంచి వస్తున్న విశేష స్పందనే జనసేన పార్టీపై, మా నాయకత్వంపై శ్రేణులకు ఉన్న నమ్మకానికి నిదర్శనం. పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలకు, ఆకాంక్షలకు అనుగుణంగానే ఈ కార్యక్రమాన్ని పారదర్శకంగా నిర్వహిస్తున్నాం. గ్రాస్ రూట్ లెవెల్ నుండి సమర్థులైన, నిబద్ధత కలిగిన నాయకత్వాన్ని గుర్తించి, పార్టీ కోసం కష్టపడే ప్రతి ఒక్కరికీ తగిన గుర్తింపు ఇవ్వడమే మా ముఖ్య ఉద్దేశ్యం. అలాంటి నిజాయితీ గల నాయకులను ఎంపిక చేసే ప్రక్రియలో నేను భాగస్వామ్యం కావడం నా అదృష్టంగా భావిస్తున్నాను. ఇక్కడ సేకరించిన దరఖాస్తులన్నింటినీ కూలంకషంగా పరిశీలించిన తర్వాత, తుది నిర్ణయాన్ని అధినేత పవన్ కళ్యాణ్ తీసుకుంటారు." అని స్పష్టం చేశారు

## స్థానిక సంస్థల ఎన్నికలకు సమాయత్తం కావాలి

### తాళ్లపూడిలో బీజేపీ మండల కార్యవర్గ సమావేశంలో నాయకుల పిలుపు

ప్రజాభూమి ప్రతినిధి–తాళ్లపూడి



తాళ్లపూడి మండల బీజేపీ అధ్యక్షులు ఇండుగుల రామకృష్ణ ఆధ్వర్యంలో మండల బీజేపీ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి తూర్పుగోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి, కొవ్వూరు నియోజకవర్గ ఇన్‌చార్జి శెట్టిపల్లి శివ నాగరాజు, చాగల్లు మండల ఇన్‌చార్జి బూసి సురేంద్రనాథ్ బెనర్జీ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.సమావేశంలో పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని మరింత బలోపేతం చేయడం, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సమాయత్తం కావడం, పార్టీ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లడం, ప్రజా సమస్యల పరిష్కారానికి కార్యాచరణ రూపొందించడం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. పార్టీ కార్యకర్తలు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయాలని నాయకులు సూచించారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు ఎలుగుబంటి బాలకృష్ణ, తిరుమలశెట్టి కృష్ణ, కలిశెట్టి సన్యాసినాయుడు, జిల్లా కార్యవర్గ సభ్యులు నక్క వెంకటేశ్వరరావు, జిల్లా యువ మోర్చా ఉపాధ్యక్షులు మల్లిపూడి రాజేష్, మండల ప్రధాన కార్యదర్శి గోకవరపు జితేందర్ రవి, కార్యదర్శి పెన్నాడ నరసింహమూర్తి, యువ మోర్చా మండల అధ్యక్షులు ప్రగడ సత్యనారాయణ, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు ఖిలాని వెంకటరమణ, ఓబీసీ కార్యదర్శులు మళ్ళీ మొగ్గల సత్యనారాయణ, పెంట ప్రభాకర్ రావు, నామ రంగనాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మురుగు కాల్వల పూడిక తొలగింపు

పనులను పరిశీలించిన పంచాయతీ కార్యదర్శి సుభద్ర



ప్రజాభూమి ప్రతినిధి–తాళ్లపూడి

వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని తాళ్లపూడి గ్రామ పంచాయతీ పరిధిలో పారిశుధ్య పనులను ముమ్మరం చేశారు. ఆంధ్ర బ్యాంకు సమీపంలోని మురుగు కాల్వలో పేరుకుపోయిన తుప్పలు, పూడికను తొలగించే పనులను గురువారం పంచాయతీ కార్యదర్శి సుభద్ర స్వయంగా పర్యవేక్షించారు.

ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి సుభద్ర మాట్లాడుతూ, వర్షాకాలంలో దోమలు అధికంగా వ్యాపించే అవకాశం ఉన్నందున గ్రామంలోని ప్రతి వీధిని శుభ్రపరచడంతో పాటు బ్లీచింగ్ చల్లే కార్యక్రమాన్ని చేపడుతున్నామని తెలిపారు. పారిశుధ్య నిర్వహణ ద్వారా దోమల వ్యాప్తిని అరికట్టి అంటువ్యాధులు ప్రబలకుండా నివారించవచ్చని అన్నారు. గ్రామ ప్రజలు కూడా తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మన వీధి శుభ్రంగా ఉంటే మన ఇల్లు ఆరోగ్యంగా ఉంటుంది" అని ఆమె పిలుపునిచ్చారు.

## అగ్ని ప్రమాద బాధితులకు నాగేంద్ర పరామర్శ

- మూడు లక్షల ఆర్థిక సహాయంతో పాటు గ్యాస్ సేఫ్టీ కిట్లు ఉచితంగా ఇస్తా.
- నాగేంద్ర దాతృత్వానికి దాతృత్వానికి కొనియాతున్న ప్రజలు.

ప్రజాభూమి ప్రతినిధి–కాజులూరు.



కాజులూరు మండలం బంధనపూడి గ్రామానికి చెందిన డిఎన్ఎఫ్ వ్యవస్థాపకులు, జనసేన యువనేత దేగల నాగేంద్ర ద్రాక్షారామంలో గురువారం అర్ధరాత్రి చోటుచేసుకున్న అగ్నిప్రమాద బాధితులను గురువారం పరామర్శించారు. ఈ మేరకు ఆయన గురువారం దుబాయ్ నుండి వచ్చిన అనంతరం బాధితులను పరామర్శించి ఘటనకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ అగ్నిప్రమాదంలో సుమారు 48 దుకాణాలు అగ్నికి ఆహుతి కావడంతో పలువురు వ్యాపారులు తీవ్రంగా నష్టపోయారని చెప్పడంతో స్పందించిన ఆయన ప్రమాద బాధిత వ్యాపారులు చిన్న సన్నకారు రైతులుగా భావించి వారికి అండగా నిలవాలనే ఉద్దేశ్యంతో గత గురువారం ప్రకటించిన 3 లక్షలు రూపాయలు సంబంధించిన వర్తక సంఘం పెద్దలకు త్వరలో జనసేన పార్టీ తరపున తన డిఎన్ఎఫ్ సంస్థ ద్వారా ఇవ్వనున్నట్లు నాగేంద్ర ఈసందర్భంగా ప్రకటించారు. అలాగే ఇక్కడ ప్రమాద బాధితులకు త్వరలో ఫైర్ సేఫ్టీ గ్యాస్ కిట్లు సైతం ఉచితంగా ఎవరు ఉన్నట్లు నాగేంద్ర పేర్కొన్నారు .ప్రజలు కష్టాల్లో ఉన్న సమయంలో వారికి అండగా నిలబడాలనే తమ అధినేత పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలకు అనుగుణంగా తన బాధ్యతగా భావించి ఆపదలో ఉన్నవారిని ఆదుకునేందుకు ఈ సహాయం తన స్వచ్ఛంద సంస్థ ద్వారా ఇవ్వనున్నట్లు తెలిపారు. నాగేంద్ర ఈ ప్రకటన పట్ల అగ్ని ప్రమాద బాధితులతో పాటు జనసేన శ్రేణులు ,ప్రజలు సైతం ఆయన దాతృత్వాన్ని కొనియాడుతున్నారు.

## జనసేన నిర్మాణ కమిటీ సభను విజయవంతం చేయండి

- చింతూరు ఏజెన్సీకి కొణిదెల నాగబాబు రాక
- ఏజెన్సీలో పార్టీ బలోపేతమే ప్రధాన లక్ష్యం
- నూతన కార్యవర్గాల ఏర్పాటు
- స్థానిక ఎన్నికలపై ప్రత్యేక దృష్టి

ప్రజా భూమి ప్రతినిధి–కూనవరం



రాష్ట్రంలోని జనసేన పార్టీ సీనియర్ నాయకులు కొణిదెల నాగబాబు ఈ నెల 4వ తేదీన చింతూరు ఏజెన్సీలో పర్యటించనున్న సందర్భంగా, స్థానిక వైస్ ఎంపీపీ బండారు సాంబశివరావు గురువారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు.మండలంలోని ప్రతి జనసైనికుడు, వీర మహిళలు చింతూరులో నిర్వహించే జనసేన మహాసభకు తప్పనిసరిగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.జనసేన పార్టీ నిర్మాణ సారథుల కమిటీల ఏర్పాటు, ఏజెన్సీ ప్రాంతంలో పార్టీని మరింత బలోపేతం చేయడం, నూతన కార్యవర్గాల నియామకం, రానున్న స్థానిక ఎన్నికలకు పార్టీని సమాయత్తం చేయడం ఈ సమావేశం ప్రధాన లక్ష్యాలని తెలిపారు.పార్టీ ఆవిర్భావం నుంచి నిబద్ధతతో పనిచేస్తున్న ప్రతి కార్యకర్త తమ అనుభవాలను, అలాగే పార్టీలో తాము నిర్వహించాలనుకుంటున్న బాధ్యతలను దరఖాస్తు (అప్లికేషన్) రూపంలో సమర్పించాలని సూచించారు. సమావేశానికి హాజరయ్యే ప్రతి ఒక్కరూ ఆధార్ కార్డు, జనసేన పార్టీ సభ్యత్వ కార్డు, రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలను తప్పనిసరిగా తీసుకురావాలని కోరారు. మండలంలోని జనసైనికులు, వీర మహిళలు అధిక సంఖ్యలో హాజరై మహాసభను విజయవంతం చేసి, ఏజెన్సీలో పార్టీ బలోపేతానికి తమ వంతు సహకారం అందించాలని బండారు సాంబశివరావు విజ్ఞప్తి చేశారు.